302705

File Copy
Dept. of Information and Public Relations, Hyd. A.P.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd H. No. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 54. సంచిక 43

విజయవాడ, ఆదివారం 14-5-1967 THE ANDHRA PATRIKA MORNING ** 10 పుటలు; 15 పైసలు

భారత రాష్ట్రపతిగా డాక్టర్ జాకిర్ హుస్సేన్ పదవీ స్వీకారం

అత్యున్నత పదవి నధిష్ఠించిన తొలి ముస్లిం: పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో చరిత్రాత్మక కార్యక్రమం

ఉపరాష్ట్రపతిగా శ్రీ వి. వి. గిరి: నాలుగవ సార్వత్రిక ఎన్నికల అధ్యాయం పరిసమాప్తి

న్యూఢిల్లీ, మే 13

డా॥ జాకిర్‌హుస్సేన్ ఈ ఉదయం గం. 8 37 నిమిషాలకు రాష్ట్రపతి పదవిని స్వీకరించారు.

కాబినెట్ మంత్రులు, పార్లమెంటు సభ్యులు, దౌత్య ప్రతినిధులు చేస్తున్న హర్షధ్వానాలతో పార్లమెంటు సెంట్రల్‌హాల్ ప్రతిధ్వనిస్తూండగా, విద్వాంసుడు రాజనీతివేత్తఅగు డా॥ హుస్సేన్, తత్వవేత్త, రాజనీతివేత్తఅగు డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ పరస్పరం తన స్థానాలను మార్చుకున్నారు.

నూతన రాష్ట్రపతి పదవీ స్వీకరణ సూచనగా పార్లమెంటు భవనం వెలుపల 31 తుపాకులు ప్రేల్చబడ్డాయి.

జనంలో అత్యున్నతమైన రాష్ట్రపతి పదవిని అలంకరించిన తొలి ముస్లిం డా॥ హుస్సేన్‌కి, తాను పదవిని "భక్తి పురస్సరమైన వినమ్రతాభావంతో" స్వీకరిస్తున్నానన్నారు.

చరిత్రాత్మకమైన ఈ ప్రమాణ స్వీకరణోత్సవంతో నాలుగవ సార్వత్రిక ఎన్నికల కార్యక్రమం విజయవంతంగా పరిసమాప్తమైంది.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. ఎన్. వాంచూ: లోక్‌సభ సభాపతి శ్రీ నీలం సంజీవరెడ్డి దారి చూపగా రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్, రాష్ట్రపతి పదవిని స్వీకరించనున్న డా. జాకిర్ హుస్సేన్, కిటకిటలాడి పోతున్న పార్లమెంటు సెంట్రల్‌హాల్‌లో ప్రవేశించారు. వారు లోనికి వస్తుండగా, హాలు పార్శ్వ భాగాలలో కూర్చునివున్న టెలివిజన్, వార్తాపత్రికల ఫొటోగ్రాఫర్లు తమ కెమెరాలను ముమ్మరంగా పనిచేయించారు.

డా. రాధాకృష్ణన్, డా. జాకిర్ హుస్సేన్ ఉదయం 8—30 గంటలకు కప్పు లేని కారులో రాష్ట్రపతి భవనం నుంచి పార్లమెంటు భవనానికి బయలుదేరారు. పార్లమెంటు భవనం వెలుపల, విజయ చౌక్‌వద్ద ఆనందోత్సాహాలతో జనం బారులు తీరి నిల్చున్నారు. భవనానికి మనోవినోదం, వినోదం కలిగించేందుకు ప్రముఖమైన పాత్ర నిర్వహించిన ఆ నాయకు లిరువురివి చూచి వారు హర్షధ్వానాలు చేశారు.

రాష్ట్రపతి అంగరక్షక దళం జాతీయ పతాకం నమస్కరించింది.

లోక్‌సభ పంచమ ద్వారంవద్ద రాష్ట్రపతికి, నూతన రాష్ట్రపతికి, నూతన ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ, ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. ఎన్. వాంచూ, లోక్‌సభ సభాపతి శ్రీ నీలం సంజీవరెడ్డి స్వాగతం ఇచ్చారు.

పార్లమెంటు సెంట్రల్ హాలులోకి వారు రాగానే, సభానదుండరూ తమ స్థానాలలో లేచి నిల్చున్నారు. జాతీయ గీతాలాపన జరిగింది.

రాష్ట్రపతి పదవికి ఎన్నికైన వారి పేరు ప్రకటిస్తూ ఎన్నికల సంఘం పంపిన ప్రకటనను రాష్ట్రపతి అనుమతి పొంది దేశీయాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎల్. పి. సింగ్ సభ్యులకు చదివి వినిపించారు. శ్రీ సింగు ఆ ప్రకటనను మొదట హిందీలోనూ, ఆ తరువాత ఇంగ్లీషులోనూ చదివారు. ప్రధాన న్యాయమూర్తి శ్రీ వాంచూ డా. జాకిర్‌హుస్సేన్‌కు ప్రమాణపత్రాన్ని అందజేశారు. డాక్టర్ హుస్సేన్ భగవంతుని పేరిట ఇంగ్లీషులో ప్రమాణం స్వీకరించారు.

రాష్ట్రపతి డా. జాకిర్‌హుస్సేన్ మాజీ రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ తమ స్థానాలను పరస్పరం మార్చుకుంటున్న తరుణంలో గౌరవాభినందనమూలంగా పార్శ్వమైంటు భవనం వెలుపల 31 తుపాకులు గాలిలోకి ప్రేల్చబడ్డాయి.

అనంతరం డా. హుస్సేన్, డా. రాధాకృష్ణన్‌కు జోహారు అర్పిస్తూ మొదట హిందీలోనూ, ఆ తరువాత ఇంగ్లీషులోనూ ప్రసంగించారు. రాజ్యాంగ పరిరక్షణకు, దేశ సమైక్యతకు కృషి చేయగలమని ఆయన ఉద్ఘాటించారు.

మానవాళి అభ్యుదయానికి ఒక సాధనంగా విద్య యొక్క ప్రాముఖ్యాన్ని డా. హుస్సేన్ నొక్కి చెప్పారు.

ఆ మీదట దేశీయాంగశాఖ కార్యదర్శి, నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికలు విషయం ప్రకటించడానికి అనుమతి కోరారు.

ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వారిపేరు తెల్పుతూ, ఎన్నికల సంఘం పంపిన ప్రకటనను ఆయన సభ్యులకు వినిపించారు.

రాష్ట్రపతి డాక్టర్ జాకిర్‌హుస్సేన్ సమక్షంలో శ్రీ వి. వి. గిరి ఉపరాష్ట్రపతి పదవి స్వీకార ప్రమాణాన్ని ఇంగ్లీషులో స్వీకరించారు.

డాక్టర్ హుస్సేన్ తెల్లని షేర్వాని, చూరీదార్ పైజామా, టోపీ ధరించి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణ స్వీకరణోత్సవాన్ని తరం ఆయన బడువిమిషంసేపు పరిశుద్ధమైన హిందీలో ప్రసంగిస్తూ "నా దేశ సమాహార సంస్కృతి నేనకు నన్ను నేను అంకితం చేసుకుంటున్నాను" అని ఆయన అన్నారు. తదనంతరం ఇంగ్లీషులో కూడా ప్రసంగించారు.

డా॥ హుస్సేన్ ప్రసంగం పూర్తి కాగానే, సభానదులు పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేశారు.

కార్యక్రమాన్ని ముగించేందుకు దేశీయాంగశాఖ కార్యదర్శికి, రాష్ట్రపతి అనుమతి ఇవ్వడంతో ఉత్సవం సమాప్తమైంది.

మళ్ళీ జాతీయ గీతాలాపన జరిగింది. ఉపరాష్ట్రపతి, ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభ సభాపతిగారల వద్ద సెలవు తీసుకుని రాష్ట్రపతి, మాజీ రాష్ట్రపతి బయటకు వచ్చారు. రాష్ట్రపతిఅంగరక్షకదళం జాతీయ గౌరవాభివందనం సమర్పించింది.

డాక్టర్ హుస్సేన్, డాక్టర్ రాధాకృష్ణన్ కప్పులేని కారులో ఎక్కి, ప్రభుత్వ లాంచనాలతో రాష్ట్రపతి భవనానికి తిరిగి వెళ్లారు.

రాష్ట్రపతి భవనం ముందు సైనిక వందనం స్వీకరించి డాక్టర్ హుస్సేన్ పసుపు రంగు వేయబడిన కనేరీ గదిలోకి వెళ్లారు.

త్రివిధ బల సేనానుల సందర్శనం

త్రివిధ బలాల సేనానులు, రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్‌ను నేడు సందర్శించారు.

హుకుంసింగ్ అభినందనలు

జైపూర్, మే 13—రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్‌ను అభినందిస్తూ, రాజస్థాన్ గవర్నర్ శ్రీ హుకుంసింగ్ నేడు ఒక ఆంగ్లేఖ పంపారు.

"మీరు రాష్ట్రపతి పదవిని స్వీకరించిన ఈ తరుణంలో రాజస్థాన్ ప్రజల తరపున, నాతరపునమీకు అభినందనలు, శుభాకాంక్షలు అందజేస్తున్నాను"అని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు.



రాష్ట్రపతి పదవి స్వీకరించిన డా. జాకిర్‌హుస్సేన్ అవధిని నుండి విరమించిన డా. రాధాకృష్ణన్. పార్లమెంటు సభ్యులు డా. రాధాకృష్ణన్‌కు వీడ్కోలు ఇవ్వడానికి ఏర్పాటు చేసిన సభలో డా. హుస్సేన్ రాధాకృష్ణన్‌కు పుష్ప హారం వేశారు.

అంతర్జాతీయ వివాదాలకు శాంతియుత పరిష్కారం

పాక్, రష్యాల స్థిర నిశ్చయం: పిర్జాదా

పర్యటన అనంతరం సమిష్టి ప్రకటన

న్యూఢిల్లీ, మే 13:

"రాజ్యాల మధ్యల వివాదాంశాల నన్నిటినీ, శాంతియుతంగా పరిష్కరించేందుకు సోవియట్ యూనియన్, పాకిస్తాన్‌లు పూర్తిగా నిశ్చయించుకొని ఉన్నాయి"నని సోవియట్ యూనియన్‌లో పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ షరీఫుద్దీన్ పిర్జాదా సర్వరు అంతిలో జారీ చేసిన సంయుక్త ప్రకటన తెల్పుతోంది.

ఇది తాష్కెంట్ ప్రకటనలోని ప్రధానాంశాన్ని పాకిస్తాన్ పరోక్షంగా పునరుద్ఘాటించడమేనని ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు. భారత దేశంతో తమకుగల ఏ వివాదం పరిష్కరించైనా సరే బలప్రయోగాన్ని విసర్జించనున్నట్టు పాకిస్తాన్, తాష్కెంట్ ప్రకటనలో అంగీకరించింది.

అయితే నేడు వెలువడిన ప్రకటనలో "తాష్కెంట్ ప్రకటన"ను పేర్కొనటం జరగలేదు.

రాజ్యాలు, ఇతర రాజ్యాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించుకోవడాన్ని వ్యతిరేకించడంలో పాకిస్తాన్ సోవియట్ యూనియన్‌లు సమానంగా పాల్గొంటాయని ఈ ప్రకటనలో మరొక వాక్యం ఉన్నది. వియత్నాంలో అమెరికా జోక్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ వాక్యం చేర్చబడినదని పరిశీలకులు భావిస్తున్నారు.

ప్రకటన యొక్క అస్పష్టంగా రూపొందించబడినదని, దాని అర్థం పైకి కనిపించక గుప్తంగా ఉన్నదని కూడా పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

ఇది ఇట్లా ఎందుకు తయారు అయిందో స్పష్టంగా తెలుస్తునే ఉన్నది. పాకిస్తాన్‌కు సైనిక కూటములలో సభ్యత్వం ఉంది. వియత్నాం సమస్యపై అది ఖచ్చితమైన వైఖరిని అనుసరించలేక పోతున్నది. తాష్కెంట్ ప్రకటన విషయంలో కూడా పాకిస్తాన్ స్థితి ఇలాగే ఉంది. ఆంతరంగిక పరిస్థితే ఇందుకు కారణం. భారత వ్యతిరేక ప్రచారాన్ని తెచ్చిపెట్టేందుకు పాకిస్తానీయులకు ఈ పరిస్థితులు అనువైనవి.

"తమ సమస్యలను అభివృద్ధి పరచుకునేందుకు శాంతి సాధనలో సహకరించేందుకు, ప్రజల హక్కులను పరిరక్షించేందుకు, రాజ్యాలు, ఇతర రాజ్యాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించుకోవడాన్ని వ్యతిరేకించడంలో మా దేశానికు ఉభయులు

(మిగతా 2 వ పేజీలో)

త్రిభాషా పథకం కొనసాగింపు

కాంగ్రెసు కార్యవర్గం సూచన

న్యూఢిల్లీ, మే 13

త్రిభాషా పథకాన్ని కొనసాగించాలని అభిప్రాయపడ్డ పలువురు సభ్యులు తదనంతరం కాంగ్రెసు కార్యవర్గం సమావేశం నేడు ముగిసింది.

వారం రోజుల సమావేశాలు నేటితో పూర్తి అయినాయి. బాగా చర్చించిన అనంతరం ఈ పథకం రూపొందించడం జరిగిందని ప్రస్తుతానికి ఈ పథకాన్ని మార్పు చేయరాదని కార్యవర్గం అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది.

లారీ పమాదంలో పంగారి మృతి

20 మందికి గాయాలు

హైదరాబాద్, మే 13

ఆదిలాబాద్ జిల్లా నిర్మల్—మంచిర్యాల రోడ్డు మీద నేడు ఒక లారీ కాలువ పంతెనకు ఢీకొని బోల్తాపడిన ప్రమాదంలో ముగ్గురు స్త్రీలు మరణించారు మరి 20 మంది గాయపడ్డారు

బెంగుళూరు, మే 13: ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేటి సాయంత్రం ఢిల్లీనుంచి బెంగుళూరులో ఇక్కడకు వచ్చారు. వీరి పాత్రమంలో కొత్త గవర్నర్ శ్రీ జి. ఎస్. పాఠక్ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్, అనేక మంది అధికారులు, మిత్రులు శ్రీ గిరికి స్వాగతం చెప్పి పుష్పమాలలు సమర్పించారు.

కాలాంపూర్ మే 13: భారత విదేశాంగ మంత్రి శ్రీ యం. సి. చాగ్లా నాలుగు రోజుల అధికార పర్యటన అనంతరం నేటి సాయంకాలం ఇక్కడ నుంచి స్వదేశానికి బయలుదేరి వెళ్లారు.

"భారత దేశమే నా గృహం భారత ప్రజ నా కుటుంబం"

మత, కుల, వర్ణ విపక్షత లేకుండా దేశ సౌభాగ్య సాధనకృషి: నూతన రాష్ట్రపతి దీక్ష

న్యూఢిల్లీ, మే 13:

"భారత సమాఖ్యాశక్తి సంపన్నతకు, సౌభాగ్యాభివృద్ధికి, కులమతవర్ణ విపక్షత లేకుండా సర్వ భారత ప్రజల శ్రేయస్సుకు కృషి చేస్తాన"ని ఈ ఉదయం రాష్ట్రపతి పదవి స్వీకరిస్తు డా॥ జాకిర్‌హుస్సేన్ వాగ్దానం చేశారు.

"భారతదేశం నాగృహం. భారతప్రజ నా కుటుంబం. కొంతకాలంపాటు ఈ కుటుంబానికి పెద్దగా నన్ను ఎన్నుకున్నారు"అని డా॥ జాకిర్‌హుస్సేన్ అభివర్ణించారు.

"ఈ గృహాన్ని అందంగా శక్తివంతంగా తీర్చిదిద్ది సౌభాగ్య ప్రదము శోభాయమానము అయిన నవజీవన వ్యవస్థానిర్మాణమనే రమణీయ ప్రయత్నంలో నిమగ్నమైన గొప్ప జాతికి అనువైన అర్హమైన గృహంగా తయారు చేసేందుకు నా శాయశక్తులా కృషి చేస్తాను"అని ఆయన హామీఇచ్చారు.

రాష్ట్రపతిముందు హిందీలో ప్రసంగించి తరువాత ఇంగ్లీషులో మాట్లాడారు. వారు తమ ప్రసంగంలో ఇప్పటి ఈ పరిస్థితిని బట్టి "మనం కృషిచేయాలి. ఇంకా ఎక్కువ కృషిచేయాలి,ఆ చేసేపని వాగాడంబరంలేకుండా చిత్తశుద్ధితో చేయాలి. మన ప్రజల భవితిక, సాంస్కృతిక జీవనపునర్నిర్మాణకృషి యాపత్తు, క్రమ పద్ధతిలో ధృడంగా సాగితీరాలి" అని హెచ్చరించారు.

డా॥ జాకిర్‌హుస్సేన్ తమ ప్రసంగంలో ఇంకా ఇలా పేర్కొన్నారు: "ఈ దేశంలో కెల్లా ఉన్నతోన్నతమైన పదవికి నన్ను ఎన్నుకొని, నాయందు ప్రజలు ఇంతటి విశ్వాసాన్ని ఉంచడంచూచి నేనుపరవశుడనైనానుమనకులనేక సంవత్సరాలుగామార్గదర్శిగా,సవిపుడుగా,స్ఫూర్తి తుడుగా ఉండడమేగాక, క్రితం అయిదు సంవత్సరాలు ఆయన నధిష్ఠించి పనిచేసే మహాద్యోగం లభించిన, భారత మహాపురుషులలో ఒకరైన డాక్టర్ రాధాకృష్ణన్ అధిపతిగా ఈ పదవిని ఇప్పుడు నేను చేపట్టవలసి రావడంలో నాలో కలిగిన భావం వర్ణింపశక్యమైనదిగా చెందుచు, నా [illegible] పాడాలను అనుసరించగలనుకాని, ఆయనను అనుకరించలేను.

"డా. రాధాకృష్ణన్ ఈ అధ్యక్ష పదవికి, ఒక రకమైన మేధాశక్తి, పాండిత్యగరిమను, అనుభవ సంపదను సమకూర్చిపెట్టారు. ఇవి ఇతరులలో బహు అరుదు. జీవితంలో విజ్ఞాన సముపార్జనకు సద్వినియోగానికు వినియోగించిన వారవడంచేత, భారతీయ తత్వ సారాన్ని విడమర్చి చెప్పడంలోనూ, ఆధ్యాత్మిక విలువలన్నింటిలోనూ ఏకత్వాన్ని నిరూపించడంలో బహుశః ఇంకెవరూ చేయలేనంత గొప్ప పనిచేశారు డా. రాధాకృష్ణన్. మానవునిలోగల మానవతయందు విశ్వాసాన్ని ఎప్పుడూ కోల్పోలేదు. పొందాగా, న్యాయంగా బ్రతికే హక్కు సర్వమానవులకు ఉన్నదని నమ్మి, ఆ హక్కును సమర్థించడం ఎన్నడూ విరమించలేదు. విద్యకోసం ఆయన చేసిన సేవ అమూల్యం. తమ జీవితంలో అత్యంత అర్హమైన రాష్ట్రపతి పదవి చేపట్టేవరకూ అంతకుముందు 10 సంవత్సరాలపాటు ఉపరాష్ట్రపతిగా, రాజ్యసభ అధ్యక్షునిగా దేశానికి విశిష్టతర సేవ చేశారు. ఇప్పుడు ఈ రాష్ట్రపతి విరమిస్తున్నారు. యావద్భారత జాతి ప్రేమాదరాలకు, కృతజ్ఞతాపూర్వక ప్రేమాభిమానాలకు పాత్రులై ఆయన వెడుతున్నారు.

"భక్తిపురస్సరమైన వినమ్రత భావంతో సంపూర్ణంగా దేశంకోసం ఆంకితమైన ఈ పదవిలోనేను ప్రవేశిస్తున్నానని పూర్ణ ఇష్టంతో భారత రాజ్యాంగానికి ప్రతిజ్ఞచేయుచున్నాను. [illegible] ప్రమాణం చేశారు. ఇతర దేశాలలో పరిస్థితులకు కొత్తదిగా చెప్పదగిన ఒక దేశంయొక్క రాజ్యాంగం. స్వతంత్ర పౌరులు—తమ చరిత్రలో మొదటిసారిగా తమకు తామై తమ కోసం రచించుకున్న రాజ్యాంగం. ఇది అప్రతిమమైన ప్రజలకు తెలిసిన యుద్ధరాజ్యం. వేల సంవత్సరాలపాటు జరిగిన జాతులలో కలుసుకున్నట్లు, ఆయా జాతుల సమాలోచనల్లో కాలాధిగేలి, పరిపూర్ణమైనటువంటి ఎంచి చిరువలను సంకలనంచుకోడానికి తమకు తోచినపద్ధతిలో కృషిచేసిన ప్రజలు వీరు. వారు సాధించడానికి ప్రయత్నించిన నిలువల విషయంలో నా యథాశక్తి కృషిచేస్తానని వాగ్దానంచేస్తున్నాను'. పరిస్థితులలో వచ్చే మార్పులనుబట్టి, ఆ విలువల సాధన సమగ్రమైనది కాకపోవచ్చు. అయితే ఆ విలువ అన్న శాశ్వతమైనదవడంచేత, ఎప్పటికప్పుడు నూతనంగా సాధించవలసినదవుతుంది.

గతం చేదే ఎప్పుడూ మృతంకాదు. జడం కాదు. అది చైతన్యస్ఫూర్తిగలది. ఉజ్జ్వలమైనది. మన వర్తమాన భవిష్యత్తులను నిర్ణయించే సభా గలది. విశ్వకవి రవీంద్రుడు గత కాలాన్ని గురించి ఆనన్యసామాన్యమైన తన శైలిలో ఇలా పట్టించారు:

శాశ్వతమైన గతమా!
నీపాదమందస్వనం వారుధిరంలో
ప్రతిధ్వనించింది!
లీల సద్భక్తమైన నీ రూపం నా హృదయంలో ప్రతిఫలించె!
మా జనకుని అపర్యాప్త గాథలను ఆగోచర లిపిలో మా భవిష్యపు పుటలలో లిఖించడానికి నీవు వచ్చావు.
కొత్త రూపాలను కల్పన చేసేందుకు మరచిపోయిన లోతులకు మళ్లా ప్రాణం పోశావు.
గతాన్ని నిరంతరం దర్శిస్తూ ఉండడం,

(మిగతా 4 వ పేజీలో)

ప్రజాస్వామ్య విప్లవం సుస్థిరత

వ్యవసాయ కార్మికులపాత్ర: శ్రీ రాజేశ్వరరావు ఉద్బోధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

పెద్దాపురం, మే 13: ఎంతకాలంనుంచో ఆందోళన చేస్తున్న కార్మిక కర్షక రాజ్యస్థాపనకు రీతిగా కృషి చేయవలసిన తరుణం యిప్పుడు ఆసన్నమైందని యీ అనుకాశాన్ని సద్వినియోగం చేసుకొని కార్మికులు, కర్షకులు సమైక్యంగా కృషి చేసి ప్రస్తుతం కాంగ్రెసు ప్రభుత్వాలన్ని రాష్ట్రాలలో కూడా కాంగ్రెసును గద్దె దింపి ప్రజాస్వామ్య విప్లవాన్ని సుస్థిరం చేయవలసిందిగా యీ సాయంకాలం యిక్కడ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మికుల మహాసభను ప్రారంభిస్తూ అఖిల భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ రాజేశ్వరరావు ఉద్బోధించారు.

దేశంలో 8 రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడడం యిందుకు ఎంతో తోడుపడినదని అని అందువల్ల యీ అవకాశాన్ని జారవిడవకూడదు అని ఆయన ఉద్ఘాటించారు.

ఈ మహాసభకు ఆంధ్ర దేశంలోని ఒక్క రాజమండ్రి జిల్లా తప్ప మిగిలిన 19 జిల్లాలనుండి సుమారు 1500 మంది ప్రతినిధులు హాజరైనారు. వీరు గ్రామాల గ్రామాలనుండి ట్రాక్టర్లలో కూడా ప్రతినిధులు విచ్చేశారు.

శ్రీ తమ్మారెడ్డి గోపాలయ్య జెండాకు ఆవిష్కరిస్తూ వ్యవసాయ కార్మిక సంఘ కార్యాలయంగాని, కార్యదర్శిగా గాని యీ సంఘం చేయుతో కాక అతివాదం చేతులలో ఉన్నదన్నారు.

"భక్తి పురస్సరమైన వినమ్రత భావంతో సంపూర్ణంగా దేశంకోసం ఆంకితమైన ఈ పదవిలోనేను ప్రవేశిస్తున్నానని పూర్ణ ఇష్టంతో భారత రాజ్యాంగానికి ప్రతిజ్ఞచేయుచున్నాను. [illegible] ప్రమాణం చేశారు. ఇతర దేశాలలో పరిస్థితులకు కొత్తదిగా చెప్పదగిన ఒక దేశంయొక్క రాజ్యాంగం. స్వతంత్ర పౌరులు—తమ చరిత్రలో మొదటిసారిగా తమకు తామై తమ కోసం రచించుకున్న రాజ్యాంగం. ఇది అప్రతిమమైన ప్రజలకు తెలిసిన యుద్ధరాజ్యం. వేల సంవత్సరాలపాటు జరిగిన జాతులలో కలుసుకున్నట్లు, ఆయా జాతుల సమాలోచనల్లో కాలాధిగేలి, పరిపూర్ణమైనటువంటి ఎంచి చిరువలను సంకలనంచుకోడానికి తమకు

కాల్గేట్‌తో చెడ్డ శ్వాసను నిరోధించండి రోజంతా దంతక్షయం జరుగకుండా కాపాడుకొనండి!

ఎందుచేతనంటే ఒక్కసారి తోముకుంటేనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో గుర్వాసనను మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మక్రిములను 85% వరకు తొలగించును.

కాల్గేట్ 10 మందిలో 7 గురికి చెడ్డ శ్వాసను వెంటనే పోగొడుతుందని మరియు లోజనం అయిపోవలసిన కాల్గేట్ పద్ధతిలో పళ్ళు తోముకొనుట వల్ల ఎక్కువ మందికి దంతక్షయమును బాగా అరికట్టిందని. పూర్వమే దంతశాస్త్ర చరిత్రలో ఎన్నడూ తెలియని తేడాను గమనించి వల్ల నిరూపించబడినదే! ఒక్క కాల్గేట్ మాత్రమే దీనికి దోహదపడుతుంది.

పిల్లలు కాల్గేట్‌తో సక్రమంగా పళ్ళు తోముకునే అలవాటును తేలికగా అలవరుచుకొనును. ఎందు చేతనంటే ఎక్కువ పేస్టు వినియోగించే దాని పిప్పరమెంట్ లాటి సువాసనంటే వారికి చాలా ఇష్టం.

మీకు పొడర్ కావాలంటే, ఈ లాభములన్నింటికి కాల్గేట్ టూత్ పొడర్ ద్వారా పొందగలరు.. ఒక దబ్బా వెంట తరువాత పస్తుంది.

శుభ్రతకొరకు, తాజా శ్వాసకొరకు మరియు పండ్లు తెల్లగా వుండుటకొరకు కాల్గేట్‌తో పండ్లను సక్రమంగా తోముకొనండి.



...ప్రపంచములోని ప్రతి ఒక్క ఇతర డెంటల్ క్రీమ్‌లకన్నా కాల్గేట్‌ని ఎక్కువ మంది వాడుతున్నారు.

తాడిపత్రి మునిసిపాలిటి

టెండరు నోటీసు

మునిసిపల్ ఆఫీసు కాంపౌండులో ఇప్పుడున్న బ్లాకుకు వెనుక వైపున అదనపు బ్లాకు నిర్మించుటకు 22—5 67 సా. 4గంటల వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. అంచనాఖరీదు రు. 81400/—లు. టెండరు డిపాజిట్టు రు. 4070/—లు. టెండరు ఫారము నిబంధనలు రు. 1 చెల్లించి పొందవచ్చును.

మున్సిపల్ఆఫీస్, తాడిపత్రి 10 5 67 | ఎ. శ్రీరంగనాయకులు సెక్రటరీ & స్పెషల్ఆఫీసరు.

శ్రీ వేంకటేశ్వర పబ్లిక్ స్కూల్ హార్స్లీ హిల్సు.

(నుజనపల్లి సమీపం, చిత్తూరుజిల్లా—A.P.)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడినది

తేది 25—5—1967 లోగా శ్రీ వేంకటేశ్వర పబ్లిక్ స్కూలు, హార్స్లీహిల్స్‌నందలి III నుండి IX వరకుగల తరగతులలో ప్రవేశము పొందగోరువారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులు ప్రిన్సిపాల్ నుండి 9"X4" సైజు, స్వంత అడ్రసు, పోస్టేజికల కవరు పంపి, పొందవచ్చును. రిజిస్ట్రేషన్ ఫీజు రు. 10/— దీనిని మనియార్డరుగా పే దరఖాస్తుతో పంపవలెను. దరఖాస్తుదారులందరు 29—5—67 నుండి హార్స్లీహిల్సులో, మరల ఎట్టి నోటిఫికేషన్‌లో నిమిత్తం లేకుండా, ఇంగ్లీషు, తెలుగు, లెక్కలు మరియు జనరల్ నాలెడ్జి యందు నడుపబడు ప్రవేశ పరీక్షకు కూర్చొనవలెను. పాఠశాల 2—6—1967 నుండి క్రమముగా ప్రారంభించబడును.

పి కనకభూషణం, టి.టి.డి. తిరుపతి. } అపికియేటింగ్ ప్రిన్సిపల్ & దేవస్థానం ఎడ్యుకేషనల్ ఆఫీసర్.

ప్రభుత్వ వైద్యశాలలకు

అత్యవసర ఎంప్లాయిమెంటు

నోటీసు నెం C Mo—10-67

1967 జూన్ కడపటి వారములో స్టాఫ్ నర్సుల ఖాళీలు 150 కిన్ని, మేల్ హాస్పిటల్ స్టాఫ్ (గ్రేడ్ 3) ఖాళీలు 400 కి కిన్ని, మేల్ హాస్పిటల్ అర్డర్లీ స్టాఫ్ (గ్రేడ్ 4) ఖాళీలు 250 కిన్ని పోటీ పరీక్ష నడుపబడును. మెడికల్ సర్వీసులో చేరుటయందు ఆసక్తి అధికముగా గల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయవలెను.

1. స్టాఫ్‌నర్సులు—స్త్రీలకు—విద్యార్హతలు—మెట్రిక్ లేక దానికి సమానార్హత. శిక్షణ తరువాత జీతము స్కేలు రు. 120—4—160—5—200—8—280—10—360 మరియు మామూలు అలవెన్సులున్నవి, ప్రభుత్వ వైద్యశాలల రూల్సు ప్రకారము ఫర్నిచర్ లేని ఉచిత నివాసవసతి పొందగలదు. శిక్షణ కాలం 3 సంవత్సరములు. వయస్సు 18 నుండి 40 వరకు. దరఖాస్తు ఫీజు రు. 8/—. పరీక్ష ఫీజులు రు. 22/—. నెల ఒకటికి ఇవ్వబడు స్టాఫ్ ఫండ్ రు. 100/—.

2. మేల్ హాస్పిటల్ స్టాఫ్ గ్రేడ్ 3 నకు అర్హతలు మెట్రిక్ లేక దానికి సమానార్హత. శిక్షణ తరువాత జీతము స్కేలు రు. 120—4—160—5,200—8,280—10—360 మరియు మామూలు అలవెన్సులున్నవి, ప్రభుత్వ వైద్యశాలల రూల్సు ప్రకారము ఫర్నిచర్ లేని నివాసము. శిక్షణ కాలము 3 ఏండ్లు. వయస్సు 18 నుండి 40 వరకు. దరఖాస్తు ఫీజు రు. 3/—, పరీక్ష ఫీజు రు. 22/—. నెలఒకటికి స్టాఫ్ ఫండు మొత్తం రు. 100/—.

3. మేల్ హాస్పిటల్ అర్డర్లీ స్టాఫ్ (4 వ గ్రేడ్) అర్హతలు నాన్—మెట్రిక్ లేక దానికి సమానార్హత. జీతము స్కేలు రు. 80—3—110—4—150—5—200 మరియు మామూలు అలవెన్సులున్నవి, (ప్రభుత్వరూల్సు ప్రకారం ఫర్నిచర్ లేని నివాసవసతియు ఇవ్వబడును. వయస్సు 18 నుండి 50 యేండ్ల వరకు. దరఖాస్తు ఫీజు రు. 5/—. కాషన్ ఫీజు రు. 25/—. (సర్వీసులో ఖాయము చేయబడిన తరువాత వాపసు చేయబడును)

దరఖాస్తులను, అభ్యర్థి స్వదస్తూరీలో వ్రాసూ ఆందులో వయస్సు, విద్యార్హతలు, ప్రస్తుతం ఉద్యోగంలో వున్న యెడల ఆ వివరములు, తెలుపుచూ ఆయా ఉద్యోగమునకు చెల్లించవలసిన దరఖాస్తు ఫీజు, పరీక్ష ఫీజు, కాషన్‌ఫీజులకు క్రాస్డ్ ఇండియన్ పోస్టల్ ఆర్డరు సి. ఎం. వో. మాంఫిల్‌నకు చెల్లించునట్లు తీసి దరఖాస్తుకు జతపర్చి, తిరుగు రశీదుగల రిజిస్టర్డు పోస్టులో 28—5—67 తేదీలోగా చేరునట్లుగా డాక్టర్ స్వామల వద్ద, చీఫ్ మెడికల్ ఆఫీసరు, D. L. P., D. R. M.SH., M. B. A. పురాణ్ సరాయ్ రోడ్, (పి.వో.), బాంఫిల్‌జిల్లా, (బీహార్) వారికి పంపవలెను.

ఇన్‌టర్వ్యూ లేక పరీక్షకు పిలువబడిన అభ్యర్థులు, పరీక్ష ఫీజు లేక కాషన్‌ఫీజు వాపసు చేయబడును. ఎన్నుకోబడిన అభ్యర్థులు వెంటనే డ్యూటీలో చేరవలెను. కాబట్టి ఇన్‌టర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులు తగు సన్నాహములతో రాగోరబడుచున్నారు. ప్రస్తుతమునకు ఉద్యోగములన్నియు తాత్కాలికములు. కాని రాబోవు ఆర్థిక ఏడాదిలో ఖాయము చేయబడగల్గును. 28—5—1967 తేదీకి చదివిన లాభకరదరఖాస్తులు గమనింపబడవు.

పరీక్షకు లేక ఇన్‌టర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులకు, దగ్గరి మార్గముద్వారా వెళ్ళి వచ్చుటకై 3 తరగతి ఛార్జీలు ఇవ్వబడును.

ఏ విధమైన కాన్వాసింగు అభ్యర్థులు చేసి కొనినచో ఈ ఉద్యోగములకు అనర్హులుగా తీర్మానింపబడుదురు.

తేది 28.4.67 చీఫ్ మెడికల్ ఆఫీసరు

కావలెను

ది ఆల్ ఇండియా అర్య వైశ్య సమాజం వారి తిరుపతి రామానుజ కూటమునకు కేర్ టేకర్ (లేక) మేనేజరునుమారునెలకు రు. 100/— జీతముమీద కావలెను. రు. 500 లు డిపాజిట్ కట్టగల వైశ్యులు లేక బ్రాహ్మణులు మాత్రమే దరఖాస్తులు పోస్టుబాక్స్ నం. 1625, మద్రాసు—1 కి పంపగోరెడము. ఇది గాక యాత్రికులవల్ల రాబడు పరుంబడిలో స్వల్పము ఇవ్వబడును.

చర్మవ్యాధులకు

బాధపడువారికి ముఖ్యవిషయం

మా ప్రధాన వైద్యులు

ఆర్ శంకరనారాయణన్ B A B L.

ప్రసిద్ధ సిద్ధ వైద్యులు ధర్మవ్యాధుల నిపుణులు ఈక్రింది కేంద్రములకు వస్తున్నారు. రాదురు, తెల్లమచ్చలు, చిడుము: సవాయపథ్యైరావ్యాధులు: గలవారు వారిని సంప్రదించి, దొషధములు పుచ్చుకొనండి.

తేదీలు : 13 & 14 మే — ఉదిలాడ్డి, గుంటూరు : 15 మే—ఉదిపి శ్రీకృష్ణ భవన్, రైల్వేస్టేషన్‌రోడ్. విజయవాడ: 16& 17 మే : బోడదన్‌కెక్,సిపారగంచౌక్. ఏలూరు: 18—మే. వసంతమహాల్‌లాడ్జి, వైన్‌రోడ్. రాజమండ్రి గూడెం: 19—మే: శాంతినివాస్‌లాడ్జి రైల్వే స్టేషన్‌వద్ద.

సంప్రతించువేళలు: ఉ. 8—12 & సా. 2—5

ANANDA VAIDYA SALAI PALNI S. I.

MANIPAL ENGINEERING COLLEGE

Manipal Post. South Kanara District. Mysore State.

(Affiliated to Mysore University)

Applications are invited for admission to the first year of the five year integrated course in Engineering leading to B E. degree in Mechanical, Electrical and Civil. Admission is open to students from all states. Only those who have passed or expect to pass Higher Secondary. Pre-University Examination or equivalent with physics Chemistry and Mathematics with not less than 45% marks in Science subjects are eligible to apply. Remit Rs. 5/— by a postal order for application form and prospectus to the Registrar: Academy of General Education Manipal Post, South Kanara District, Mysore State.

కావలెను

ఎలెక్ట్రిషియన్ సర్టిఫికేట్‌మరియు పంచి విద్యార్థులుగల ఒక ఎలెక్ట్రిషియన్ కావలెను. ఎర్‌కండిషనర్లు, రిఫ్రిజిరేటర్లు, ఎలెక్ట్రికల్ ప్రెసెషన్ పనిముట్లు, మోటార్లు స్విచ్‌గీర్లు వగైరాలు రిపేరు చేయుట తెలిసియుండవలెను. ప్రఖ్యాత సంస్థలో 5 నుండి 7 ఏండ్లవరకు ప్రత్యక్షానుభవము ఉండవలెను. జీతము స్కేలు రు 72—4—96—5—171 మరియు కంపెనీవారి స్టాండింగ్ రూల్సు ప్రకారం కరువుబత్యం ఇవ్వబడును. అనుభవము మరియు సామర్థ్యమునుగల అభ్యర్థులను పెద్దు స్కేలులో ప్రారంభించే అవకాశం గలదు. దరఖాస్తులను ఇంజనీరింగ్ డిపార్టుమెంటు, వి.ఎల్.టి.డి. కంపెనీ లిమిటెడ్, ఆనర్వర్తి (తూర్పు గోదావరిజిల్లా) వారికి పంపవలెను. దరఖాస్తులు 31—5 67 తేదీన లేక అంతకుముందు చేరవలెను.

ఆర్జిలరీ సర్స్ — మిడ్ వైవులకు శిక్షణ కోర్సు

సమాజసేవకాన మరియు కుటుంబ నియంత్రణ ప్రణాళికా కార్యక్రమముల నమలపరించి భారతప్రభుత్వమువారిచే ప్రతిపాదింపబడి, ఆంధ్ర మహిళాసభ సర్సింగ్‌హోమ్స్, మద్రాస్—28వారిచే తెలుగుభాషలో శిక్షణగరువుచున్న, సై కోర్సునందు ప్రవేశము పొందుటకై స్త్రీ అభ్యర్థినులనుంచి నిర్ణీత ఫారములో దరఖాస్తులు కోరబడుచున్నది. తెలుగు అభ్యర్థినికి సంయోజనం రు. 60. విద్యార్హతలు: III ఫారము లేక VIII స్టాండర్డు పరీక్ష అయి, ఎయస్సు 31—7—67 తేదీ నాటికి 17 ఏండ్లు నిండి యుండవలెను. ప్రాస్పెక్టస్ మరియు నిర్ణీత దరఖాస్తు ఫారములకు రు. 3 ఎం. ఒ. ద్వారా చెల్లించి, మెడికల్ సూపరింటెండెంట్, ఆంధ్ర మహిళా సభ సర్సింగ్ హోమ్స్, మద్రాసు—28వారిద్వారా పొందవచ్చును. దరఖాస్తులు అందుకొనుటకు నిర్ణయించినకడపటితేది 30—6—67.

ఈపూరు పంచాయితి సమితి

నోటీసు

నిమకొండ తాలూకా, ఈపూరు పంచాయితి సమితి పరిధిలోను, ముప్పాళ్ళ, పొట్లూరు, కొప్పుకొండ, వెల్లటూరు మరియు రేపూడి వెర్ల గ్రామీణ ఆయుర్వేద వైద్యశాలలో పనిచేయుటకు: "ఏ" తరగతి రిజిస్టర్డు మెడికల్ ప్రాక్టీషనరులు కావలెను. సదరు ఉద్యోగానికొరకు 20—5—1967 తేదీలోగా ఈపూరు పంచాయితి సమితి కార్యాలయమునకు దరఖాస్తులు పంపవలెను. దరఖాస్తునకు వారివారి విద్యార్హతల యోగ్యతా పత్రముల నకళ్ళు జతపరచి పంపవలసియున్నది. ఇంటర్వ్యూ తేదీ అభ్యర్థులకు ప్రత్యేకంగా తెలుపబడును.

(సం) యస్ వెంకటేశ్వరరావు, ఈపూరు, 9 5—67 } డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంటు ఆఫీసరు.

పూర్తికావస్తున్న ఇరిగేషన్ ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం

నీటి పారుదల మంత్రుల సమావేశం తీర్మానం

న్యూఢిల్లీ, మే 13:

నిర్మాణం పూర్తికావస్తున్న దశలోఉండి రాగల రెండుమూడు సంవత్సరాలలోను ఫలితాలను ఇవ్వగలిగే నీటిపారుదల విద్యుత్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించడంలో కేంద్రం అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని నీటిపారుదల మంత్రుల సమావేశంవారు విజ్ఞప్తి చేశారు

నీటిపారుదల వనరులు తక్కువగా ఉన్న రాష్ట్రాలలో కొత్త పథకాలు చేబూనడానికి కూడా తగిన నిధులను కేటాయించవలసిందిగా కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయానికి నీరు ముఖ్యావసరమని అందువల్ల అధికాహారోత్పత్తికి తోడ్పడడానికి నీటిపారుదల సౌకర్యాలనుఎక్కువగా కలుగచేయడానికి కృషి చేయవలెని సమావేశానంతరం పత్రికా విలేకరులతో కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు చెప్పారు.

వ్యవసాయంలో కొత్త పద్ధతులు, మేలిరకం విత్తనాలు వాడకం వంటివి వినియోగం నీటి సరఫరాకుగల పోటీపై ఆధారపడి ఉన్నాయి. అందువల్ల నీటిపారుదలవిద్యుచ్ఛక్తి పథకాలకు లభ్యధిక ప్రాధాన్యం ప్రాతిపదికన నిధులను కేటాయించాలని సమావేశం వారు సిఫారసు చేశారు. ఇంతవరకు ఏర్పాటయిన నీటివనరుల సౌకర్యం వినియోగంలో 38 లక్షలు ఎకరాలు తక్కువ బడింది. ఈ విషయం సమావేశం వారు ప్రస్తావించారు.

ఈ తక్కువ అందాన్ని గూర్చి ప్రాజెక్టువారు వరశేలన జరిపి ఎదురవుతున్న చిక్కులను కేంద్రానికి ఒక నెలలో తెల్పాలని రాష్ట్రాలను కోరారు. దానిని విచారించడానికి తీసుకోదలచిన చర్యలను, అందుకు కావలసిన కేంద్ర సహాయాన్ని కాపాలని కూడా కోరారు.

నీటిపారుదల వనరులు గల భూమి 200 లక్షల ఎకరాలు నీటివనరులు ఉపయోగించుకోవలేకపోతున్న 38లక్షల ఎకరాలను గుర్తించగలిగితే ఇబ్బందులను పరిష్కరించడం సులువు అని డాక్టర్ కె. ఎల్. రావు అన్నారు.

గత 20 సంవత్సరాలలోను అర్థికాభివృద్ధి పై నీటిపారుదల సౌకర్యాల ప్రభావాన్ని సమీక్షించడానికి అఖిల భారత ఇరిగేషన్ కమిషన్‌ను నియమించాలని సమావేశంవారు నిర్ణయించారు. రాగల సంవత్సరాలలోతీసుకోదగు చర్యలు విషయం సిఫారసు చేశారు.

నీటిపారుదల సౌకర్యాల విషయంలో వివిధ రాష్ట్రాల ప్రగతిని మంత్రిత్వశాఖవారు సమీక్షించారు. నీటిపారుదల సౌకర్యం ఏర్పాటు విషయంలో దేశం సగం లక్ష్యాన్ని అధిగమించింది. మొత్తం లక్ష్యం 1800 లక్షల ఎకరాలు. ఇంతవరకు 900 లక్షల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం సమకూర్చడం జరిగింది.

విద్యుత్ వాడకందారులకు సమ్మతులు చేసే వారికి మధ్య సమ్మతిపత్ర సంబంధాలకోసం కేంద్ర విద్యుత్ సలహాసంఘాలను నెలకొల్పాలని సమావేశంవారు నిర్ణయించారు.

కొన్ని సంబంధిత శాఖల ప్రతినిధులు రాష్ట్ర విద్యుత్‌బోర్డుల అధ్యక్షులు పాల్గొనేటట్లు సమ్మతులు ఇచ్చేటట్లుగా ఉంటారు. ఆర్థిక పరిస్థితి చిక్కుగా ఉండడం వల్ల భారీ ప్రాజెక్టులను కేంద్రం చేబూనడం సాధ్యం కాలేదనిడాక్టర్ రావు చెప్పారు. విద్యుత్ టారిఫ్ విషయంలో సంఘం సమర్పించిన నివేదికను కేంద్ర నీటిపారుదల విద్యుత్‌సంబంధిత్వశాఖ పరిశీలిస్తున్నది.

నేటి సమావేశంలో ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ప్రసంగించారు. గోట్టపు బావుల నిర్మాణంలో జాప్యం పనికి రాదన్నారు. దేశాభివృద్ధికి అందరు తోడ్పడాలన్నారు.

చివ్వతదాహ నీటిపారుదల పథకాల ప్రాముఖ్యాన్ని వివరించారు. వాటిని నిర్వహించవలసిన అవసరం పేర్కొన్నారు.

—:o:—

కుకుట్‌పల్లిలో కొత్త నగరం

శ్రీ రాఘవరెడ్డి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 13: కుకుట్‌పల్లిలో నాలుగువేల ఎకరాలలో ఒక నగరం నిర్మాణం కావడానికి స్థల సేకరణ కృషి జరుగుతున్నదని ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణాల బోర్డు అధ్యక్షులు శ్రీ అయోధ్యాపురం రాఘవరెడ్డి నేడు పటేల్ నగర్‌ను దర్శించినప్పుడు, పటేల్ నగర్ పౌరులతో నగరాభివృద్ధికి తగు బోర్డు చేస్తున్న కృషిని వివరిస్తూ చెప్పారు.

పటేల్ నగర్‌లో అక్కడ నివసించేవారు ఉపయోగం కోసం కాలవ్రవాహములకు ఒకవోలు ఒక ఆటస్థలం, రెండు పార్కులు, బస్సులు ఆగేస్థలం, పాటశాల, ఆసుపత్రి, తపాలా ఆఫీసుకుశాలలు, క్లబ్బుకుస్థలం ఇవ్వాలని పటేల్ నగర్‌వాసులపక్షాన సంక్షేపసంపు అధ్యక్షులు శ్రీ సోమరాజు విజ్ఞప్తి చేశారు.

ఇళ్ళుకట్టి మూడేళ్లు అయినా, ఇళ్ళధరలు నిర్ణయం కాకపోగా, 33⅓ శాతానికి పెంచి ధర కట్టి అదికూడా ఖరారు కాదని బోర్డు అధికారులు చెప్పారని, వెంటనే ఇళ్ళధరలు నిర్ణయించివ్వాలనుగా ఏడాదికి ఎంత కట్టవలసింది చెప్పాలని బోర్డు అధ్యక్షులను కోరారు.

ఈ కోరికలన్నీ సానుభూతితో పరిశీలిస్తామని శ్రీరాఘవరెడ్డి చెప్పారు. ఇండ్లలో వుండేవారు బోర్డు చెప్పిన ప్రకారం డబ్బు హెచ్చు అయినా అసమ్మతి తెలుపుతూ వాయిదాలు చెల్లించాలని, చెల్లించక పోతే ఇంటిలో వుండేవారికి ఇంటి కేటాయింపు రద్దుచేసి వేరే వారికి ఇవ్వడం అవుతుందని చెప్పారు. ఇండ్లకు ఇంత అవుతుందని అది పరకు బోర్డు చెప్పిన మొత్తం అంతాచూసి ఎంత అవుతే అంత ఇవ్వగలవారిని, నిపుణుల చేత ఈ అంకెలు పరిశీలింప చేసుకో వచ్చునని అయన అన్నారు. పటేల్ నగర్‌కు అదర్శమైన కాలనీగా రూపొందించడం తమలక్ష్యమని, ఇందుకు అందరు సహకరించాలని, బోర్డు పౌరులు, చేసినా ఇండ్లలో వుండేవారు సహకరించి ఆగాడ లేకుండా సర్దుబాటు చేసుకోవాలిని కోరారు.

ఈ ఏడు నాలుగు వందల ఇండ్లు దాకా గరీబ్‌నగర్, సంజీవరెడ్డి నగర్, పటేల్‌నగర్ విజయనగర్‌కాలనీ, మీర్‌పేట పాంతాల్లో ఇళ్ళు నిర్మాణం అవుతున్నాయని కూడా శ్రీ రాఘవరెడ్డి చెప్పారు.

—:o:—

నైతిక ప్రయోజనాలకు అధికార వినియోగం

కొత్త రాష్ట్రపతి వివరణ

న్యూఢిల్లీ, మే 13— భారత్ సంస్కృతి సమానికి, అభివృద్ధికి పనిచేస్తానని రాష్ట్రపతిగా డాక్టర్ జాకిర్ హుస్సేన్ నేడు ప్రమాణం చేసిన సెంట్రల్ హాలులో మహాత్మాగాంధి చిత్రపటం ఉంది.

ప్రభుత్వాన్ని అధికార వ్యవస్థగా కాక నైతిక సంస్థగా పరిగణిస్తానని డాక్టర్ హుస్సేన్ అన్నారు. అధికారాన్ని నైతిక ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని మహాత్మాగాంధి చెప్పి ఉన్నారన్నారు. మనిషి విస్తరణ తత్త్వం, బాహ్యపాంకటం లేవన్నారు. ప్రతి పౌరునికి సభ్యతతో మానవుడుగా మనజాలడానికి ఏర్పాటు చేయడం కోసం మన జాతి కృషి చేస్తుంది.

భారత మలేసియాల ఇతోధిక సహకారం

సంయుక్త ప్రకటన విడుదల: ద్వైపాక్షిక సంబంధాల సమీక్ష

కౌలాలంపూర్, మే 13:

రెండు ఉభయ దేశాలమధ్య ఆర్థిక, వాణిజ్య, సాంకేతిక రంగాలలో సహకారాన్ని మరింతగా పెంపొందించ వలయాలన్న కృతనిశ్చయాన్ని భారత మలేసియాలు నేడు వ్యక్తపరచాయి.

సాంస్కృతిక, విద్య, వైజ్ఞానిక రంగాలలో సహకారాన్ని మరింతగా పెంపొందింప చేయడానికి కూడా ఉభయ దేశాలు నిర్ణయించాయి.

భారత విదేశాంగ మంత్రి శ్రీ ఎం.సి.చాగ్లా, పర్యటన పూర్తి అయిన సందర్భంగా సంయుక్త ప్రకటన వెలువడింది. ఉభయ దేశాలమధ్య ద్వైపాక్షిక సంబంధాలనుగురించి సియూ ప్రధాని లుంకు అబ్దుల్‌రహమాన్, భారత విదేశాంగమంత్రి శ్రీ చాగ్లాలు సమీక్షించారు. వివిధ రంగాలలో ప్రస్తుతం గల సంబంధాలను మరింతగా పెంపొందించడానికి కృషిని కొనసాగించాలన్నారు.

ఉభయ దేశాల సీనియర్ అధికారుల మధ్య వార్షిక సమావేశాలు జరుగుతాయి. ఒక వర్యాయం ఢిల్లీలో జరిగితే మరొక వర్యాయం కౌలాలంపూర్‌లో జరుగుతాయి. విద్యరాజ్యసమితి, వాణిజ్యం అభివృద్ధికి సంబంధించిన సమితి సమావేశం తదితర అంతర్జాతీయ సంస్థలలో ఉభయ దేశాల మధ్య గల సహకారాన్ని పటిష్ఠపరచుకోవాలనిఉభయపక్షాలవారు అభిప్రాయం వెలిబుచ్చారని ఆ సంయుక్త ప్రకటన పేర్కొంటున్నది.

—:o:—

సంబూద్రిపాద్ ప్రభుత్వ ధోరణి

తిరువేంద్రం, మే 12: శ్రీ సంబూద్రిపాద్ నాయకత్వాన కేరళలో ఏర్పడిన ప్రభుత్వంలో మార్క్సుకంటే మధ్యాభిప్రాయంగా సమ్మిశ్ర రంగా, అవిర్భవించిన కొనసాగాలన్న దోరణి కనిపిస్తున్నదని సంయుక్త సోషలిస్టుపార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు అధ్యక్షుడు శ్రీ సమధులిమాయే నేడిచ్చట అన్నారు.

కె. ఎల్. నరసింహం మృతి

విద్యుచ్ఛక్తి ఉద్యోగుల సంతాపం

విజయవాడ, మే 12—శ్రీ కె. ఎల్. నరసింహంగారి అకాలమరణంవల్ల ఆంధ్రరాష్ట్ర విద్యుచ్ఛక్తి ఉద్యోగుల యూనియన్ ఒక విద్యార్థి, త్యాగమూర్తి, గొప్ప కార్మిక నాయకుని కోల్పోయిందని, ఇక్కడ శ్రీ సి. హెచ్. బుచ్చయ్య అధ్యక్షతన సమావేశమైన ఆంధ్ర రాష్ట్ర విద్యుచ్ఛక్తి ఉద్యోగుల యూనియన్ ప్రకటిస్తూ ఒక సంతాప తీర్మానం చేసింది. వారి మరణం కార్మికులకొనికి ఒక గొడ్డలిపెట్టు అని శ్రీ ఎన్. చలపతిరావు ప్రకటించారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడానికి కూడా తీర్మానించారు.

ఈ మరణవార్త వినగానే శ్రీయుతులు చలపతిరావు, ఉమా మహేశ్వరరావు మొదలగు కార్మిక ప్రముఖులు అంత్యక్రియలకు హాజరై వారి భవుతిక కాయానికి పుష్పమాలలు సమర్పించారు.

సచివాలయం వద్ద మగువకు కత్తిపోట్లు

బొంబాయిలో సంఘటన

బొంబాయి, మే 12: మహారాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల విద్యుచ్ఛక్తిశాఖలో పనిచేస్తున్న ఒక మహిళను అధికారి కార్యాలయంలో పని చేస్తున్న పురుషుడు నేటి ఉదయం సచివాలయం వద్ద కత్తితో పొడిచాడు.

అతని సహోదరులు అతనిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. మహిళా లిస్టెంట్ శ్రీమతి పుష్ప ఎస్‌రెగె తనను అవమానపరచి నట్టు నేరస్తుడు చెప్పినట్టు అతని సహోదరులు పేర్కొంటున్నారు.

గాయపడిన ఆమెను ఆసుపత్రికి తీసుకు వెళ్ళారు. అయిదు కత్తి పోట్లు ఉన్నాయి. ఆమెపరిస్థితి ప్రమాదకరంగాలేదని సచివాలయం అధికారులు పేర్కొంటున్నారు.

దేశ ప్రగతికి సహకార ఉద్యమం ప్రధానం

మంత్రి విజయభాస్కరరెడ్డి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 13: దేశం ముందుకు పోవాలంటే సహకార ఉద్యమంలేనిదే దానికి ఉజ్వలమైన భవిష్యత్తు ఉన్నదని, ఈఉద్యమంలో చేసిన స్వార్థపరులను లోపాలకు కారకులనుగాన వారిని లోనగించివేసి సహకారణం సృష్టిస్తే ప్రజాస్వామ్యసామ్యవాదానికి గట్టిపునాదులు పడగలవని సహకార మంత్రి శ్రీ కె.విజయ భాస్కరరెడ్డి ఇవ్వాల సహకార కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కోపరేటర్ అనే సహకార మాసపత్రికనవిష్కరణ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ పత్రికను ఆవిష్కరిస్తూ చదువుకున్నవారు ఉన్నచోటనే సహకార ఉద్యమం దెబ్బతిందని చదువు వేరు, జ్ఞానంవేరు అని తెలుసుకోవాలని ఆంధ్రప్రదేశ్‌లో సహకార ఉద్యమంలేకుండేదానికి కారణాలు వివరించి ఆత్మ సంశోధన చేసుకొని ఉద్యమం పరిపూర్ణమైన ప్రజా ఉద్యమంగా పరిణమిల్లేటట్లు చూడాలని కోరారు.

సహకార మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి ఆంధ్రలో ఈ ఉద్యమం దిగజారి పోవడానికి కారణాలు వివరించి ప్రజలు సహకారం లేకుండా అంతా కలసి పనిచేయాలని విన్నవించారు.

సహకార సమితి అధ్యక్షులు శ్రీ జి.చంద్రశేఖరం స్వాగతం చెప్పారు. పత్రికా సంపాదకులు శ్రీ సి. ఎన్. చేతాయ్ సందేశాలు చదివారు. శ్రీ కె. ఎన్. సుబ్రహ్మణ్యం శ్రీ సి. డి. ప్రసాదరావు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రసంగించారు.

—:o:—

ఘెరావోల్లో పోలీసు జోక్యం అవసరం

పశ్చిమబెంగాల్ కాంగ్రెసు నాయకుల ప్రకటన

కలకత్తా, మే 11: ఘెరావో సందర్భాలలో పోలీసులు జోక్యం చేసుకొనాలనీ, లాటీఛార్జీ వంటి చట్టవిరుద్ధమైన చర్యలపై చర్యలు తీసుకొనాలనీ బెంగాల్ శాసన సభలో కాంగ్రెసు నాయకుడు శ్రీ భగేంద్రనాథ్ దాస్ గుప్త, మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ ఒక ప్రకటనలో కోరారు.

పశ్చిమ బెంగాల్‌లో ఘెరావో ఉద్యమాల వలన తీవ్ర సంక్షోభం కలుగుతుంది. శాంతి భద్రతల విషయంలో తీవ్ర సమస్య ఉత్పన్నమైంది. దీనివిషయంలోచక్కపరిష్కారంకోసం ప్రభుత్వంతో కూడుకొన్న పారిశ్రామిక రంగం మరింత అధ్వాన్నమైపోతోంది. రాష్ట్రంలోని యితర రంగాలలో కూడ సంక్షోభం ఉత్పన్న మవుతుందని వారు పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, ప్రాథమిక హక్కులను రక్షించడంలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం విఫలమైందని వారు అన్నారు.

(యు. ఎన్. ఐ)

అణ్వస్త్రవ్యాప్తినిరోధక సంధికి ఆటంకం

నాటో, వార్సా కూటములలో ఆక్షేపణల వల్ల అమెరికా, రష్యా వైఖరిలో మార్పు

ఐక్యరాజ్యసమితి, మే 13:

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం ఒప్పందం విషయంలో అమెరికా సోవియట్ యూనియనులు అంతగా ఆసక్తి చూపుతున్నట్టు కనిపించటంలేదనీ, అలాంటి ఒప్పందం కుదిరే అవకాశాలు ఇప్పుడు దూరమయ్యాయనీ సమితిలోని అభివృద్ధి చెందుతున్న వర్గాల వారు నిన్న తెలియజేశారు

సమర్థిస్తున్న ఆక్షేపణలు తీసి వుంటకాని, వారంతా వంటి దేశాలు వ్యక్తం చేసిన దోషమును పురస్కరించుకునికాని ఈ రెండు అగ్రరాజ్యాలు ఇలాంటివై భంగిరూపాలు దించుకున్నజాడ కనిపించడంలేదు. నాటో, వార్సా కూటములలో ఎచ్చిన ఆక్షేపణలే ఇందుకు కారణమని తెలియచేస్తున్నది. ఈ ఆక్షేపణలలో కొన్ని అప్పుడే బాహాటంగా వ్యక్తం అయినాయి, మరికొన్ని ఇంకా వెల్లడికాలేదు.

నాటో కూటమిలో సభ్యత్వంకల ఇతర రాజ్యాలకు అవకాశం కల్పించాలంటూ అమెరికా చేసిన సూచనను ఫ్రాన్సు తిరస్కరించనున్నట్లు సోవియట్ యూనియన్ అమెరికాకు స్పష్టంచేసినట్లు తెలియచ్చింది.

థాంట్‌కు పియర్సన్ సమర్థన

ఒట్టావా, మే 13: ఉత్తర వియత్నాంలో ప్రస్తుతం కొనసాగుతున్న పోరాటం తృతీయ ప్రపంచ సంగ్రామానికి దారితీసే ప్రమాదం గలదన్న అభిప్రాయాన్ని ప్రధాని పీయర్సన్ కూడా వ్యక్తపరచారు. ఉ థాంట్ వెళ్ళబలిచిన అభిప్రాయమనే వెళ్ళబుచ్చారు.

పోరాటానికి స్వస్తి చెప్పడానికి కెనడా ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు.

మంత్రి ఇబ్రహీం అలీ అనారీ

డంగిల్‌లో సన్మానం

హైదరాబాద్‌నగర్, మే 11: వైద్యశాఖ మంత్రి శ్రీ మహమ్మద్ ఇబ్రహీంఅలీఅన్సారీని కొడంగల్ గ్రామం పంచాయితి ఈ 9వ తేదీన సన్మానించింది.

కొడంగల్ గ్రామ పంచాయితి సర్పంచి మంత్రికి సన్మాన పత్రం సమర్పించారు.

మంత్రి శ్రీ ఇబ్రహీం తమకు జరిగిన గౌరవానికి కృతజ్ఞత తెల్పుతూ, వ్యవసాయోత్పత్తి అధికం చేసేందుకు కష్టపడి పని చేయవలసిందిగా ప్రజలకు హితవు చెప్పారు.

—:o:—

డా॥ హుస్సేన్ వసతి భవనం

ఈ 15 న రాష్ట్రపతి భవనంలోకి మార్పు

న్యూఢిల్లీ, మే 13: డా. జాకీర్‌హుస్సేన్, తమనూతనమహనీయహుస్సైన రాష్ట్రపతిభవనంలోకి సోమవారమునాడు మారులారని తెలియవచ్చింది.

ప్రమాణస్వీకరణానంతరము నేడు రాష్ట్రపతి భవనంలో కొద్ది సేపు గడిపి, డా. హుస్సేన్ పువులానాబాద్ రోడ్డులోని తమప్రస్తుత వసతి భవనానికి తిరిగివచ్చారు.

"31 తుపాకులతో గౌరవాభివందనం" జరిగినమీద డా. జకీర్‌హుస్సేన్ రాష్ట్రప

వియత్నాం పోరు:

అమెరికాకు రష్యా తీవ్ర హెచ్చరిక

యుద్ధ విస్తరణకు ప్రతీకారం అదే దామాషాలో ఉండగలదన్ని బ్రెజ్నెవ్ ప్రకటన

మాస్కో, మే 12:

వియత్నాంలో 'దురాక్రమణ'ను ఖండిస్తూ, అమెరికా ఎంతగా యుద్ధాన్ని విస్తరింపజేస్తే రష్యా సమాధానం 'అదామాషాలోనే' వుండగలదని, సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ బ్రెజ్నెవ్ నేడు ప్రకటించారని టాస్ వార్తానంస్థ తెలియజేసింది.

బల్గేరియా, సోవియట్ రష్యా సహా 20 సంవత్సరాల పాటు పరస్పర సహకారానికి చేసుకున్న ఒప్పందానికి సంబంధించి ఏర్పాటైన ఉత్సవంలో ప్రసంగిస్తూ, అమెరికా సాగిస్తున్న యుద్ధ విస్తరణ విధానం, జోక్యం చేసుకోవటపు వారి విస్ఫోటనం, అనగా అమెరికా దాని అనుచర రాజ్యాల విస్ఫోటనం పెంచు తున్న పని అందరూ ఈ పాటికే స్పష్టంగా గుర్తించే వుం టారని ఆయన అన్నారు.

వియత్నాంలో శాంతి సాధనకు స్పష్టమైన ముమ్మరుకు మూటమైన మార్గం వున్నదని శ్రీ బ్రెజ్నెవ్ ప్రకటించారు. ప్రమాదకర మైన ఈ సంఘర్షణను రాజకీయమైన పరిష్కార సాధన పై ఉత్తర వియత్నాం, వియత్నాంగ్ చేసిన సుప్రసిద్ధ ప్రకటనలలో యిది వివరించ బడింది అయన పేర్కొన్నారు.

వియత్నాం సమ్రతుల పైభరిలో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామనీ, ఉత్తర వియత్నాం పై బాంబుల దాడులను, ఇతర దురాక్రమణ చర్యలను లేషరతుగా ఆపివేయాలన్న కోరికను తాము కృత నిశ్చయంతో బలపరుస్తున్నామనీ అయన తెలిపారు.

యుద్ధంలో మునిగి వున్న వియత్నాంకు విజయమైన స్నేహితుల సహాయం లభించక పోవటం ఎప్పటికీ జరుగదనీ దురాక్రమణ దారులు గుర్తించాలని అయన హెచ్చరించారు.



డాక్టర్ జకీర్ హుస్సేన్ మిషిగన్ విశ్వవిద్యాలయంలో ప్రసంగించనున్నారు

అమెరికా విమానాలపై చైనా నౌకా కాల్పులు

న్యూఢిల్లీ, మే 12: ఏప్రిల్ 25న తారీఖున హైనాంగ్ పోర్టుపై దాడి చేసిన అమెరికా విమానాలపై కమ్యూనిస్టు చైనా వరుకలు కాల్పులు జరిపాయని "అండ్రెవ్ మోర్" వాణిజ్య నౌక బ్రిటిష్ అధికారులు చెప్పినట్టు హాంకాంగ్ నుంచి వేడిక్కడకు వార్త చేరింది.

కమ్యూనిస్టు చైనాకు వెళ్ళ వలసి వున్న ఈ వాణిజ్య నౌకపై కూడా అమెరికన్ విమానాలు దాడి చేశాయని బ్రిటిష్ అధికారులు అంగీకరించారని, అయితే అది కేవలం ప్రమాద వశాత్తు జరిగి వుంటుందని వారు కొట్టి పారవేశారని ఆ వార్తలు తెలుపుతున్నవి.

ఈ సంఘటన పై హనోయ్, పెకింగు ఈ వరకే విరమణలు తెలపడం, బ్రిటిష్ కాలనీల నడుమ ప్రస్తావన రావడం జరిగింది. అయితే ఈ సంఘటనపై పూర్తి వాస్తవాలు తమకు అందలేదని చెబుతూ, బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ కార్టిన్ బ్రిడ్ ఈ విరమణను తోసివేశారు.

ఢిల్లీలో రాధాకృష్ణ చివరి రోజు కార్యక్రమం

న్యూఢిల్లీ, మే 12: రేపటితో పదవీ విరమణ చేయనున్న రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ చేసు రాష్ట్రపతి భవన్‌లో రోజు కంటె అనివార్యత కార్యక్రమాలతో నిమగ్నులైనారు. నేడు గవర్నర్లు, మంత్రులు, పార్లమెంటు సభ్యులు, రాయబారులు, రాజకీయ నాయకులు పెక్కు మంది ఆయనను కలుసుకున్నారు.

డాక్టర్ జకీర్‌హుస్సేన్, శ్రీ వి. వి. గిరి కూడా నేడు శ్రీ రాధాకృష్ణన్‌ను కలుసుకున్నారు.

బ్రిటిష్ హై కమిషనర్ శ్రీ డాన్ ఫ్రీమన్ కూడా డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలుసుకుని ఎలిజబెత్‌రాణి శుభాకాంక్షలను తెలుపుతూ పంపిన సందేశాన్ని అందజేశారు. సాయంకాలం రాష్ట్రపతి భవన్ లోని మొఘల్ గార్డెన్స్‌లో రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఏర్పాటు చేసిన తేనీటి విందుకు కూడా పెక్కు మంది పాల్గొనారు.

తరువాత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి డాక్టర్ రాధాకృష్ణన్‌కు విందు చేశారు. డాక్టర్ రాధాకృష్ణన్ రేపు ప్రత్యేక రైలులో న్యూఢిల్లీ నుంచి బయలుదేరి సోమవారం మద్రాసు చేరుకుంటారు.

మావోకు ప్రాణభీతి

రక్షణకోసం జెట్ ఫైటర్ల ఏర్పాటు

హాంగ్‌కాంగ్, మే 12: చైనా అధ్యక్షుడు మావో సేటుంగ్ చాలా భయపడుతున్నారు. తన రక్షణార్థం 12 జెట్ ఫైటర్ విమానాలను పెకింగ్‌లో శాశ్వతంగా ఉంచవలసిందిగా ఆదేశించారని హాంగ్‌కాంగ్ స్టార్ పేర్కొంటున్నది.

అకస్మాత్తుగా సంక్షోభం సంభవిస్తే రాజధాని ప్రదేశాలలో మావోకు ఆయన భార్యకు పెకింగ్‌లో ఉన్నత రాజకీయ సైనికాధికారులు ఉండడానికి వీలులేదు నిర్ణయం అయినదని.

పెకింగ్ సైనిక బిల్లాను కొత్త కమాండర్‌గా జనరల్ సుచెంగ్‌పినియాను నియమించారు. తన్‌సిన్ సైనిక బిల్లాలలో జనరల్ సెన్ షాన్—సెన్‌ను ప్రధాన అధికారిగా నియమించారు. మూడు రాష్ట్రాలలో పోరాటం సాగుతున్నదని వార్తకు పేర్కొన్నారు.

నాగవిద్రోహులచే ప్రయాణీకులలూటీ

ఇంఫాల్, మే 12: సుమారు 40 మంది వాగ వ్యక్తులు కైఫిల్లు, ఆటో మోటిక్ ఆయుధాలు ధరించి ఇక్కడకు 36 మైళ్ళ దూరంలో ఉన్న సుమారు పద్నా రెండు బస్సులలో ప్రయాణికులను దోపిడీ చేశారని చెప్పినట్టు అధికార పూర్వకంగా తెలియ వచ్చింది. ఈ సంఘటనలో ఇద్దరు గాయపడ్డారు.

ఇక్కడకు 21 మైళ్ళ దూరంలో ఉన్న విష్ణుపూర్ గ్రామస్థులు వేట ఉదయం తెల్లవారక ముందు లుపాకుల కాల్పుల చప్పుడు విందం, "పెంగో జాలువే" గ్రామం తగలబడడం చూడడం మరియు ఇక్కడకు పారిపోవడం వారు చూశారు.

అమెరికా విమానాలపై చైనా నౌకా కాల్పులు

న్యూఢిల్లీ, మే 12: ఏప్రిల్ 25న తారీఖున హైనాంగ్ పోర్టుపై దాడి చేసిన అమెరికా విమానాలపై కమ్యూనిస్టు చైనా వరుకలు కాల్పులు జరిపాయని "అండ్రెవ్ మోర్" వాణిజ్య నౌక బ్రిటిష్ అధికారులు చెప్పినట్టు హాంకాంగ్ నుంచి వేడిక్కడకు వార్త చేరింది.

కమ్యూనిస్టు చైనాకు వెళ్ళ వలసి వున్న ఈ వాణిజ్య నౌకపై కూడా అమెరికన్ విమానాలు దాడి చేశాయని బ్రిటిష్ అధికారులు అంగీకరించారని, అయితే అది కేవలం ప్రమాద వశాత్తు జరిగి వుంటుందని వారు కొట్టి పారవేశారని ఆ వార్తలు తెలుపుతున్నవి.

ఈ సంఘటన పై హనోయ్, పెకింగు ఈ వరకే విరమణలు తెలపడం, బ్రిటిష్‌కాలనీల నడుమ ప్రస్తావన రావడం జరిగింది. అయితే ఈ సంఘటనపై పూర్తి వాస్తవాలు తమకు అందలేదని చెబుతూ, బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ కార్టిన్ బ్రిడ్ ఈ విరమణను తోసివేశారు.

ఉత్తరవియత్నాంపై అమెరికా దాడి

నోబెల్ బేకర్ హెచ్చరిక

లండన్, మే 12: ఉత్తర వియత్నాంపై దాడిచేయడానికి అధ్యక్షులు జాన్సన్‌ను అమెరికా రక్షణ శాఖాధికారులు ఒత్తిడి చేసే ప్రమాదం ఎంతైనా కలదని, నోబెల్ శాంతి బహుమానం గ్రహీత శ్రీమతి నోయెల్ బెకర్ నేడు బ్రిటిష్ పార్లమెంటులో చెప్పారు.

సత్వర ఆర్థిక ప్రగతి ఆవశ్యకత

రాధాకృష్ణ ఉద్బోధ

న్యూఢిల్లీ, మే 13: "ఉదాసీనతకు, విరాళవాదానికి ఎంత మాత్రం తావు లేదు. సత్వర ఆర్థిక ప్రగతి సాధింపబడి మన మహాజాతికి, సామాన్య ప్రజానీకానికి ఉత్తమ జీవన విధానం సమకూర్చ గలదని ఆశిస్తున్నాను." అని రాధాకృష్ణన్ రాష్ట్రపతి పదవి విరమణ సందర్భంగా విన్న రాత్రి ఆకాశవాణి ద్వారా ఇచ్చిన సందేశంలో పేర్కొన్నారు.

గత అయిదు సంవత్సరాలలోను మనము ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నాము. రెండు సార్లు మన సరిహద్దులను దురాక్రమణ దారులతో పోరాడాము. దేశంలో ఆర్థిక సంక్షోభం, రాజకీయపు ఇబ్బందులను ఎదుర్కొన్నాము. 1962 లోను, 1965 లోను ప్రదర్శితమైన దేశ సమైక్యత, యుద్ధ కాలంలోనే కాంతి కాలంలో పరిరక్షింపబడ దని ఆందోళన చెందవలసిన అవసరం కన్పించలేదు. ప్రాంతీయ అసమానతలు; ఆర్థిక అసమానతలు, సాంఘిక అసమానతలు తొలగించినప్పుడే గట్టి పునాదులపై అటువంటి సమైక్యత నిర్మించుకొనగలం.

మొట్టమొదటి సార్వత్రిక ఎన్నికలు మనకు సమైక్యతా గుణపాఠం నేర్పాయంటే, అది మన ప్రజలకు సమస్యలలో దారిద్ర్యం, అసమానత అను పత్యరంగా పరిష్కరించనప్పటి వ్యవసాయోత్పత్తి పెంపుదలకు ప్రారంభించిన కొత్త వ్యూహానికు మధ్యలోనే కొన్ని చర్యలు వ్యవసాయ ప్రగతికి ఎరువులు, క్రిమి సంహారక అవుషధాల కొరత అవరోధం కాకుండా దేశంలో వాటి ఉత్పత్తిని విస్తరించాలి. రైతులకు సాధ్యపడే అయిన విధంగా ధరల విధానాన్ని రూపొందించాలి. గత రెండు మూడు సంవత్సరాలలోను ఆర్థిక ప్రగతి కుంటుపడిందంటే దానికి కారణం వ్యవసాయ రంగమే ఆశించిన ఉత్పత్తి కొరతవల్ల, ధరల పెరుగుదల వల్ల సాంఘిక, రాజకీయ ఉద్రిక్తతలు పెరిగినవి. మనది ప్రజాస్వామ్య బద్ధమైన రాజ్యాంగము ఇంత వరకు దానిని విజయవంతంగా నిర్వహించాము.

ప్రజాస్వామ్య ప్రభుత్వం ప్రభావ ప్రయోజనం మీదనే పాశ్చాత్యులనంతటి ఎక్కువ మంది పౌరులకు సమాయ వడడం, వారి జీవన స్థితిగతులను మెరుగుపరచడం, వారి వ్యక్తిత్వపు పరిరక్షించడం, వారి సాంస్కృతిక వికాసానికు తగు అవకాశాలు కల్పించడం. అలాగ బలాన్ని ఉపయోగ చేయరాదు. నిరుద్యోగం పెరుగుకొద్దీ, నైతిక ప్రమాణాలు తగ్గుతాయి. నిరుద్యోగం పెరుగడమే సాంఘిక వ్యవస్థకు పెద్ద ముప్పుకుదార్లు, నిరుద్యోగులే విప్లవాలకు రాచకులు.

చైనా, పాకిస్తాన్‌లతోనున్న సమస్యలు ఇంకా పరిష్కరించుకొన వలసి ఉన్నది. అయితే మన ప్రజలు శాంతియుత పథంలో ఆర్థిక, సాంఘిక ప్రగతిని సాధించడానికి వీలుగా ఈరెండు పొరుగు దేశాలతో గౌరవ ప్రదమైన ఒప్పందం కుదుర్చుకోవడం మానవాళికి అతీతం కాదు. మానవుడినుంచే మానవాళికి ప్రమాదాలు ఏర్పడుతూ ఉంటాయి. దవుర్జన్యం, విద్వేషాలు, ప్రేమ, న్యాయంకంటె బలంగా ఉంటే భవిష్యత్తులో మనుషు ఏర్పడుతుంది.

సక్రమ పథంలో ఆలోచించే వారు ఏ దేశానికి చెందిన వారైనా ఒకరి కొకరు గౌరవించుకొని, సహకారం, అవగాహన వాతావరణంలో బతికేట్లు ఒకరు వ్యవహరించాలి. మానవ వ్యాదయాలలోని మంచి రోజురోజుకూ వికసించి, మనలను సమైక్యపరచే అంశాలను సాధించేటట్టు చూడాలి.

ప్రతిపక్షాలతో అఖిలభారత పార్టీ

కాంగ్రెసేతర ముఖ్య మంత్రులసమావేశం పరిశీలన

పాట్నా, మే 12: మే 14వ తేదీ శుక్రవారం ప్రారంభం కానున్న కాంగ్రెసేతర ముఖ్యమంత్రుల సమావేశాలలో, అఖిల భారత పార్టీ నిర్మాణానికి గల అవకాశాలు చర్చింపబడతాయి.

ఈ సమావేశాలకు బీహార్ ముఖ్యమంత్రి, అక్రాంతిదళ్ అధ్యక్షులు అయిన శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా నిర్వాహకులు చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాలలో వివిధ పేర్లతో పనిచేస్తున్న కాంగ్రెసేతర సంస్థల అధ్యక్షులు, కార్యదర్శులు కూడా ఈ సమావేశాలకు హాజరవుతారు.

అఖిల భారత పార్టీ స్వరూప, స్వభావాలు, కార్యక్రమాలు తదితర అంశాలు చర్చకు వస్తాయి.

రాజకీయ పక్షాల ప్రవర్తనా నియమావళి

సమైక్యతా మహాసభ సిఫార్సులకు ఏ పార్టీ అభ్యంతరం తెలపని పరిస్థితి

న్యూఢిల్లీ, మే 12

రాజకీయపక్షాల ప్రవర్తనా నిబంధనలపై అయిదు సంవత్సరాల క్రిందట జాతీయ సమైకత మహాసభ చేసిన సిఫార్సులకు కాంగ్రెసుతో సహా ఏ రాజకీయపక్షమూ యింతవరకు ఆమోదాన్ని తెలపలేదు.

పార్లమెంటులో ప్రాతినిధ్యం వున్న అన్ని రాజకీయ పక్షాలకూ దేశీయాంగ మంత్రి ఈ సిఫార్సులను పంపించారు. ఆమోదానికి మాత్రమే యింత వరకూ వారి నుంచి ఎట్టి వర్తమానమూ అందలేదు.

రాజకీయ పక్షాల ప్రవర్తనా నిబంధన పరిగా జాతీయ సమైక్యతా సంఘం ఈ క్రింది సిఫార్సులు చేసింది.

(1) వివిధ కులాలు, వర్గాల మధ్య మత విషయకంగా గాని, భాషా విషయకంగా గాని ప్రస్తుతం ఉన్న విభేదాలను తీవ్రతరం చేసే ఎట్టి కార్యకలాపాలోల్లోనూ ఏ రాజకీయపక్షమూ పాల్గొనకూడదు. పరస్పర ద్వేషం, ఉద్రిక్తత ఉత్పన్నం చేయకూడదు.

(2) ప్రతి రాజకీయ పక్షమూ, ఎందుకోసం ఎలాంటి ఆందోళన ప్రారంభించినా, హింసా చర్యలకు ప్రోత్సాహం కలుగకుండా హింసా చర్యలు జరగకుండా జాగ్రత్త వహించాలి. ఒక వేళ ఎంతగా ప్రయత్నించినా హింసాయుత చర్యలు ప్రజలలోకి తే వాటిని వెంటనే ఖండించాలి.

(3) మత, కుల, ప్రాంతీయ భాషా విషయకమైన ఫిర్యాదుల పరిష్కారం కోరుతూ చేసే ఆందోళనలు ప్రజలలోని వివిధ వర్గాల మధ్య విద్వేషాన్ని, ఉద్రిక్తతను పెంచే అవకాశం ఉన్నందున, సర్దుబాట్లుకు, మధ్యవర్తిత్వానికి గల అన్ని అవకాశాలు పూర్తి కాకుండానే అలాంటి ఆందోళనలకు రాజకీయ పక్షాలు ఒడిగట్టరాదు.

(4) ఇతర రాజకీయ పక్షాలు ఏర్పాటు చేసిన సభలు, పూరేగింపులు మొదలైన వాటిని విఘ్నం చేయుటానికి, అశ్యంత రాలు కల్పించడానికి రాజకీయ పక్షాలు ప్రయత్నించకూడదు.

నామరూప్ బరౌని ఎరువుల ఫ్యాక్టరీలు

ఇటలీసంస్థ ఋణానికై సంప్రతింపులు

న్యూఢిల్లీ, మే 12: నామరూప్ (అస్సాం) బరవుని(బీహార్)లలో ప్రభుత్వరంగంలో నిర్మించే రెండు ఎరువుల కర్మాగారాలకు యంత్రాల దిగుమతి కై 30 కోట్లరూపాయలు ఋణం పొందేవిషయమై ఇటాలియన్ సంస్థ మాంటి కాటిని, భారత ప్రభుత్వం మధ్య సంప్రతింపులు జరుగుతున్నవి.

భారత ప్రభుత్వం ఈ రెండు కర్మాగారాలకు యంత్రాల దిగుమతి కోసం ప్రాథమికంగా యీ సంస్థ నిర్వహించగోరిన చోటు కేవలం అభ్యంతరం లేదని ఇటాలియన్ అధికారులు చెప్పినట్టు తెలుస్తున్నది. అయితే భారత ప్రభుత్వం తాను ఆవిధంగా చేయబోదని పేర్కొంటూ, ఈ రెండు కర్మాగారాలకు అవసరపు ఋణాన్ని కోరింది.

ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు శ్రీ జార్జి వుడ్ ఇటీవల ఢిల్లీ వచ్చినప్పుడు ఇటలీ ఋణం కోసం తన పలుకుబడి ఉపయోగించ వలసిందిగా అయనను శ్రీ లలోక్ మెహతా కోరినట్టు తెలుస్తున్నది.

కాంగ్రెసువారి అనుచిత వర్తన

లిమాయే ఆరోపణ

తిరువాంధ్రం, మే 10: సభాపతి, ఉపసభాపతి రాష్ట్రపతి ఎన్నికల సందర్భంలో ప్రతిపక్షాలలో చీలికలు తేవడానికి కేంద్రంలోని కాంగ్రెసు నాయకులు యత్నిస్తున్నారని లోకసభ సంయుక్త సోషలిస్టు పార్టీ పక్షనాయకుడు శ్రీ మధు లిమాయే విన్న అరోపించారు.

కొంతమంది ప్రతిపక్షాలవారు కాంగ్రెసుకు వోటు వేయకపోతే డాక్టర్ జాకీర్ హుస్సేన్‌కు లంచమెబారిటీ లభించేది కాదన్నారు.

ఎస్.ఎస్.పి. వారి శిబిరానికి శ్రీ లిమాయే ప్రారంభోత్సవం చేశారు.

కృష్ణలంకలో అగ్నిమాపక దళ కార్యాలయం

విజయవాడ, మే 11 -విజయవాడలో మరో అగ్నిమాపక దళ కార్యాలయం ఏర్పాటయింది. కృష్ణలంకలో ఏర్పాటు చేయబడ్డ ఈ కార్యాలయానికి డివిజనల్ ఫైర్ అధికారి శ్రీ యస్. కె. యస్. ప్రసాదరావు ప్రారంభోత్సవం చేశారు.

వ్యవసాయం బుణపత్రాల పద్ధతి

ప్రభుత్వం ఆమోదం

హైదరాబాద్, మే 12: వ్యవసాయదారులకు ఋణ పత్రాలు యివ్వాలని రహస్యపరెడ్డి సంఘం చేసిన సూచనను మాత్ర ప్రాయంగా రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదించిందని తెలుస్తున్నది.

వ్యవసాయ పనులకు అప్పుగా ఎరువులు డబ్బు తీసుకొందుకు వీలుగా వ్యవసాయ ఋణపత్రాల పద్ధతి ప్రవేశ పెట్టాలని యీ సంఘం సిఫార్సు చేసింది.

ప్రయోగాత్మకంగా యీ పద్ధతిని జిల్లాకు కొన్నిచోటాలకాలో ప్రవేశ పెట్టాలని కూడా తలపెట్టినట్లు తెలుస్తున్నది.

అయితే యీ పద్ధతి ప్రవేశ పెట్టేముందు కొన్ని చట్టపర మైన చర్యలు గైకొనాలని ప్రభుత్వం భావిస్తున్నది. తన ఆస్తులను అమ్మేటప్పుడుగాని, తాకట్టు పెట్టేటప్పుడుగాని ఋణ గ్రస్తుల కంటే వ్యవసాయదారులు ఆ విషయాన్ని నమోదు చేయవలసి వుంటుంది.

బొంబాయి, మే 12: బొంబాయికి 250 మైళ్ళ దూరంలో వున్న తాడ్‌హీక్ వద్ద నిన్న రాత్రి 8—20 గంటలకు ఒక మోదిరి భూకంపం సంభవించింది.

ఆహారధాన్యాల సబ్సిడీ

తగ్గించరాదని కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, మే 12: ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసే ఆహార ధాన్యాలకు ప్రస్తుతం వున్న సబ్సిడీని తగ్గించరాదని, కేంద్రం నిర్ణయించిందని అధికార వర్గాలు వారు చెప్పారు.

ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ లేవనెత్తిన ఈ సమస్య పై యిటీవల వారాల్లో జరిపిన ఉన్నత స్థాయి సమావేశాల్లో చర్చింపబడింది.

ప్రస్తుతం వున్న కొరత పరిస్థితులు, ద్రవ్యోల్బణ ఒత్తిడులు దృష్ట్యా ఈ నిర్ణయం జరిగినట్లు తెలుస్తున్నది. కనుక వచ్చే వంటల కాలం తర్వాత ప్రభుత్వం ఈ విషయాన్ని తిరిగి పరిశీలించ వచ్చు.

దిగుమతి చేసుకున్న గోధుమలు, బియ్యం, పప్పుధాన్యాలను, దేశీయోత్పత్తిని చౌక ధరల దుకాణాల ద్వారా అభిప్ర జేస్తున్న దేశీయంగా సేకరించిన బియ్యానికి కేంద్రం సబ్సిడీ యిస్తున్నది.

ప్రధానితో కామరాజ్ చర్చలు

న్యూఢిల్లీ, మే 12: కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేటి సాయంత్రం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నారు.

కాంగ్రెస్ కార్యవర్గం ఆర్థిక విధానంపై ఆమోదించిన తీర్మానంపై తీసుకొన వలసిన చర్యను గురించి వారు చర్చించినట్టు తెలుస్తున్నది.

పీర్జాదా మాస్కోయాత్ర

భారత్ రష్యా మైత్రికి చెరు చేయదని వివరణ

న్యూఢిల్లీ, మే 12: సోవియట్ యూనియన్‌కు పాకిస్తాన్‌కు మధ్య ఉత్పన్నమైన రాజకీయ సంబంధాలు భారత్ సోవియట్ సంబంధాలకు విఘాతం కలుగజేయబోవని అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

పాక్ విదేశాంగమంత్రి శ్రీ పీర్జాదా మాస్కో యాత్రపై ప్రశ్నలకు సమాధానమిస్తూ పరస్పర అవగాహన, సహకార స్నేహపూర్వక ప్రతిపదికగా ఏర్పడిన భారత్ సోవియట్ సంబంధాలను అయన యాత్ర ప్రభావితం చేయజాలదని అయన అన్నారు. కశ్మీరంపున్న స్నేహపూర్వక సంబంధాలను కాపాడుకొనడానికి, పటిష్టం చేయడానికి ఉభయులు చేతనైనదంతా చేయగలమని అయన వివరించారు.

తాష్కెంట్ ప్రకటనను భారత్ ఉల్లంఘించినదని పీర్జాదా ఫిర్యాదుచేసినట్లు మాస్కో నుంచి వార్తలువచ్చాయి. అయితే తత్ప్రవర్తాన్ని సోవియట్ యూనియన్ అపహాస పడడం అభిజ్ఞ వర్గాలు వారు చెప్పారు.

పాకిస్తాన్ వైఖరి వ్యతిరేకంగావున్నా, తాష్కెంట్ ప్రకటనను అమలు చేయడానికి తాను చేస్తున్న కృషి భారత్ సోవియట్ యూనియన్‌కు తెలియ జేస్తూనే వుంది.

సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ అంద్రి గ్రోమికో, ప్రధాని అలెక్సీకోసిగిన్‌లతో సంభాషణలు ముగించుకుని పాక్ విదేశాంగమంత్రి శ్రీ పీర్జాదా నేడు మాస్కోనుంచి స్వదేశానికి బయలుదేరి వెళ్ళారు.

క్రెమ్లిన్ నాయకులతో అయన జరిపిన చర్చలను గురించి పాక్ వర్గాలు నోరు మెదపడంలేదు. అయన స్వదేశం చేరుకున్న తర్వాత సంయుక్త ప్రకటన వెలువడ వచ్చునని భావించ బడుతున్నది.

ఆరిక శాఖలో వ్యయ కర్తనం

కార్యదర్శుల సంఖ్య మూడింటికి తగ్గింపు

న్యూఢిల్లీ, మే 12—పొదుపు చర్యగా ఆర్థిక శాఖలోని కార్యదర్శుల సంఖ్యను నాలుగు నుంచి మూడుకు తగ్గించారు.

రెవిన్యూ, ఇన్సూరెన్సు వ్యవహారాలను చూస్తున్న శ్రీ ఆర్. పి. దత్‌ను పౌర విమాన యానశాఖకు మార్చారు. అయన చూస్తున్న కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు కార్యదర్శులు చూస్తారు. శ్రీ జగన్నాథన్, శ్రీ పి. గోవిందమీనన్, శ్రీ టి. పి. సింగ్‌లు కార్యదర్శులు.

* * ఆకాశవాణి * *

[తెలుగులో వార్తలు : ఉ॥ 7 : మ॥ 1.50 సా॥7 : ఆంగ్లంలో వార్తలు : ఉ॥9 మ॥ 1.30 : సా॥ 6 : రా॥ 8]

సోమవారం, మే 15

హైదరాబాద్ ఎ

(405.4 మీ)

ఉ : 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి సుధ 6.50 గోష్ఠి 7.15 యోగిక 7.30 సంస్కృత పాఠం 7.45 శాస్త్రీయ సంగీతం 8.30 కె. ఎస్. ఆర్. బాలకృష్ణశాస్త్రి

మ : 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 కె. ఎస్. ఆర్. బాలకృష్ణశాస్త్రి 1.40 తుంగ 2.00 యోగిక.

సా : 1.30 స్థానిక ప్రకటనలు 5.35 ఆర్ బాలసుబ్రహ్మణ్యదేవి 5.50 పద్య పఠనం 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 వాణిజ్య ప్రకటనలు 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 ఆత్మకథ 7.30 చికాగ తరంగిణి: గోష్ఠి 7.45 చిత్రసీమ 8.00 విశ్వవిద్యాలయాలకు 8.40 చిత్రసీమ 9.30 జానపదగేయాలు 9.45 రమణం. 10.00 త్యాగరాజ జన్మదినోత్సవము 10.40 జనగణమన.

హైదరాబాద్ బి

(కడప : 333.3 మీ)
(విశాఖపట్నం:322.6 మీ)
సా : 5.30 నుండి రా : 10.40 వరకు

(283 మీ)

మ : 2.00 సిద్ధారం జాదవ్ 2.20 సుమధుర సంగీత 2.30 బచ్చోం కే లియే

సా : 8.30 శ్రోతల కోరిన పాటలు 9.00 ఫదూల్ 10.00 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ)

ఉ : 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి సుధ 7.15 హైదరాబాద్ వారి 7.30 సంస్కృతపాఠము 7.45 సంగీత శిక్షణ 8.30 హైదరాబాద్ వారి.

మ : 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 చిత్ర తరంగిణి.

సా : 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలిత సంగీతం 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 వాద్యబృందము 6.30 వంటసీమలు 7.15 గాంధిజీ ఆత్మకథ పఠనము 7.45 లలిత సంగీతం 8.00 విశ్వవిద్యాలయాలకు 8.45 గానసుధ 9.30 జానపద గేయాలు 9.45 భక్తి రంజని 10.35 జనగణమన

మద్రాసు—ఎ

(416.7 మీ)

ఉ : 6.00 వందేమాతరం 6.45 సంగీతామృతం 7.30 త్యాగరాజ చరిత్రం 8.45 చిత్రగానం 9.15 నాటిక 9.45 టి. వి. రత్నం 10.00 శాంతా సుబ్రహ్మణ్యం 10.30 సంధ్యా గీతం.

మ : 12.30 ఎం. ఇ. సుబ్రహ్మణ్యం 1.00 శ్రీలంకు 1.30 వాద్యగోష్ఠి 1.40 చిత్రగానం.

సా : 5.30 సంగీత మంజరి 6.15 చిత్రగానం 6.45 శాంతా సుబ్రహ్మణ్యం 8.00 శ్రోతల కోరిన పాటలు 8.30 ఆడియో పెట్టి 9.30 కె. సోమసుందరం 11.30 యూలై 12.00 జనగణమన.

మద్రాసు—బి

(211.3 మీ)

ఉ : 6.00 ఎవరికి 6.45 ఎవరికి 7.15 ఇస్కైర్కోలం 7.30 ఎవరికి.

మ : 11.55 ఎవరికి.

సా : 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎవరికి 6.20 వాణిజ్య వార్తలు 6.45 ఎవరికి 7.15 చిత్రగానం 7.30 గమకాలిక 8.15 యోగిక్ యుగళం 8.45 వీణ గోటువాద్యం 9.30 "టెల్రిగ్రాం" 9.45 రమణం 10.00 భక్తి రంజని 10.35 జనగణమన.

కావలెను

కొరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్

వారి విశాఖపట్నం ఫ్యాక్టరీలో

పనిచేయుటకు వాచ్‌మన్ కావలెను

ఎలుగుమ్మడుగులు కనీసము 10 సంవత్సరములు సైనిక శాఖలో గాని లేక ఏదైన పారిశ్రామిక రక్షణశాఖలోగాని పనిచేసి యుండవలెను. ఇంగ్లీషు చదువను, మాట్లాడను, వ్రాయను వచ్చియుండుట ముఖ్యము. హెవీవారు డ్రైవింగ్ తెలిసియుండి పనిచేయుచుండవలెను. అగ్నిమాపక చర్యలందు అనుభవముండవలెను. వయస్సు సుమారు 35 సంవత్సరముల లోపు యుండవలెను. విశాఖపట్నం వాస్తవ్యులకు ప్రాముఖ్యత (ప్రిఫరెన్స్) యివ్వబడును. విద్యుదీత అప్లికేషన్ ఫారము కొరకు తమ చిరునామా కలిగిన కవరు 15 న.పై. స్టాంపు అంటించి తమ సరళాక్షరి. దంపరచి ఈ క్రింది చిరునామాకు మే నెల 25 తేదీలోగా పంపవలెను.

The Employee Relation Manager,
Coromandel Fertilisers Limited,
Post Box No. 38;
VISHAKHAPATNAM—1 (A. P.)

ఇదివరలో అప్లికేషన్ పెట్టినవారు మరల అప్లికేషన్ పెట్టనవసరము లేదు.



వేనవి సుఖంగా గడపడానికి గణేశ్ ఫిలైట్ వంకా కొనండి

గణేశ్ ఫిలైట్ వంకాలు ఒక యూనిట్ విద్యుచ్ఛక్తికి చాలా ఎక్కువ గాలిస్తాయి. డబుల్ బాల్‌బేరింగ్‌తో వున్నందువ యీ వంకాలు నిశ్శబ్దంగా పనిచేస్తాయి, దృఢమైన నిర్మాణం, అందమైన డిజైన్, మన్నత్వము. చక్కని అవరణ యిందులో పనుస్వయమై వున్నవి. ఏమాత్రం తప్పులేకుండా పనిచేసేటు నిర్మింపబడిన ప్రతి గణేశ్ ఫిలైట్ వంకా వదకొండు నిర్దిష్ట దశలలో అత్యుత్తమైన పరీక్షలకు గురిచేయబడును. ప్రతి గణేశ్ ఫిలైట్ వంకాకు నిర్మాణతోపాటు రెండు సంవత్సరాల నిర్వహణకు. టి. టి. ఎస్. & టి. రేటు కంట్రాక్టు గలదు.

గణేశ్ ఫిలైట్ వంకాలు

టి ఎస్ ఎడు రయూలు

శ్రేష్ఠమైన పనితనమునకు సాటిలేనిది

ది గణేశ్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్ (ఎలెక్ట్రికల్ డివిజన్), 64-65, రజిట్‌గర్ రోడ్, న్యూఢిల్లీ-15.

పిల్లు డిపో : ది గణేశ్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్, సాయి రంగం రోడ్, విజయవాడ-1.

గమనిక: ఫిలైట్ వంకాలు ఇండియాలో 5000 పిల్లు పైగా అమ్ముడయ్యాయి.

గంటల పంచాంగం

శ్రీ వ్యయనామ సం. వైశాఖ శు. పంచమి : 1967 సం. మే 14 ఆదివారం ఆది. సంవత్సరం రా. 1.9, ఆర్ద్రా : ఉ.6.50, పర్యంతం : సా. 7.6 మొదలు 8.4 వరకు.

1967 వ సం. మే 15 సోమవారం : సోమ. పుష్యమి : రా. 12.25, పునర్వసు : ఉ. 7.23 పర్యంతం: వ. 3.23 మొదలు 4.59 వరకు

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర రుప్రియమ: తమ వవలంబువకగు దా
వొరులకు నవి సేయకునిటి
పరాయణము పరమ: ధర్మ పథములకెల్లన్
(మహాభారతము)

శ్రీ వ్యయనామ సం. వైశాఖ శు. పంచమి :
ఆ ది వా రం

కాంగ్రెస్ పునరుద్ధరణ

నాల్గవ జనరల్ ఎన్నికలలో తిన్న దెబ్బతో కాంగ్రెసు పార్టికి జ్ఞానోదయం అయిందని ఎవ్వరన్నా భావిస్తే అది ఇప్పుడు కాంగ్రెసు కార్యవర్గం జరిపిన చర్చలు, చేసిన నిర్ణయాలతో పటాపంచలై పోతున్నది. కాంగ్రెసుకు పట్టిన వ్యాధి ఏమిటి అన్న విచారణ జరవడానికి బదులు, నాయకులైన వారు ఆత్మ విమర్శ చేసుకుని సరిఅయిన నిర్ణయాలు జరిగేట్లు చూడడానికి బదులు, తిరిగి ఈ 20 సంవత్సరాలు జరిగి, వృథా అయిపోయిన ఆలోచనలే చేసి, వృథా అయిపోయిన నిర్ణయాలనే చేసి, కాంగ్రెసును ఉద్ధరించడానికి పూనిక వహించబోతున్నారు. కాంగ్రెసు ప్రభుత్వాలు చేసిన తప్పులవల్ల జరిగిన ఎన్నికలలో కాంగ్రెసు దెబ్బ తిన్నదా. లేక నాయకత్వం సరిఅయినది. సరియైనదైన చిత్తస్థితి కల్గింది కానందువల్ల దెబ్బతిన్నదా అన్న ఆలోచనలు కార్యవర్గం సమావేశంలో జరగవలసిన తీరులో జరిగినట్లుతోచదు. కాంగ్రెసు పార్టీలో అధికారంలో ఉన్నవారికి లేని వారికి, తిరిగి అధికారంలో ఉన్నవారికి మధ్య తగాదాలు, వివాదాలు ఈ దెబ్బకు ఎంతవరకు కారణమైనదికూడా ఇప్పటివరా నుర్శించబడినట్లు తోచదు.

అసలు కాంగ్రెసు సంస్థకు, కాంగ్రెసుపార్టీ ప్రభుత్వాలకు ఉండవలసిన సంబంధాలు ఎటువంటివి ఉండాలి? పూర్వం ఈ సమస్య దచ్చినప్పుడు నడిచిన చరిత్ర ఎటువంటిది - మొదలైన విషయాలుగానీ ఇప్పటి ప్రసక్తి కాలేదు. అసలు కాంగ్రెసుసంస్థ కొంతికాలంగా పనిచేయకూ ఉన్నదా, అసలు ఆ సంస్థ అన్నది నేనూ ఉన్నానని ఎవ్వడోతలఎత్తితప్ప జనంలో ఆ సంస్థకు స్థితి ఉన్నదా అన్న విషయం కూడా ఏరామర్శితం అయినట్లు తోచడం లేదు. అందువల్ల కార్యవర్గం చేసిన తీర్మానాలలో అసలుకు ఆ భాషను పట్టుకు వేళాడటం జరుగుతూ ఉన్న ధోరణి అతి స్పష్టంగా విశదం అవుతూ ఉన్నది

కాంగ్రెసుసంస్థ అన్నది పని చేయ డం మానేసి చాలాకాలం అయిపోయింది. ప్రతి ఒక్కటికీ అధికారం మీద వ్యామోహం, ఆ అధికారంలో నిలబడ ఉండటమూ అన్నది ప్రధానమైనట్లు ఆంధ్రకాంగ్రెసు ప్రధానం కాలేదు. ఇదంతా ఎవరికోసం ఏమి చేయబడుతున్నదో కాంగ్రెసు వారు నిష్ప్రయోజకులుగా ఉన్నట్లుతో స్వంత ఇంతవరకు ఏమి లోపాలు జరిగినా అవి అన్నీ కాంగ్రెసు ప్రభుత్వాలవల్ల జరిగాయి అని, కాంగ్రెసు సంస్థకు వానితో సంబంధం లేదన్న ధోరణి విద్యమానం చేయబడుతున్నది కాంగ్రెసు చేసిన వాగ్దానాలను సరిగ్గా పాలించక పోవడంవలన, కాంగ్రెసు విధానాలను, కార్యక్రమాలను అ కాంగ్రెసుకు సంబంధించిన ప్రభుత్వాలు సరిగ్గా అమలు జరపనందువలన కాంగ్రెసు దెబ్బతిని పోయిందని సంస్థను నడిపిన నాయకులు చేతులు కడుక్కుంటున్నారు. అంతేగాని, ఎప్పుడుగాని ఇప్పటి అత్త పరికీ చేసుకొని చేసిన తప్పులను ఒప్పుకొని ముందు కార్యక్రమాలను నిర్ణయించుకుందామన్న ధైర్యాన్ని ప్రదర్శించలేక పోతున్నారు.

కాంగ్రెసు పార్టీ నాయకత్వంలో దేశాన్ని ఆకర్షించగల శక్తి ఉడిగిపోయింది ఈ నాయకత్వంలో అంతకంటే మహాప్రధానమైనట్లు పార్టీ, పార్టీ శ్రేయస్సు ప్రధానం కాలేదు శీలము. నిజాయితీ కొరవడిపోయినాయి ఆడంబరం అధికం అయిపోయింది. ఒకరికి ఒకరు గోతులు తీసుకోవడం పద్ధతి అయిపోయింది. మొన్నటి జనరల్ ఎన్నికలలో జరిగిన సంగతులే ఇందుకు సాక్ష్యం ఆ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ పైకి ఒక్కటిగా ఉంటూ లోపల రెండుగా చీలి తన్నుతానే సంహరించుకున్నది. ఇది అంతా కాంగ్రెసు. కాంగ్రెసు కార్యక్రమాలను. విధానాలను సరిగ్గా అమలుజరపక పోయినందువల్ల జరిగినదని అంటామా? ఈ అంతఃకలహాలకు, ఆ విధానాలకు ఏ మన్నా సంబంధం ఉన్నదనగలమా?

అందువల్ల కాంగ్రెసు కార్యవర్గం తీర్మానాలు, ఆదేశాలు అవాస్తవికమైనవి కాంగ్రెసును ఉద్ధరించేందుకు సమర్థమైనవి కాలేకపోతున్నాయి ఏ కార్యక్రమంలోనైనా జనానికి లాభాన్ని చేకూర్చేది అయి ఉండాలి సిద్ధాంతం ఏది అన్నది ఇక్కడ సమస్యకాదు అవడీ కాంగ్రెసు నాటినుంచీ సోషలిజమ్‌ను అనేక అవతారాలు ఎత్తించి, కాంగ్రెసు సాధించదగిందేమిటి? సాధించ లేకపోతే ఎందుకు సాధించ లేక పోయింది ? ఈ విషయాలను కాంగ్రెసు కార్యవర్గం ఆలోచించుకొన్నట్లు ఎచ్చటా కనిపించదు. ఏ విధానం అయినా, దేశంలో తాత్కాలికంగా ప్రవర్తిల్లుతూఉన్న పరిస్థితి, స్థోమతు ఆధారంగా రూపొందనలసి ఉంటుంది. పురస్సిద్ధాంతాలు పెట్టుకొని వవహరిస్తే వ్యవహారం ఇంటికే చెడ్డరేవడి క్రింద తయారవుతుంది మన దేశంలో ఇంతవరకు జరుగుతూవస్తున్నది ఇదే ఇప్పుడు నూడా కాంగ్రెసు వారు ఆ ఎద్దతిని నిడనాడి, వాస్తవ దృష్టితో వ్యవహరించగలవదతకిరా లేకపోవడం అపార్టీ నాయకత్వంయొక్క బుద్ధి వైపరీత్యాన్ని మాత్రమే ప్రదర్శిస్తున్నది.

కాంగ్రెసు సజంగా బాగుపడాలంటే ఆ పార్టీ నాయకత్వంలో మార్పురావాలి. కొత్త నాయకత్వంలో మార్పురావాలి. కొత్త పరిస్థితులలో, కొత్త జనాన్ని అర్థం చేసుకొని అందుకు అనుగుణంగా ఆలోచించి వ్యవహరించగల నాయకత్వం ఇప్పటి అవసరం అవుతున్నది బ్యాంకులపై సామాజికమైన పెత్తందారీతనాన్ని విధిస్తేనూ, భూమి సంస్కరణలను సమలు జరిపితేను. మాజీ మహారాజులను గురించి ఏమో చేద్దామనుకొంటేను ఆ లోపం తీరదు ఒకవంక మాజీ మహారాజులకు మంత్రిపదవులు ఇస్తూకొన్నిచోట్ల కాంగ్రెసుకు బలం సంపాదించుకొనే దృష్టితో వారి వెంట పడుతూ, ఇంకోవంక వారికి ఉండుకొన్న హక్కులను తీసివేస్తే, ఏమో ఒరిగిపడుతుందని అనుకొనడంలో అర్థం ఏమిటి? రాజ్యాంగం ప్రజలకు ఏ హక్కులు ఇచ్చిందో ఆ హక్కులు ఎవరికైనా ఉంటాయి అంతకన్నా ఎక్కువ హక్కులను ఎవ్వరు కాని కోరుతున్నట్లు తోచదు. పైగా ఇప్పటి కాంగ్రెసు పద్ధతులు ఎంత పరస్పర విరుద్ధాలో, కాంగ్రెసు నాయకత్వానికి ఏ విధంగా స్వంతి భావం, ఆలోచనాపద్ధతి అంటూ లేకోకూడా విదితం అవుతుంది.

ఇంతవరకు కాంగ్రెసు గాని, కాంగ్రెసు ప్రభుత్వాలు గాని, ఒక పద్ధతిగా నడచింది లేదు. ఎవరివో అయిన సిద్ధాంతాలను నీళ్లు కలిపి తమవిగా చేసుకొని, వానిని అమలు జరిపేందుకు పీలు ఉన్న పరిస్థితి దేశంలో కనిపించక కుటిలపడిపోవడం జరిగింది. ఇది కాంగ్రెసు ప్రభుత్వం లోపం అంటామా ? ఈ కాంగ్రెసు నాయకత్వం లోపం అంటామా ? స్వోపజ్ఞకము, ప్రతిభావంతము అయిన నాయకత్వం లేకపోవడంమూలంగా ఒక మహాసంస్థ ఏమి అయిపోతుందో, ఇటీవలి కాంగ్రెసు చరిత్ర విశదం చేస్తూవచ్చింది. మరి ఈ నాయకత్వం మారకుండా, కాంగ్రెసు మారడం బలపడటం సాధ్యమా?

అద్వైతమత స్థాపకులు ఆదిశంకరులు

[శంకరజయంతి ఉత్సవ సందర్భంగా ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాం.]

విద్యారణ్యకృత శంకర విజయములో ఆదిశంకరుల అవతారమును గురించి ఈ విధముగా చెప్పబడినది :

"ఆద్యేసత్యమ విస్పష్టాంవితరలి
జ్ఞానం ద్వితీయే యుగే
దత్తో ద్వాపర నామకేతు
సుమతిస్త్వాపః, కతా శంకర:

(కృత త్రేతా ద్వాపర యుగములలో కపిల—దత్త వ్యాసరూపములలో పరమేశ్వరుడు విజ్ఞానావతారముగ జనించినట్లే కలియుగమున శ్రీ శంకరాచార్యులుగా అవతరించెను.)

'ఆర్ష ధర్మ సంస్థాపనకై పాషండ మతములను ఖండించి, షణ్మతములను స్థాపించి, భారతీయ ఆర్షధర్మ శాస్త్ర ప్రాధాన్యతను విద్యా సంకరందముగా తమ విధిర రచనలచే ప్రజలకు బోధించి, ఆకాశమునువరకాలు ప్రవేశించి యోగసాధనలను ఆత్మశక్తిని ప్రత్యక్షముగ ప్రకటించి, యాదృచ్ఛిక దేహము వదలించి వివిధ క్షేత్రములలో వెలసిన దేవతా శక్తిని అనేక స్తోత్రరాజములచే విశదీకరించి—భక్తి రసముచే సగుణమును, సన్యాస ధర్మముచే నిర్గుణమును, అద్వైత మత స్థాపనచే సురశాంతి విజ్ఞానమును ప్రపంచమునకు వెల్లడించిన శ్రీఆదిశంకరభగవత్పాదులు పాత్రత్తు కైలాస వాసి శంకరుడేనని శాస్త్రములు ఉద్ఘోషించుచున్నవి.

శ్రీశంకర భగవత్పాదులవారు కేరళరాష్ట్రములోని కాలడి గ్రామమునవైశాఖశుద్ధ పంచమి రోజున ఆర్యాంబికా శివ గురువులను పుణ్య దంపతులకు జన్మించిరి. అవతార పురుషుల జీవిత విశేషములు అత్యద్భుతమునగుపించుచు ఉండును. ఇదివ ఏడవ ఏటనే పూర్వజన్మలో స్థాపించు చేయుచూ మహనీయముగా ఆతుర సన్యాసమును స్వీకరించి, మాతృదేవి అనుగ్రహాశీస్సులందుకొని సన్యాసి తీరవలెనని శ్రీ గోవింద భగవత్పాదుల శ్రీ శంకరుల వద్దగ్రహించి నిగూఢములైన వేదాంతతత్వములను ఉపదేశించిరి. గురుదేవులవలనవజ్ఞలో శ్రీ శంకరులు వారణాశికేగి కొంతకాలముండి పిదప బదరికాశ్రమ చేరిరి. అటునుంచి తిరిగి కాశీకి వచ్చుచుకే శ్రీ శంకరులు ప్రస్థానత్రయభాష్యములను రచించిరి.

శ్రీ శంకరులవతరించినాటికి భారతదేశమున ఆధ్యాత్మిక నైతికతత్వములుమంగంటి, భారత సమాజము శిథిలమై ప్రజలు స్వధర్మ విశ్వాసమును కోల్పోయి అజ్ఞానాంధకారమున మునిగియుండిరి. కర్మ మీమాంసాపరాయణులైన శ్రీ కుమారిలభట్టు ఉత్తర భారతమున ధర్మ ప్రచారమును చేయుచుండిరి.

అప్పటికే అద్వైతకములు... ఉపనిషత్తులైన, బ్రహ్మసూత్రములు పంచి ప్రచారములోనున్నవి. వైదిక ధర్మశాస్త్రములు పండితులైన బహుకొద్ది మందులోనే మిగిలినవి. ఈ రీతిగా అంధకారమున్న భారతీయులు సుద్ధరించుటకే శంకరాచార్య అవతరించిరి.

ఇట్టి దైవ్య పరిస్థితులలోనున్న భారత దేశములో శ్రీ శంకరులు పర్యటించి వాదిక వేద విద్వాంసులతో చర్చలు జరిపి అవైదికములను ఖండించి అద్వైతమును ప్రతిష్ఠించిరి. కాశీలో వ్యాసుడిహస్తాని పందర్శించి, ప్రయాగాది క్షేత్రములు మెట్టి, కుమారిలభట్టును చూచి ఆయనకు అద్వైతమును బోధించిరి. ప్రయాణములో మండన మిశ్రుడు మొదలైన వారితో చర్చించిరి. జట్టి భారతమునకు విచ్చేసి శృంగేరి క్షేత్రమని ప్రసిద్ధిచెందిన శృంగేరిలో విచ్చేసిరి. శృంగేరిలో చాలాకాలముండి శ్రీ శారదా పీఠమును స్థాపించిరి. అచ్చటనే ప్రథమ పీఠమును స్థాపించి వ్యాఖ్యాన సింహాసనమున శ్రీ మరేశ్వరాచార్యులవారిని పట్టాభిషిక్తులను గావించిరి. శృంగేరినుంచి కాలడికి వెళ్లి మాతృదేవిని దర్శించి ఆమె కాలగతి చెందగా సంస్కారకర్మలొనర్చి—ద్విజులను యాత్రకు బయలుదేరి యాత్రాభారతమున పర్యటించి పాషండ మతములను ఖండించి, ధర్మ సంస్థాపన మొనర్చి అద్వైతమతమును వ్యవస్థీకరించి జయభేరి మోగించిరి.

ఈశ్వరావతారులైన శ్రీ శంకరులు జీవించినది 32 సంవత్సరములే. ఈకొద్దికాలములోనే తన సహజ పాండిత్య ప్రకర్షచే, శాస్త్ర నైపుణ్యముచే అధర్మ ఆచారములను ఖండించి, సత్యము—శుద్ధము—వేదాంతతేజ్యము నైన జ్ఞానమును అందరికీ తెలియజేయుట్లు వివరించి ప్రస్థానత్రయాది భాష్యములను, అనేక ఉద్గ్రంథములను, స్తుతులను రచించి, వైదికమతమును పునరుద్ధరించి, విజయధ్వజమెత్తిరి.

బదరికాశ్రమమునకు వెళ్లి శ్రీ గౌడ పాదాచార్యులవారిని దర్శించిరి. వీరుపత్పత్తి ప్రాంతములలో సంచరించిరి. తమ అవతార ఉద్దేశ్యము నెరవేరినదని, తమ సూక్ష్మదేహము (శైలాయము) చేరవచ్చునని భావించి తమ ముఖ్య శిష్యులను రావించిరి.

శ్రీఆది శంకర భగవత్పాదులు విశాల భారతభూమిని తమ తత్వాత ధర్మ ప్రచారమునకై యజ్ఞవాటికగా విభజించి నాల్గు దిక్కులందు వైదికమత సంరక్షణార్థమై చతురామ్నాయ పీఠములను స్థాపించి వాటికి పేదములను పదివాక్యములను, ప్రదేశములనువిర్భజించి ఆయా శిష్యులను ఆయా పీఠాధిపతులుగా పట్టాభిషిక్తులను గావించిరి. ఈ విధముగ ఆదిశంకరులు రచించిన మఠామ్నాయ (గ్రంథమున విధరించబడినది. ఆదిశంకర ప్రతిష్ఠిత నాల్గు పీఠములతో మఠామ్నాయ (గ్రంథములకలదు. గావి సరే పీఠములకు లేదు. దేశములో తత్వాత ఏర్పడిన పీఠములన్నీ ఈ చతురామ్నాయ పీఠములకు లోబడినవేనని చెరునా చెప్పనక్కర లేదు. ఇదుకనే కేవలాన (గ్రంథములున్నవి

చతురామ్నాయ పీఠముల వివరములు.

(1) తూర్పు—శ్రీపురీక్షేత్రమున గోవర్ధనపీఠము—'ఋగ్వేదము' మహావాక్యము—"ప్రజ్ఞానం బ్రహ్మ" ఆచార్యులు—పద్మపాదులాచార్యులు (అంగ వంగ కళింగ ఉత్కళ ప్రాంతములు)

(2) దక్షిణము—శ్రీ శృంగేరి శారదా పీఠము—"యజుర్వేదము" మహావాక్యము—అహం బ్రహ్మాస్మి ఆచార్యులు—శ్రీ మరేశ్వరాచార్యులు (ఆంధ్ర తమిళ కేరళ కర్నాటక ప్రాంతములు)

(3) పడమర—ద్వారక క్షేత్రమున కాళికా పీఠము—"సామవేదము" మహావాక్యము తత్త్వమసి ఆచార్యులు—శ్రీ పద్మపాదాచార్యులు (సింధు, సౌవీర, సౌరాష్ట్ర మహారాష్ట్ర ప్రాంతములు)

(4) ఉత్తరం—బదరి కాశ్రమమున జ్యోతిర్పీఠము—"అథర్వణ వేదము" మహావాక్యము—అయమాత్మా బ్రహ్మ ఆచార్యులు—శ్రీ తోటకాచార్యులు (కురు, కాశ్మీరు, పంజాబ్, పాంచాల ఉత్తర ప్రదేశ్ ప్రాంతములు)

ఈ క్రమము నాల్గు దిక్కులందు గల చతురామ్నాయ పీఠములలోనూ ఏకవిధముగా నిర్వహ్యమానగా చెప్పబడినవి. నేటికీ అదే విధముగా సరవరగా వర్తుచున్నది. నీటిని మార్పు చేయు దుర్నిమిత్తము మహాపరాధమే కాగలదు.

చతురామ్నాయ పీఠములను స్థాపించిన పిదప శ్రీ ఆది శంకర భగవత్పాదులు కాశ్మీరమున కేగి సర్వజ్ఞ పీఠారోహణ మొనర్చి అటనుండి హిమాలయములు కేదారేశ్వరుని సన్నిధిలో కొంతకాలముండి హిమాలయములలో కైవల్యధామముగ అంతర్ధానమైరి.

శ్రీ ఆదిశంకర భగవత్పాదులు జన్మించిన కాలము భారతీయాధ్యాత్మిక చరిత్రలో మహత్తర్కరమైనది. వ్రాయదగిన ఘట్టము. ఆదిశంకరుల అద్వైత సిద్ధాంతమే నేటికీ భారతీయుల కార్యధ్యేయై ప్రచంచమంతటా గౌరవింపబడుచున్నది. ఆది శంకరులు స్థాపించిన చతురామ్నాయ పీఠములు నాటి దుష్టి పతులు గురు పరంపరగా నేటికీ అవిచ్ఛిన్నముగా వైదిక అద్వైతమత ప్రచారమును సాగించుచూ ప్రజల ప్రభుత్వమునుపలందు కొనుచున్నారు.

హిమాలయములలో కేదార క్షేత్రములో శ్రీ ఆదిశంకరుల అవతార మహిమాస్థి చిహ్నముగా జరుగుచు శ్రీ శంకరాచార్య ద్వారకపీఠాధిపతుల వారి ఆశ్రమములో ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నేటి రాజ్యపాల్ గవర్నరు శ్రీ బాబూ సంపూర్ణానంద (ప్రభుత్వరైన పెద్దలు "శ్రీ శంకరాచార్య కైవల్యధామ" మను దివ్య సుందర మందిరమును కొన్ని వేల రూపాయలతో నిర్మించి వారు.

శ్రీ శంకర విజయాది చరిత్రలో ఆది శంకరుల అవతార మహిమాస్థి హిమాలయములలోనివి ప్రత్యక్షముగా యుండగా—అందుకే చిహ్నముగా పెద్దలుభక్తవనిర్మాణము చేయగా—ఇంకెక్కడో అది శంకరులు అవతార మహిమాస్థి యైనట్లు ప్రచారము కావడం సమంజసము కాదు. బహుశా ఆ శంకరుడు ఇంకా కరు కావచ్చును.

శంకర జయంతి

ఆది శంకరులు జన్మించిన వైశాఖ శుద్ధ పంచమి భారతీయులకు పర్వదినము. ఆనాడు శంకర జయంతిగా యావద్భారతంలో ఉత్సవములు జరుపుకొని ఆది శంకరుల బోధనలను స్మరించుచుండుట భారతదేశంలో ఆచారమైనది. జగద్గురు శ్రీ శంకరాచార్య శృంగేరీ శారదా పీఠాధిపతులు శ్రీ శంకర భగవత్పాదులు జన్మించిన కాలడిలో శంకర జయంతి ఉత్సవము విశాఖ వైశాఖ శుద్ధ పంచమి (6—5—1965) వారు జరిపి చతురామ్నాయ పీఠములకు చెందిన ద్వారక, బదరి, పురీ పీఠాధిపతులు వాస్తవించిరి—కాని బదరి వారు రాలేక పోయిరి. శృంగేరి, ద్వారక, పురీ పీఠాధిపతులు కాలడిలో శంకర జయంతిలో పాల్గొని ఉపన్యసించిరి—

"శ్రీ శంకర భగవత్పాదులు జన్మించిన పవిత్ర కాలడి క్షేత్రమును దర్శించుట ప్రతివారి కర్తవ్యము. మరియు మోక్షేచ్ఛగల వారికి సన్యాసులకు, ఉపనిషత్ప్రోక్తమైన అద్వైతమతానుయాయులకు ఈ క్షేత్ర దర్శనము ప్రత్యేకముగా ముఖ్యము."

అని పలవిచ్చారు—

ఈ సంవత్సరం శంకర జయంత్యుత్సవములు జగద్గురు శ్రీ శృంగేరి శారదా పీఠాధిపతులు భారత రాజధాని న్యూఢిల్లీలో (మే 10 నుంచి 14 వరకు) నిర్వహించుచున్నారు. చరిత్రలో భారత రాజధానిలో శంకర జయంత్యుత్సవములు పీఠాధిపతులు జరుపుట ఇదే మొదటిసారి. ఢిల్లీ ప్రముఖులందు పాల్గొనుచున్నారు. తత్రత్రాది పేదాలు - ధర్మోపన్యాసములు విద్వత్సభలు—మహా పండిత సమ్మేళనములు శృంగేరీ పీఠాధిపతులు స్వయంగా జరిపించుట తుది దాదుకము. దేశ కల్యాణమున దిది తోడ్పడగలదు.

ఆస్తిక మహాజనులందరు శంకర జయంత్యుత్సవములలో పాల్గొని, ఆది శంకరుల బోధనను, తత్వమును, అద్వైతాభిప్రాయమును మననము చేసుకుని ఇహ పర సౌఖ్యము లందెదరుగాక.

ఆది శంకరులు స్థాపించిన పీఠములను గురించి, వారి మహావాక్యములను గురించి, వారి అవతార మహిమాస్థి ప్రదేశములను గురించి చరిత్రకు, సాంప్రదాయములకు వ్యతిరేకమైన వాదనలు చేయు విమర్శకులుండుట శోచనీయము.

—శ్రీ మల్లెల రామమూర్తి

మైసూరు గవర్నరుగా పాథక్

బెంగుళూరులో ప్రమాణ స్వీకారం

బెంగుళూరు, మే 12—మైసూరు గవర్నర్‌గా శ్రీ జి. ఎస్. పాథక్ నేటి ఉదయం 8 గంటలకు ప్రమాణ స్వీకారం చేశారు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గ్రీవోంబే గౌడ ప్రమాణ స్వీకారం చేయించారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప, మంత్రులు హైకోర్టు న్యాయమూర్తులు శాసన సభ్యులు శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు శాసన మండలి సభ్యులు, ఎం. పి. లు, సివిలు, మిలిటరీ ఉన్నత అధికారులు ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరయినారు.

మద్రాసు నుంచి బెంగుళూరుకు శ్రీ పాథక్ రైలులో వచ్చారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఆయనకు స్వాగతం చెప్పారు.

ఇటీవల సార్వత్రిక ఎన్నికలవరకు శ్రీ పాథక్ కేంద్ర వ్యాయమంత్రిగా పని చేశారు. ఆ కమిషన్‌లో సభ్యులుగా వ్య హించారు. కూడా.

1896 డిసెంబరు 28వ తేదీన జన్మించారు. లాహోర్, అల్లహాబాద్‌లో విద్యాభ్యాసం. 1919 నుంచి న్యాయవాది వృత్తి. 1946 లో హైకోర్టు న్యాయమూర్తి గా నియామకం. భారత ప్రతిపత్తిలో సభ్యులుగా అనేక సమ్యాయాలు ఆయన పనిచేశారు. 1960 లో రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైనారు.

జకీర్‌హుస్సేన్ వాగ్దానం

(1వ పేజీ తరువాయి)

జాతి సంస్కృతిని పరిరక్షించి తీరుతానని వాగ్దానం చేస్తున్నాను. ప్రాంతీయ, భాషా వేదాలతో విచిత్రం లేకుండా ఈ నా దేశంవిట్ల విశ్వాసపాత్రుడై పనిచేస్తానని, ఈ దేశం భద్రతను సమర్థిస్తూ, భారతదేశం ఐక్యతకు సంతత, కుల, వర్ణ, విశ్వాసాలతో లేకుండా సర్వ ప్రజల శ్రేయస్సుకోసం కృషిచేస్తానని ప్రమాణం చేస్తున్నాను"

"ఈ మహనీయ భారత గణతంత్ర భారత ప్రజలు నాకు కలుగజేసిన కొంతకాలంపాటు ఈ కుటుంబానికి పెద్దగా నన్ను ప్రజలు ఎన్నుకొన్నారు. ఈ గుర్తింపుకు శక్తివంతం, రాజకీయకుటుంబ చేత దాదాపు నా తాతగారుల్లో కృషి చేస్తాను. ఈ కుటుంబం చాలా పెద్దది. విశాలమైనది. ఇప్పటికే కలిగేటంత వేగంగానూ దాని పెరుగుతుంది. మారిన జీవన వ్యవస్థా నిర్మాణ కృషిలోనూ ప్రతిబిక్కటీ శక్తివంతం చేయకుండా పాల్గొనగలరు. మనకి తోచిన రీతిలో వారు యథాశక్తి కృషిచేయాలి. మనం పాల్గొంటేనే మనకు భగవంతుడు సహాయం చేస్తే, మనలో ఏ ఒక్కరూ ఈ పేర్లిలని కూర్చొని పడుగోనక, చూస్తూ కూచుకోవడంగాని, లేదా విరాశ అనేది జ్యాలలా చేసి పరిస్థితులు చేయడంగాని చేయలేము. ఇప్పుడు కాలపరీక్షల్లో కృషిచేయడం. ఇంకా ఎక్కువ కృషి చేయడం, మన ప్రజలయొక్క భవిష్యత్ పాలనా లక్ష్య జీవితాన్ని పునర్నిర్మించేందుకు, ఆడంబరం లేకుండా దృఢత్వంతో, క్రమబద్ధతతోనూ దృఢంగా కృషిచేయాలి.

"నా ఉద్దేశ్యంలో ఈ పని రెండు రూపాలుగా సాగాలి. ఒకటి స్వాతంత్ర్య ప్రయోజన దృష్టిలోను, రెండు సంఘ శ్రేయోభివృద్ధి దృష్టిలోను సాగాలి. ఈ రెండూ పరస్పర ప్రయోజనదాయకమైన రూపాలు సాధ్య ప్రయోజనంతో చాలా పని స్వతంత్ర తీరులు, స్వచ్ఛందమైన క్రమశిక్షణతోనే మన జాతి ప్రగతి ప్రమాణాన్ని అభివృద్ధి పరచుకోవాలన్న ఆకాంక్షకు అనుగుణంగా ఉండాలి. అలా అయినప్పుడే అభివృద్ధి అన్నది సాధ్యం. లక్ష్యం స్వతంత్రమైన వైతిక వ్యక్తిత్వం ఈ లక్ష్యాన్ని విస్మరించడం ప్రమాదభరితం. ఇటువంటి వ్యక్తిత్వాన్ని సాధించినట్లేకి, ఏ సంఘంలో లాగుకూడా ఉంటూ, ఉత్తమమైన, న్యాయమైన, హుందాతో కూడిన జీవిత విధానం కోసం కృషి చేస్తున్నాడో, ఆ సంఘంలోకూడా ఇదే రకమైన మార్పు తెచ్చేందుకు ప్రయత్నించకపోతే ఈ వ్యక్తిత్వం నిలువదు. సంఘ జీవనంలో సమిష్టి అభివృద్ధిలో కాదే, వ్యక్తి పరిపూర్ణ స్థాయిని అభివృద్ధి కాదేదు. వ్యక్తి సమైన, సంఘమనన్నైన ఈ రెండు రకాల పనులలో పనిచ్చూరిగా నిమగ్నులమై ఉంటూ మన శక్తిని తీసుకుందాం. ఈ ద్వంద్వ ప్రయత్నంతో మనదేశ జీవితానికి ఒక ప్రత్యేక వైశిష్ట శోభ సమకూరుతుంది.

మనకు రాజ్యం అంటే అధికార యంత్రాంగం అయింది. అది ఒక వైతిక సంస్థ. అది మన జాతీయ మనస్తత్వంలో ఒక భాగం. ప్రాతంత్రోద్యమాన్ని నడిపిన మన మహానాయకుడు మహాత్ముడు ప్రసాదించిన వారసత్వం. ఆ అధికారాన్ని వైతిక ప్రయోజనాలకోసమే వినియోగించాలి. బలియంగా ఉంటూ శాంతి సాధన కృషికి మనల్ని మనం అంకితం చేసుకోవాలి"

లేఖలు

తిరుపతి యాత్రికుల ఇబ్బందులు

ఆర్యా!

ప్రతిరోజు వేంకటేశ్వర భక్తుల రాకతో క్రిక్కిరిసియున్న తిరుపతి—తిరుమల పుణ్యక్షేత్రములకు ఆనేకమందల వైపుల నుండి అనంతర భక్తితో శ్రీవారి దర్శనార్థము వచ్చుచున్నారు. రైల్వేస్టేషను—బస్‌స్టాండ్ లలో దిగిన వెంటనే భక్తులు పాత సత్రములకు పోవుచున్నారు. అక్కడ సరియైన మార్గదర్శకులు లేక ధర్మసత్రములు ఎచటగలవో, ఎట్లు గదులు సేకరించుకోవో తెలియక తికమక పడుచున్నారు. ఇది దర్శనార్థము ప్రథమముగా తిరుపతికి వచ్చువారికి మరీ అయోమయముగా నున్నది. కావి బహుభాషా పరిచితులైన సానుభూతిపరులైన మార్గదర్శకులను పాత సత్రప్రాంగణమున మంచి పరిచేయవలసి వుంటుంది.

లక్ష్మి వ్యయముతో నిర్మించిన సత్రములలో ఎన్నో వసతులు కల్పింపబడినవి. కాని వేసవిలో తిరుపతి శీతోష్ణస్థితి చాల ఉక్కపోతగా నుండి ఉపిరాడకున్నది. కాని సత్రములు గదులందు, తాళవాయులందును, పైకప్పు ఎంకాలు వేయుట ఎంతయు సమంజసము యాత్రికుల సమసౌకర్యములను దేవస్థానము వారు అత్యంత శ్రద్ధతో గమనించిన వారగుదురు.

గంగపెడాశతో వెళ్లిన భక్తుడు జనసమ్మర్దము వచ్చెనని కారణమున (వారిని 30 సెకనులు గూడ కాంచజాలక మరుంచే. సంచివేయుడు చున్నాడు. శ్రీవారికి భక్తిపూర్వకముగ వొకసారి పాష్టాంగ దండ ప్రణామాలు చేసుకొనుటకు గర్భగుడిలో ఏర్పాటు చేయుటకు ప్రార్థించుతున్నాను.

మదనపల్లి జి. కృష్ణమూర్తి

కరెంటుచార్జీల హెచ్చింపు

ఆర్యా,

వ్యవసాయానికి వాడుకునే కరెంటు పంపు సెట్టు 5 హెచ్.పి. లోగా వున్నవాటికి యూనిట్ 1 కి 12 పైసలుగా నిర్ణయించి, కనీసపు చార్జీని హెచ్.పి. 1 కి 35 రూపాయలుగా నిర్ణయించినందుకు రాయలసీమ, ఆంధ్రలోని చిత్తూరు జిల్లా రైతులు యింతో విరుత్సాహము చెంది ఆందోళన జెండుకున్నారు. అధిక శిస్తు విధించినప్పుడు కూడా అది ఈ జిల్లాకు అంత ఆందోళన కలిగించలేదు. కాని ఈ కరెంటు చార్జీని మాత్రం భరించలేమని రైతులు అనుకొనుచున్నారు. కారణమేమనగా చిత్తూరు జిల్లాలో యెప్పుడూ కరెంటుపై ఆధారపడి పైర సాగుం చేయవలసి వుంటుంది. ఇప్పుడు ఇంతకు ముందుండిన యూనిట్ 1 కి 8 పైసలకే యెకరా పరి పైరుకు నాట్లు మొదలు కోతవరకు రు. 47.8 పైసలు మొదలు 50—60 రూపాయల వరకు భూములు రకాన్ని బట్టి అగుచుండెను. ఇప్పుడు హెచ్చింపు బట్టి రు. 60 మొదలు రు 50, 10 రూపాయలవరకు కరెంటు చార్జి పెరుగుతుంది. కొంతకాలంపాటు ఈ ప్రజలు నాకుటుంబం పెద్దగా నన్ను ప్రజలు ఎన్నుకొన్నారు. ఈ గుర్తింపుకు శక్తివంతం, రాజకీయకుటుంబ చేత దాదాపు నా తాతగారుల్లో కృషి చేస్తాను. ఈ కుటుంబం చాలా పెద్దది. విశాలమైనది. ఇప్పటికే కలిగేటంత వేగంగానూ దాని పెరుగుతుంది. మారిన జీవన వ్యవస్థా నిర్మాణ కృషిలోనూ ప్రతిబిక్కటీ శక్తివంతం చేయకుండా పాల్గొనగలరు. మనకి తోచిన రీతిలో వారు యథాశక్తి కృషిచేయాలి. మనం పాల్గొంటేనే మనకు భగవంతుడు సహాయం చేస్తే, మనలో ఏ ఒక్కరూ ఈ పేర్లిలని కూర్చొని పడుగోనక, చూస్తూ కూచుకోవడంగాని, లేదా విరాశ అనేది జ్యాలలా చేసి పరిస్థితులు చేయడంగాని చేయలేము. ఇప్పుడు కాలపరీక్షల్లో కృషిచేయడం. ఇంకా ఎక్కువ కృషి చేయడం, మన ప్రజలయొక్క భవిష్య

ఘెరావో ఉద్యమాలకు ఆంధ్ర ప్రాతికూల్యం

అనేక కాంగ్రెసేతర ముఖ్యమంత్రులు వ్యతిరేకులని లక్కన్ ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 12: కార్మికులకు యజమానులకు మధ్య ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించడంలో "ఘెరావో" పద్ధతులను బలవర్చాలన్న పశ్చిమ బెంగాల్ కార్మిక మంత్రి విధానాన్ని కాంగ్రెసేతర ముఖ్య మంత్రులెక్కువ మంది వ్యతిరేకిస్తారని ఆంధ్రప్రదేశ్ మా యీ పద్ధతులకు ప్రతికూలంగా వున్నదని రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ పత్రికల స్పష్టం చేశారు.

యజమానులు కార్మికులు తమ వివాదాలను శాంతి యుతంగా పరిష్కరించు కోవాలి. పారిశ్రామిక శాంతిని స్థాపించడంలో ప్రభుత్వం ఎంత మాత్రం వెనుకాడబోదు అనికూడా వారికి వివరించి సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ లక్ష్మణ్ అన్నారు.

అఖిల భారత కార్మిక మంత్రుల సమావేశంలో పాల్గొని శ్రీ లక్ష్మణ్ నేడు ఢిల్లీ నుండి తిరిగి వచ్చారు.

రాష్ట్రంలో సాధారణంగా పారిశ్రామిక శాంతి ఏర్పడివున్నదనీ, ఆయనపేర్కొనుటానికి యజమానులు, కార్మికులుకారణమని ఆయన అన్నారు.

యజమాన లపైనిశితవిమర్శ

కొన్ని సందర్భాలలో యజమానులు కార్మికుల పట్ల అక్రమంగా ప్రవర్తిస్తూ వారి వ్యాయబద్ధమైన కోర్కెలను స్థైతం తిరస్కరిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. పని కొన్ని చోట్ల కార్మికులను విభజించి పాలించే విధానాన్ని యజమానులు అనుసరిస్తున్నారనీ కొన్ని సర్దుబాటు దృష్ట్యా కార్మిక మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ పేర్కొన్నట్లు స్పష్టం చేశారు.

కార్మిక వివాదాలను పరిష్కరించడంలో యజమానులు ప్రభుత్వానికి సహకారం యివ్వడం లేదు. ఈ వైఖరిని ప్రభుత్వం గుర్తించిందని ఆయన చెబుతూ యజమానులు వారి వైఖరిని మార్చుకోవాలని లేనిచో తీవ్ర పరిణామాలు తప్పవని, పీటికి బాగ్యత యజమానులే వహించ వలసి వుంటుందనీకూడా మంత్రిహెచ్చరించారు.

పై అంశంపై ఇటీవల జరిగిన కార్మిక మంత్రుల సమావేశంలో చర్చ జరిగింది. మే 9, 10 తేదీలలో జరిగిన కార్మికస్థాయీ సంఘం సమావేశంలో కూడా దీనిపై చర్చ జరిగింది అని ఆయన అన్నారు.

దౌర్జన్యపూరిత పైనమార్కులపై ఖరీ గర్హనీయమే

కార్మిక వివాదాల విషయంలో యజమానుల ప్రవర్తన ఎంత గర్హనీయమో అలాగే దవర్జన్యపూరిత మైన కార్మికుల ప్రవర్తన కూడా అంతే గర్హనీయం అని రాష్ట్ర కార్మిక మంత్రి పేర్కొన్నారు. కొన్ని సందర్భాలలో కార్మిక వర్గాలలో పేరుకొని దవర్జన్యాలకు కారణం అవుతున్నాయి. వీటిన్ని కార్మికులు విసర్జించాలి. ఇది జరుగకపోతే కార్మికుల శ్రేయస్సుకే భంగంఅని ఆయన అన్నారు.

వేతనాల సంఘాల సిఫార్సులు అమలు చేయడంలో యజమానులు జాప్యం చేసే వైఖరి అవలంబించడం వలన కార్మిక వర్గాలలో అసంతృప్తి ప్రబలుతుంది. కార్మికులు శాంతియుత వైఖరినే అవలంబించాలి దవర్జన్యానికి దిగరాదని మంత్రి సలహాయిచ్చారు.

మారు తున్న కాలంలో యజమానులు తమ వైఖరినికూడా మార్చుకోవడం అలవాటు చేసుకోవాలి. యజమానులు, కార్మికులు కూడా సహజాత దృక్పథం అలవర్చు కోవాలి.

వేతన సంఘాల సిఫార్సులను తప్పని సరిగా అమలు చేయటానికి కాసేపు వుండాలని కార్మిక మంత్రి అన్నారు.

సభలు సమావేశాలు

గుంటూరు తాలూకా ధర్మదాయ సంస్థల యజమానుల సమితి మే 14—5—67 ఆదివారం పొయంకాలం 4 గంటలకు గుంటూరు బ్రాడీపేట 1వ లైనులో అడ్వొకేటు శ్రీ గోళ్లమూడి నారాయణరావు ఆధ్వర్యంలో జరుగుతుంది. హిందూ సంతానాయ ధర్మదాయ చట్టం గురించి సమావేశంలో పరిశీలిస్తారు.

* * *

14 వ తేదీ సాయంత్రం 7 గంటలకు విజయవాడ గవర్నరుపేట చిన్నకార్ల స్టాండు వద్ద జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

అంతకు ముందు 5 గంటలకు రైల్వే మిల్లర్సు హాలులో అభినందన సభ జరుగుతుంది.

* * *

దక్షిణ మధ్యరైల్వే ఉద్యోగులందరూ విజయవాడ డివిజన్ స్టేషన్ మాస్టర్లు, అసిస్టెంటు స్టేషన్ మాస్టర్లు సభ 14 వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడలోని పూర్ణానందం పేటలోని సుందర్ యూనియన్ కార్యాలయంలో జరుగనుంది.

* * *

విజయవాడ, మే 11: 14 వ తేదీ రాత్రి 7.15గంటలకు శ్రీశంకరజయంతిసందర్భంగా విజయవాడ రేడియో స్టేషన్‌వారు జగద్గురు శ్రీ కామకోటిపీఠాధీశ్వరస్వామివారి ప్రవచనం ప్రసారం చేస్తారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్, కడప, విశాఖపట్నం, ప్రసారాలలో వినవచ్చు అని రేడియో అధికారులు ప్రకటిస్తున్నారు.

ఈనెల 6 వ తేదీన జరిగిన రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి ఎన్నికలో పాల్గొనడానికి పార్లమెంటు భవనంలో పోలింగ్ కేంద్రం ముందు నిలుచున్న శ్రీ భూపేష్‌గుప్త, డాక్టర్ లోహియా, శ్రీ దయాభాయ్ పటేల్ మొదలయినవారు.

సమిష్టి విపణిలో బ్రిటన్ సభ్యత్వం

విల్సన్ నిర్ణయానికి కామన్సు సభ ఆమోదం

లండన్, మే 12 : ఐరోపా సమిష్టి విపణిలో సభ్యత్వంకోసం ప్రయత్నించాలని ప్రధాని హెరాల్డ్ విల్సన్ తీసుకొన్న నిర్ణయాన్ని బ్రిటిష్ కామన్స్ సభ మొన్నటి సమావేశంలో అత్యధిక మెజారిటీతో ఆమోదించింది.

ఈ సమస్యపై మూడురోజులపాటు సుదీర్ఘమైన చర్చ జరిగిన తర్వాత ప్రభుత్వం పై కొన్న నిర్ణయాన్ని కామన్సు సభ 488—62 ఓట్ల మెజారిటీతో అంటే 426 ఓట్ల మెజారిటీతో సమర్థించింది.

ప్రభుత్వ నిర్ణయాన్ని లేబరుపార్టీకి చెందిన కొందరు సభ్యులు, కన్సర్వేటివ్ పక్షం సభ్యులు గట్టిగా వ్యతిరేకించారు. ప్రతిపక్షమైన కన్సర్వేటివ్ పార్టీ ప్రతిపాదించిన తీర్మానం 487—26 ఓట్ల తేడాతో వీగిపోయింది.

బ్రిటన్‌చె రెండవదరఖాస్తు

బ్రసెల్స్, మే 12 : ఐరోపా సమిష్టి విపణిలో సభ్యత్వాన్ని కోరుతూ బ్రిటన్ నిన్న రెండవ దరఖాస్తు పంపింది. దాంపై ప్రధాని విల్సన్ సంతకాలుచేశారు.

సమిష్టి విపణికి రెండవ అనుబంధ సంఘం (యూరాటమ్), యూరోపియన్ ఉత్పత్తి సంఘంలోనూ కూడా చేరడానికి బ్రిటన్ సంకల్పించింది.

బ్రిటన్ దరఖాస్తును పంపగానే బెల్జియం రివిజిక్ కూడా సమిష్టి విపణికి దరఖాస్తులు పంపింది. డెన్మార్కుకూడా నేడో రేపో దరఖాస్తులు పంపగలదని భావిస్తున్నారు.

చిన్ననీటి పారుదల పథకాల ప్రాధాన్యం

సన్నకారు రైతులకు ఎంతో సహాయకరమైనదని ప్రధాని ఇందిర వివరణ

న్యూఢిల్లీ, మే 12 :

చిన్నతరహా నీటిపారుదల పథకాలవల్ల, సన్నకారురైతులు అడికింగా పండించుగలగటమేకాక, అతిచి ఆర్థికపరిస్థితి మరుగు పడి ధనికరైతుకు, సన్నకారురైతుకు మధ్యగల వ్యత్యాసం తగ్గిపోయిందని, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నే డిక్కడ అన్నారు.

ధనిక రైతు సనాయాసంగా ట్రాక్టర్లను, ఎరువులను వినియోగించ గలడని, సన్నకారు రైతుకు చిన్న తరహా నీటి పారుదల పథకాలద్వారానే సహాయ పడగలమని ఆమె చెప్పారు.

రాష్ట్రాల నీటి పారుదల, విద్యుచ్ఛక్తి మంత్రుల త్రైమాసిక సమావేశాలో మాట్లాడుతూ, భారతదేశంలో వ్యవసాయరంగాన్నే ఆధారపడి ఉన్నా జాతీయ ఆదాయంలో దాని వాటా తక్కువగా వుండటమే కాక ఆదాయ పంపిణీలో తేడాలు వున్నవని, దేశంలోగల నీటిపారుదల వనరులలో సగాన్ని మటుకే ఇంతవరకూ వినియోగించ కోవటం జరిగిందని ఆమె అన్నారు. దేశంలోగల 34 కోట్ల ఎకరాల భూమిలోనూ నీటిపారుదలసదుపాయాలు కల్పించబడినభూమి శాతం గత ప్రణాళికల్లో 14 నుంచి 25 శాతానికి పెరిగిందని ఆమె వివరించారు.

నీటిపారుదల శక్తిని వినియోగించు కొనటానికి దనేమీ ప్రధాన అవరోధంగా వుంటున్నదని శ్రీమతి గాంధి చెప్పారు. పరిమిత మైన వనరులలోపే నీటిపారుదల శక్తిని వినియోగించు కోటానికి భారీనిధి యింత నీళ్లు పొర్లాలు కనుగొనగలరని కనుగొనాలనీ, ఆమె అన్నారు. ఈ పని తేలిక కాకపోయినా, చేయవలసి వుంటుందన్నారు.

భూగర్భ నీటి వనరులను వినియోగించు కొనవలసిన అవసరాన్ని ప్రస్తావిస్తూ, గంగానదిపై తాజాల్లో ఈ పని జరిగి వున్నట్లయితే బీహార్, ఉత్తరప్రదేశ్‌లలో ప్రస్తుతం కనిపిస్తున్న కష్టాల పరిమాణం తగ్గివుండేదని ఆమె పేర్కొన్నారు.

ప్రతిచోటా, అలాగే జిల్లాల్లోకూడా నీటిని పొదుపు చేసేందుకు శ్రద్ధవహించాలని ఆమె చెప్పారు.

గ్రామాలకు చౌకగా విద్యుత్ సరఫరా చేయడంలో మార్గదర్శకంగా వ్యవహరించిన మద్రాసును ఆమె అభినందించారు.

బీహార్ నీటి పారుదల శాఖమంత్రి శ్రీ చంద్రశేఖర్‌సింహ ప్రధానికి కృతజ్ఞతలుతెలుపుతూ ప్రణాళికలో ప్రాధాన్యాలు కేటాయించే టప్పుడు నీటిపారుదలకు లభించే నిబంధనలు ఎంతగానో సహాయపడ్డాయని కూడా అయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

తాష్కెంట్ ఒడంబడిక అమలు

ప్రావదా విలేఖరి ప్రకటన

విజయవాడ, మే 12 : పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరా చేయటంలో రష్యా ఉద్దేశం పాకిస్తాన్‌ను భారతదేశానికి యుద్ధ ప్రమాదం పిల్చలుటానికి కాదు అని ఢిల్లీ లోని సోవియట్ యూనియన్ వైద్య సంఘ భవనంలో భారత—రష్యా సాంస్కృతిక సంఘం అధ్యర్యాన జరిగిన సభలో ప్రావదా పత్రిక మద్రాసు ప్రాంత విశేషాలు శ్రీ బి. డి. సెరిబ్రియాకోవ్ వివరించారు.

రష్యా అన్ని రంగాలలోను శాంతిని కాంక్షిస్తున్నదని జరుగబోవు రష్యా—పాకిస్తాన్ సంప్రదింపులలో ముఖ్య అంశం బహుశా తాష్కెంట్ ఒడంబడిక అమలు పరచటం కావచ్చు అని ఆయన తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

పాకిస్తాన్‌కు తమ దేశంతో దవత్య సంబంధాలు ఉన్నాయి కాబట్టి వారు కోరిన సహాయం చేయటం తప్పనిసరి అవుతుందని కూడా ఆయన విశదం చేశారు.

వియత్నాంలో ప్రబలు యుద్ధాక్రమణను ఎదుర్కొనేందుకు స్వాతంత్ర్యం కోసం పోరాటం సాగిస్తున్నారు కాబట్టి దేశ స్వాతంత్ర్యం కోసం యుద్ధాక్రమణను తొలగించుకోవటానికి జరిగే ప్రజా పోరాటాలకు చెకోస్లొవేకియా రష్యా బలపరచక తప్పదని కూడా ఆయన ప్రకటించారు.

ఈ సమావేశంలో మద్రాసులోని రష్యా కాన్సులేటు కార్యాలయం సాంస్కృతిక శాఖాధికారి శ్రీ వి. ఎ. లొమాన్సోవ్ కూడా ప్రసంగించారు. శ్రీమతి లొమాన్సోవ్ కూడా ఈ సభకు హాజరైనారు.

సంఘ అధ్యక్షులు శ్రీ వి. వి. కృష్ణారావు సభకు అధ్యక్షత వహించి అతిథులకు పరిచయం చేశారు. సంఘ కార్యదర్శి శ్రీ వై. వి. రావు కృతజ్ఞతాపూర్వక సమర్పణ చేశారు.

త్వరలో పంజాబ్ మంత్రివర్గ విస్తరణ

కాంగ్రెస్ పార్టీనుంచి ఇంకా కొందరు చేరిపోగల అవకాశాలు

సిమ్లా, మే 12: పంజాబు మంత్రివర్గంలో మరి కొందరు కొత్త మంత్రులు త్వరలో చేరుతారని తెలుస్తున్నది. నేడు ఉదయం విధాన పరిషత్తులో ప్రాతః సమావేశంగా జరిగిన సభ ప్రకారం జనసంఘ సభ్యుడు శ్రీ కృష్ణలాల్ మంత్రివర్గంలో చేరగలరని భావిస్తున్నారు.

అలాగే మంత్రివర్గ విస్తరణ సమస్యపై అధికార పక్షపైన సలహాలు, విధాయక సభలో సభ్యులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. వారు విధాన పరిషత్తు సభ్యుని బదిలీ మాత్రమే మంత్రివర్గంలో చేర్చుకుంటే సరిపోతుందని భావిస్తున్నారు. మరి కొందరు అకాలీ పక్షాన్ని సంతృప్తి పరచడానికి ఇంకా కొందరిని చేర్చుకోవడం సరైనదని పలికినట్లు తెలుస్తున్నది. అలాగే కాంగ్రెసు పార్టీనుంచి మరి కొందరు చేరికకొరకు మంత్రివర్గ విస్తరణకు సన్నిహిత సంబంధం కలవారిని పరిశీలకులు భావిస్తున్నారు. అప్పుడే శ్రీ సింగారాసింగ్ తాను విధాయక సభలో చేరుతున్నట్లు ప్రకటించారు. కనీసం డజను మంది కాంగ్రెసు సభ్యులు పార్టీనుంచి వీరిపోయి అధికార పక్షంలో చేరిపోగలరని భావిస్తున్నారు. ఇదే సందర్భమైతే సరుగురైదు మంది కొత్త మంత్రులు కాగలరట. విధాన పరిషత్తులోని కాంగ్రెసు సభ్యులు కూడా పార్టీనుంచి వీరిపోగలరని అభిప్రాయపడుతున్నారు.

కాంగ్రెసు సభ్యులు ఇలా విడిగా అధికార పక్షంలో చేరడం పట్ల అతీవాద, మితవాద కమ్యూనిస్టు వర్గాలు ఆందోళన చెందుతున్నవి. ముఖ్యమంత్రి శ్రీ సుర్జీత్‌సింగ్ కూడా కాంగ్రెసు పార్టీలో "వెల్లడ"గా అధికార పక్షంలో చేరడాన్ని ఇష్టపడనట్లు తెలుస్తున్నది. (యు. ఎన్. ఐ.)

తెనాలిలో అజ్ఞాత యువతి ఆత్మహత్య

తెనాలి, మే 11 : తెనాలి పురపాలక సంఘ కార్యాలయాల మేడలో నివసించుచున్న అజ్ఞాత యువతి, కిటికీకి ఉరి వేసు కొని 23 వ తేదీ 7—5—67వ తేదీ ఉదయం 10 గంటలకు తన గదిలో పరంధామయ్య పార్కు నివసించుచున్నట్లు కనుగొనబడింది. ఆమె గుర్తుపట్టి వారికి తెలియ పరచుట కొరకు పత్రికా విలేకరులు శ్రీ కె. పి. సుబ్రహ్మణ్యేశ్వర్రావు నివేదించిన అనుసరించి తమ ఉత్సాహాన్ని కారణం పురస్కరించుకొని బాధ్యులు నారు. మీరు పై విధంగా చేయటంతో తాము అత్మ హత్య చేసుకున్నారని గుర్తించగా ప్రాసిక్యూషన్ ద్వారా రుజువవుతుంది, ఆ అమ్మాయి తెనాలి జనరల్ ఆసుపత్రిలో మీ ప్రతిబింబం కెమెరా తీసినట్లు అయినట్లు కూడా ఆ అమ్మాయి పరిచయస్థులారు, గురజాలలోను, తిరువన్నామలైలో, మెంబరు పట్టణాలలో నివసించి తెనాలికి వచ్చినట్లు, ఆ అమ్మాయి గతిని శోధించగా చాలా ఉత్తరాలు స్నేహితుల నుండి వచ్చినవి దొరికినవని, తెలుగులోను ఇంగ్లీషులోనుండక్కరగా వుదారపుంత్రిగా రాసిన యువతిగా పోలీసు వారు కథనం ప్రకారం తెలిసినది. ఆత్మహత్య చేసుకున్నట్టు పంచాయితీ నిర్ణయం జరిగిన మీదట ఆమెకు సంబంధించిన బంధువులెవ్వరూ లేని కారణాన శవాన్ని భస్మీపటం చేశారు. ఆ అమ్మాయి ప్రాణిత ఉత్సాహం దుస్తులకి వేలి పుస్తకంలో ప్రాయబడిన దుస్తులకి సాక్ష్యం కలదో లేదో కనుగొని నివేదిక పరీక్షార్థం పంపబడినది. పోలీసు వారు యీ విషయంలో యింకా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. (స్వ. వి)

—:o:—

రైతుల సేవలో ఆత్మార్పణం

సంతాప సభలో పద్మశ్రీ గూడూరు వెంకటాచలం సేవా ప్రశంస

విజయవాడ, మే 12 : ఖాత పెద్ద ఉద్యోగం చేసినా, యింత కాలం రైతులకు సేవ చేసిన డా. గూడూరు వెంకటాచలంగారికి మరణం అనంతరం మిగిలింది 'పద్మశ్రీ' మాత్రమే, అని, వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయవలసిన బాధ్యత రైతులందరి మీదఉంది అని, ఆదివారం నిష్పక్ష సేవాతత్పరుడు, త్యాగి, శ్రేష్ఠ సాహసాలు కలిగిన వ్యక్తి, మానవ సంబంధాల నిష్ఠుడు తెల్పిన ఆదర్శమూర్తి అని, యీ సాయంకాలం 'వేమనల్ పీఠ్' కార్యాలయం కార్యాలయం మేడమీద జరిగిన సంతాప సభలో పలువురు ప్రసంగించారు.

రైతులకు గొప్పగా ఆర్థిక పటుత్వము తెచ్చిన దివ్యమూర్తి కుటుంబానికి సహకారం ఆధారం కూడాకుండా రైతుల సేవలో ఆత్మార్పణం చేసిన మహాపురుషుడు అని కూడా కొందరు ప్రశంసించారు.

శ్రీ పడ్డి కోటిశ్వరరావు యీ సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు అప్పారావు మన్నార్ వెంకట కృష్ణారావు, నార్ల వెంకటేశ్వరరావు, కె. వెంకటేశ్వరరావు, డా. ఉప్పులపాటి వెంకటరత్నం ప్రసంగించారు.

సంతాప తీర్మానాన్ని శ్రీ అన్నే రాజమన్నార్ వెంకట కృష్ణారావు ప్రతిపాదించారు. సభ్యులందరు ఒప్పుకోగా సంబంధి తీర్మానాన్ని ఆమోదించారు.

—:o:—

దుగ్గిరాల భూమి తనఖా బ్యాంకు

అధ్యక్షులుగా సిమ్మగిడ్డ రవీంద్రనాథ్ చౌదరి ఎన్నిక

తెనాలి, మే 11 : తెనాలి తాలూకా దుగ్గిరాల భూమి తనఖా బ్యాంకుకు అధ్యక్షులుగా శ్రీ సిమ్మగిడ్డ రవీంద్రనాథ్ చౌదరి గారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. లోగడ సదరు బ్యాంకు అధ్యక్షులుగానున్న శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావుగారు మంత్రిగా వెళ్లినందున అధ్యక్ష పదవికి రాజీనామా యిచ్చినందున ఖాళీ ఏర్పడినది. (స్వ. వి)

బీహారు క్షామ పీడితులకై 2500 బస్తాల వడ్లు సేకరణ

గుంటూరు జిల్లాలో శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావు కృషి

తెనాలి, మే 10: తెనాలి, కుర్లి తాలూకాలలో అనేక గ్రామాలలో ఏర్పడుచున్న బీహారు క్షామ పీడితుల సహాయార్థం 2500 బస్తాల వడ్లను రాష్ట్ర ఎక్సైజు శాఖ మంత్రి శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావు సేకరించారు.

గుంటూరు జిల్లా కైగో మిల్లర్లు సుమారు 500 బస్తాల ధాన్యం విరాళంగా యిచ్చారు. వడ్లను ఉచితంగా మరపట్టుటకుగాని, కొత్త గోనెసంచులను తీయుటం ఏర్పాటుకై సహాయ చేయుగలమని కూడా యీ సంఘం వాగ్దానం చేసింది. గ్రామాలనుండి వడ్లను తెనాలికి ఉచితంగా రవాణా చేయుగలమని తెనాలి లారీ యజమానుల సంఘం వాగ్దానం చేసింది.

తెనాలి పత్రికల సంఘం బీహారు క్షామ పీడితులకై 250 పీరెలు 100 దోసిలులను విరాళంగాయిచ్చారు. తెనాలి మండల పత్రికల సంఘం 100 పీరెలు, దోసిలులు విరాళంగా యిచ్చారు.

విరాళాల వసూలు ప్రత్యేక కాంగ్రెసు సంఘం ఆధ్వర్యాన జరిగినది.

—:o:—

మాంటుసరి విద్యాలయ సహాయం

విజయవాడ, మే 12 : బీహారు రాష్ట్ర క్షామ బాధితుల సహాయార్థం యిక్కడి పిల్లల మాంటుసరి విద్యాలయం ఉపాధ్యాయులు రు 104ను, విద్యార్థినులు రు 47లు మొత్తం రు 151లు విరాళం యివ్వటానికి నిర్ణయించారు.

ఇదికాకలాగులు వెళ్ళర్లు, బాడీలు, చీరెలు, గౌనులు మొదలైనవి కూడా కొన్ని సేకరించారు.

జిల్లా కలెక్టరు శ్రీ జయకర్ పి. శాస్త్రిగారి సమితి యీ సహాయాన్ని బీహారు బాధితులకు స్థానిక రెడ్‌క్రాసు సంస్థ ద్వారా అందచేస్తున్నారు.

క్షామ పీడితులకు తోడ్పడండి

మంత్రి రామలింగారెడ్డి విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

అమలాపురం, మే 11 : బీహార్ క్షామ పీడితుల సహాయార్థం ధాన్యం పత్రికల విరాళంగా ఇవ్వవలసిందిగా అమలాపురం, ముమ్మిడివరం పంచాయితీ సమితులు సర్పంచులకు దేవాదాయ మంత్రి శ్రీ కుంచరాజు రామలింగరాజు విజ్ఞప్తి చేశారు. అమలాపురం పంచాయితీ సమితి అధ్యర్యాన సుబ్బరాజు భవనంలో విద్యార్థులకు సహకారంతో ఆయన ప్రసంగించారు. ఆ సాయంగం పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ డి. ఎస్. నాయుడు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు మూకల వెంకటేశ్వరం, కె. ప్రభాకరరావు, బి. ఎ. రమణయ్య ఎం. ఎల్. ఏలు కూడా ప్రసంగించారు. ప్రతి పాకు రెండు బస్తాల ధాన్యం ఇచ్చారు. దాదాపు 2232 బస్తాల ధాన్యం ఉభయ సమితుల పంచాయితీ అధ్యక్షుల మధ్య విరాళంగా లభించాయి.

ఘంట్ముడివరం సమితి అధ్యక్షులు శ్రీ ఆకాసం చిట్టిబాబు, శ్రీ టి. సుబ్బారావు (బి. డి. వో) శ్రీ పి. అబ్బన్న ఆర్. డి. వో., ఎం. పోలు జూలు ఆనే బాబాయి శ్రీ ఎస్. రామభద్రరాజు, శ్రీ పల్లా వెంకట్రావు, శ్రీ ఎ. పాపారావు, శ్రీ గంటి రాంగోపాల్ ప్రభృతులు సహకారానికి హాజరయినారు.

పర్‌పంచల తరపున తాండూరువల్లి సర్పంచ్ ఎల్‌డి. అబ్దుల్ హుస్సేన్ మంత్రిని పుష్పమాలాలంకృతులను చేశారు. శ్రీ డి. ఎస్. నాయుడు వందన సమర్పణ చేశారు.

కరంచంద్ చబీల్ దాస్ & సన్

1,438, టంకసాల వీధి, మద్రాస్-1.

తమ సగల వ్యాపారమును మరల తేది 15 మే నెల 1967 నుండి ప్రారంభించుచున్నామని సరితో సమర్పూర్వకముగా ప్రకటిస్తూ, తమ ఖాతాదారులందరి నుండి సంపూర్ణ సహకారములను పొంద కోరుచున్నారు.

నోటిఫికేషన్

మెస్సర్స్ ఖిద్‌రాజ్ మోటార్స్ (ప్రైవేట్) లిమిటెడ్,
123, పుంథోర్ రోడ్, మద్రాసు—6 వారు

తేది 20—5—67 నుండి వెల్లూరు జిల్లాకు తమ హిందుస్థాన్ మోటార్సు, అంబాసిడర్ కార్లు మరియు జీపర్స్ ట్రక్కులకు సబ్ డీలర్లుగా—

మెసర్స్ శుభోదయ ఆటోమొబైల్స్, రత్నశేఖర్‌రోడ్, వెల్లూరు

వారిని నియమించితిమని ప్రకటించిన మిక్కిలి సంతోషించుచున్నారు.

ఖిద్‌రాజ్ మోటార్స్ (ప్రై) లిమిటెడ్, మద్రాసు-6

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

ఈ దిగువ నుదహరించిన పనులకు 1967 మే 22 సోమవారం 13—00 గంటల వరకు ఈ దిగువ సంతకం చేసిన వారు సీలువేసిన టెండర్లను కోరుచున్నారు.

వ. నెం.	పని వివరణ	ఉజ్జాయింపు మొత్తం	చెల్లించవలసిన ధరావత్తు మొత్తం
I (1)	పి. డబ్ల్యు. బి/ఎల్‌పిజ/ఎఫిఎల్/ఎస్. పి. పశ్చిమబెజవాడలో విజయవాడ—లింగంపల్లి స్టేషన్ల మధ్య అన్ని పెరిగ్రాస్ స్టేషనుల మధ్య ఆరాలలో రాయల్టీ ఏజెంటుతో సహా 1½" పరిమాణం గల రాతి కంకరతో కొట్టిన లేదా మెషీన్‌తో కొట్టిన కంకర లేదా రాతి ముక్కలను సేకరించి రైల్వే ప్రదేశంలో నిల్వచేయుట.	5663.36M3 (2,00000ఘ.అ)	రు1937/—
(2)	నాగల్‌పల్లి—లింగంపల్లి స్టేషనులమధ్య 1½" పరిమాణం గల కంకరను రైలు మార్గం వెంట ఎత్తు ఎక్కడం తూరం తీయకు పోవడం అంకు ఎత్తుకోవడం దించడం.	5663.36M3 (200000ఘ.అ)	
II (1)	విశాఖపాడ్ స్టేషన్‌యార్డ్‌లోగల మూడంతోను రాయల్టీ ఏజెంటుతోను సహా 1½" గేజు గల చేతితో కొట్టిన లేదా మెషీన్‌తో కొట్టిన కంకర లేదా ఇసుక రాతి కంకరను సమ్మిళితచేయడం మరియు రైల్వే ప్రదేశంలో నిల్వచేయడం.	12034M3 (424970ఘ.అ)	రు3,745/—
(2)	విశాఖపాడ్ స్టేషనుయార్డు వద్ద 1½" పరిమాణం గల రాతి కంకరను ఇటి/సోల్/ట్రాక్ ఫిల్లింగ్ వ్యాగన్లలోకి లోడ్ చేయుట.	12034M3 (424970ఘ.అ)	

పనిలోపల ప్రతి అటుటను దేవికజీ వేర్వేరు టెండరు.

పంపిణీ పనులకు రూ. 2 (రెండు రూపాయలు మాత్రము) విలువ గల టెండరు పారం ఈ దిగువ సంతకంచేసిన వారినుండి 13—5—67 వరకు పోస్టు ద్వారాను 20—5—67 వరకు వ్యక్తిగతంగాను పొందవచ్చును.

డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్)
సికింద్రాబాద్

కామన్వెల్తు, ఆశియా దేశాల ప్రయోజనాలు విస్మరించరాదు

సమిష్టి విపణిలో చేరబోయే బ్రిటన్‌కు భారత్ హెచ్చరిక

లండన్, మే 12 :

సమిష్టి విపణిలో సభ్యత్వంకోసం సంప్రదింపులు జరిపేముందు కామన్వెల్తులోని ఆశియా దేశాల ప్రయోజనాలను కూడా కొంత యోచించవలసిన అవసరాన్ని బ్రిటన్‌కు భారత్ చెప్పజూస్తున్నది.

బ్రిటన్‌లో తాత్కాలిక హైకమీషనర్‌గా వుంటున్న శ్రీ పి. యన్. కౌల్ మిన్న మొన్న కూడా బ్రిటిష్ విదేశాంగశాఖ కార్యాలయానికి కామన్వెల్తు వ్యవహారాల కార్యాలయానికికూడా వెళ్లారు. ఆధునిక బ్రిటన్ సమిష్టి విపణిలో చేరదల్చుకున్న దృష్ట్యా ఆసియా దేశాల పరిస్థితి మేమిటో వివరించమని కోరడానికి వెళ్లారని భావింపబడుతున్నది.

మొన్నకామన్స్ సభలో ప్రధాని హెరాల్డ్ విల్సన్ సమిష్టి విపణి—బ్రిటన్ అనే విషయం ప్రస్తావించారుకాని కామన్వెల్తు సభ్యత్వంగల ఏసియాదేశాలగురించి ఏమీ పేర్కొనలేదు. ఈ విషయాన్నే లేబర్ పార్టీ అధికారుల దృష్టికి తెచ్చారు.

అయితే బ్రిటన్ సహజంగా ఆసియాదేశాల ప్రయోజనాలను పరిరక్షిస్తుంది అని బ్రిటిషు వర్గాలవారన్నట్లు తెలుస్తోంది.

కామన్వెల్తు ఆసియా దేశాల వ్యాపారానికి దెబ్బ రాని తీరున ఒక విస్తృత వైశాల్య ప్రకటన చేయవలసి వస్తే ఐరోపా సమిష్టి విపణిలో బ్రిటన్ చేరే ప్రయత్నాలు చేయడంగా పై కనిపించేటట్లు సుస్పష్టం చేశారు.

నాగభూమి సరిహద్దు సమస్య

కోహిమా, మే 12—అస్సాం నాగభూమి సరిహద్దు సమస్యను కొన్ని వర్గాలలో పెద్దగా లేవనెత్తున్న దోరణి పట్ల నాగభూమి ముఖ్యమంత్రి శ్రీ టి. ఎస్. అంగామి విచారం వ్యక్తపరచారు.

ఉద్రిక్తతను నెమ్మదింపజేసి కల్లోలాన్ని రేపకుండా నివారించడానికి నిన్నటి వరకు చెందిన కొన్ని వర్గాలు పరిస్థితిని రెచ్చగొట్టడానికి సిద్ధపడినట్లు తేలినప్పటికీ నిన్నటి నుండి పరిస్థితి శాంతియుతంగా పరిష్కరింపబడుతూన్నదని ఆయన అన్నారు.

భారత పతాక మహోన్నతస్థాయి

డా జాకిర్ గెలుపుపై శ్రీ లంక పత్రిక ప్రశంస

కొలంబో, మే 12 : విశ్వ భారత త్రివర్ణ జాతీయపతాకం ఆదివిశ్వమంతటా ఎగురుతూ ఉన్నదనే, దానిని బట్టి, గౌరవస్థాయి అనునది మరింత ఎక్కువైనదనీ, కారణం భారత్‌లోని మైనారిటి వర్గానికి చెందిన డా. జకీర్‌హుస్సేన్‌ను రాష్ట్రపతిగా ఎన్నుకోడం జరిగిన రోజే నిన్నటినేని "సిలన్ డైలీ మిర్రర్" పత్రిక సంపాదకీయం వ్రాసింది.

డా. జకీర్‌హుస్సేన్ విజయం ఉన్నతమైన నిలువలకు, పవిత్రతకు చిహ్నమని ఆ పత్రిక పేర్కొన్నది.

అంతేకాదు ఇట్లాంటిది శ్రీలంకలో జరుగగలదా? ఒక ముస్లిం లేదా ఒక తమిళుడు శ్రీలంకలో అత్యున్నత స్థానం అలంకరించగలడా? అని అక్కడి విధానాలనుకూడా ఆ పత్రిక విమర్శించింది.

శ్రీలంకలో పైనారిటి వర్గాలు రెండవ తరగతి పౌరత్వపు బాధ్యతలు కట్టుకొని, పుట్టి నదాది గిట్టునంతవరకు బ్రతుకుతారు. భారత్‌లో అందరికీ ఒకే పాఠం. అని ఆ పత్రిక శ్లాఘించింది.

పుష్పించదగిన నిన్నటినాడు చెందిన కొన్ని వర్గాలు పరిస్థితిని రెచ్చగొట్టడానికి సిద్ధపడినప్పటికీ నేడు పరిస్థితి శాంతియుతంగా పరిష్కరింపబడలేదు అన్నారు.

సర్వే, సెటిల్మెంట్ శాఖ సిబ్బంది

750 మందికి పై తగ్గింపు

హైదరాబాద్, మే 11 : సర్వే, సెటిల్‌మెంటు శాఖకు చెందిన 750 మందికిపైగా సిబ్బందిని మే 1వ తేదీన ఉద్యోగాలనుంచి తొల

కళాశాల విద్యార్థులకు ఐచ్ఛికంగా ఎన్. సి. సి.

అంతర్ విశ్వవిద్యాలయాల బోర్డు సూచన

హైదరాబాద్, మే 12 :

కళాశాలలో విధిగా ఎన్. సి. సి. లో చేరాలన్న నిబంధనను సడలించి, ఐచ్ఛికంగా చేరవచ్చునే ఏర్పాటు జరగాలని అంతర్ విశ్వ విద్యాలయాల బోర్డువారు కేంద్ర రక్షణశాఖ వారికి సిఫార్సు చేశారు.

ఈ విషయంలో కేంద్ర రక్షణ శాఖకు, అంతర్ విశ్వవిద్యాలయాల బోర్డుకు మధ్య సుదీర్ఘమైన ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నట్టు తెలియవచ్చింది.

1963 లో చైనా దురాక్రమణ సందర్భంలో కళాశాల విద్యార్థులు ఎన్. సి. సి. లో విధిగా చేరాలని లగేశించారు. ఇప్పుడీ నిబంధనను సడలించాలని అంతర్ విశ్వ విద్యాలయాల బోర్డు సూచించడంలో, దేశంలో మారుతున్న పరిస్థితులను, వ్యయానికి తగిన ప్రతిఫలం కనిపించక పోవడాన్ని ఉదహరించారట.

విధిగా ఎన్. సి. సి. లో చేరాలన్న నిబంధనవల్ల తగినన్ని ఫలితాలు కనిపించడంలేదని విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు, విద్యా సంస్థ ఉన్నత అధికారులు కూడా తెలియ జేశారట. ఎన్. సి. సి. శిక్షణలో అభిరుచికల విద్యార్థులు మాత్రమే చేరాలన్న ఏర్పాటును సూచించారట.

అదీకాక ఎన్. సి. సి. శిక్షణ పొందిన తర్వాత, చురుకుగా సర్వీసులో చేరే వారి నిష్పత్తి కూడా అంత హెచ్చుగాలేదు. ఎన్. సి. సి. అనేది సైనిక శిక్షణకు అనుబంధము లేదా ప్రత్యామ్నాయం కాక పోవడమనే దానిని గురించి కూడా ఈ సందర్భంలో పేర్కొనడం జరిగిందట. (యు. ఎన్. ఐ.)

—:o:—

మార్కెట్ ధరలు

హైదరాబాదు మార్కెట్

హైదరాబాద్, మే 13 : కె. జయప్రకాశరావు అండ్ కంపనీ ఉమ్మడ్‌గుంజి హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు
2. చస్తా జొన్నలు
3. పచ్చ జొన్నలు
4. వసువు 164–166
5. కందులు 114–116
6. ఎర్రకందులు (చిన్నవి) 105–112
7. పెసలు 135–142
8. మినుములు 162–167
9. సంకలు
10. శనగలు 146–147
11. ఉలవలు 57–61
12. బెల్లము 130–150
13. మిర్చి 235–300
14. చింతపండు 230–305
15. ఉల్లిగడ్డ 14–22
16. గోధుమలు 125–140
17. ఎర్ర గోధుమలు 118–120
18. తుక్క గోధుమలు 120–122
19. కుసుమలు 105–110
20. నువ్వులు 245–250
21. ఇలాతి పలుకు చిన్నది. 153–165
22. ఇలాతిపలుకు పెద్దది 230–265
23. ఆముదాలు 130–132
24. ప్రత్తి గింజలు 80–82
25. మంచిమానె 42–42 50
26. పెద్ద కందిపప్పు 149–155
27. చిన్న కంది పప్పు 133–145
28. మినపప్పు 211–214
29. పెసపప్పు 180–185
30. శనగపప్పు
31. సిరిశనగపప్పు 160–165
32. లంకపప్పు
33. ధనియాలు 170–210
34. ఇలాతికాయ 120–140

హైదరాబాదు వెండి మార్కెట్

హైదరాబాద్, మే 13 : ముద్రాస్ రాయపురంగారి చంద్రయ్య, వెండి బంగారం, వరుకులు, సిద్ధియాంచిర్ బజార్, హైదరాబాద్, పోస్ట్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 355.00
2. వెండి 10 గ్రాములు రు. 3 65

మద్రాసు మార్కెట్ వెండి ధరలు

మద్రాసు. మే 13

వెండి కిలోగ్రాం రు. 365–00

వెండి చిల్లర ధర 10 గ్రాములు రు. 3–7

బంగారం (14 కారెట్లు)

1 గ్రాము రు. 10.00

నగలబంగారం (22కారెట్లు)

1 గ్రాము రు. 17.00

వేరుశనగనూనె

మద్రాసు గడ్డంగివిధి పద్ధతిగా 100కిలోగ్రాములు రెడి రు. 418–00

వేరుశనగ కాయలు

80 కిలోగ్రాములు రు. 154–00

ఆముదం

100 కిలోగ్రాములు తెరువబడినవి రు. 325–00

కొబ్బరి నూనె

క్వాలిటీ రు. 75–50

ఆలెప్పీ రు. 75–00

రాజా రు. 75–00

వేరుశనగ పిండి

72 కిలోల బస్తా రు. 46–50

Printed and Published for Nagesware Rao Estates Private Ltd by S Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada-3 Editor : S Sambhu Prasad Phone : Vijayawada 5667 5226.



భారత ప్రభుత్వం రసాయనపు ఎరువులు, క్రిమి సంహార మందులు మొదలయిన వాటిని దిగుమతి చేసుకొనడానికి అమెరికా ఇచ్చిన 99 కోట్ల ఋణం ఒడంబడికపై అమెరికా రాయబారి శ్రీ చెస్టర్‌బవుల్స్ భారత ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎస్ జగన్నాథన్ సంతకాలు చేశారు.

భారత్‌పై ఐరోపా విపణి ప్రభావం

శ్రీ బిర్లా హెచ్చరిక

లండన్, మే 12 : బ్రిటన్ ఐరోపా సమష్టి విపణిలో చేరడంవల్ల భారత, జపాన, ఇపుడు పరిశ్రమలకు, మరి కొన్ని చిన్న పరిశ్రమలకు నష్టం సంభవించగలదని భారత వాణిజ్య పండితుల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. బిర్లా ఇక్కడ హెచ్చరించారు.

బ్రిటన్‌లోని భారత వాణిజ్య మండలిలో శ్రీ బిర్లా ప్రసంగిస్తూ కామన్‌వెల్త్ రక్షణ ఏర్పాట్లు వున్న భారత సరుకుల సుంకాలు లేని విధంగా ఉన్నంత వరకే విపణిలో వీరికయినాకి అవుతుందని బ్రిటన్ సంపాదించడం అవసరమని కూడా ఆయన అన్నారు.

భారత్ ఎగుమతులలో 40 శాతం బ్రిటన్ దిగుమతి చేసుకుంటున్నందున, త్వరలో సమ్మిళిత సంస్థ కంపెనీలు బ్రిటన్ గిరాకీకి అనుగుణంగా ఉత్పత్తి ఏర్పాట్లు చేసుకొని వున్నాయని, బ్రిటిష్ మార్కెట్ లేనప్పుడు ఈ చిన్న కంపెనీలన్నీ నష్టపోగలవని కూడా ఆయన హెచ్చరించారు.

భారత్—యుగోస్లావియాలవలెనే బ్రిటన్, భారత్‌లు సమష్టిగా కొన్ని కార్యక్రమాలు చేపట్టవలసివుంటుంది. కొన్ని భాగాలు బ్రిటన్‌లోనే, కొన్ని భారత్‌లోనూ తయారు చేసుకొనే ఒప్పందాలకు రావచ్చునని కూడా ఆయన అన్నారు. ఎరువులు, యంత్రాలకు సంబంధించిన పరిశ్రమలు భారత్‌లో నెలకొల్పడంలో బ్రిటిష్ కంపెనీలకు నేటికీ తగిన అవకాశాలు కలవని కూడా ఆయన వివరించారు. (యు. ఎన్. ఐ.)

—:o:—

క్రీడారంగం

ఇటాలియన్ టెన్నిస్ పోటీలు

మూడవ రౌండులో కృష్ణన్ విజయం

రోమ్, మే 12 : ఇప్పుడు జరుగుతున్న ఇటాలియన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలలో మూడవ రౌండులో నేడు భారతీయ ఆటగాడు రామనాథన్‌కృష్ణన్ అద్భుతంగా ప్రాన్సిస్కోగొంజాలెస్‌ను ఓడించారు. స్కోరు 6–4, 6–3, 6–1.

టెంట్ క్రికెట్ పోటీ

కంటర్‌బరీ, మే 12 : భారత క్రికెట్ జట్టుకు కెంట్ క్రికెట్ జట్టుకు జరుగుతున్నపోటీ రోజు రెండవరోజున భారతజట్టు గాస్. హాథ్ ఎండ్‌సంగ్ పట్టుదలతో బ్యాటింగు చేయటంవలన పరుగు జట్టుకు ఫాలో ఆన్ తప్పిపోయింది. అతడు 36 పరుగులుచేసి అవుట్ కాలేదు. పరుగు జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 173 పరుగులు చేసింది. అంతకుముందు కెంట్ తన మొదటి ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లకు 376 పరుగులుచేసి డిక్లేర్‌చేసింది.

పులి వెందులలో టోర్నమెంట్టు

పులివెందుల, మే 10 : రాయలసీమ ఆటలపోటీలు పులివెందులలో 26–5–67 నుంచి 28–5–67 దాకా నిర్వహింపబడుతాయి. అల్లాలో అందరూ పాల్గొనవచ్చును.

బాడ్మింటన్, వాలీబాలు పూర్తి వివరములకు కార్యదర్శి, పులివెందుల, కడప అల్లాలు వ్రాసి తెలుసుకొనవచ్చును.

—:o:—

విద్యా సంబంధ-ఉద్యోగాలు

(''ఆంధ్రపత్రిక'' ప్రతినిధి)

హైదరాబాద్, మే 12 : నెల్లూరు జిల్లా కలెక్టరుగా శ్రీ పి. వి. ఉలూరు, ఎం. ఎ. పరీక్షలో మీడియం పత్రాన్ని రద్దు అయి ఎస్. సి. ఇ. ఆర్టీ డైరెక్టరుగా శ్రీ రామారావు నియమింపబడ్డారు.

పరకాల్లు కలెక్టరుగా నియమించబడిన శ్రీ రామారావు పాలు ... ఉద్యోగంగా ఉపయోగ పడుతారు.

శ్రీ శేష్, పి. యు. సి. లో సంయుక్త కార్యదర్శిగా ... చేయబడ్డారు.

ప్రధాన ప్రతిపక్ష ప్రతిపత్తికి స్వతంత్రపార్టీ ప్రయత్నాలు

లోక్‌సభలోని ఇండిపెండెంట్లతోనూ, జనసంఘం సభ్యులతో సమాలోచనలు

న్యూఢిల్లీ, మే 13 —రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీ కోకానుబ్యా రావు పోటీలో, దానిపై ప్రతిపక్ష నాయకుల పరస్పర విరుద్ధ అనంతరం, పార్లమెంటులోని అన్ని ప్రతిపక్షాలలో కూడిన సమైక్య ప్రతిపక్ష నిర్మాణ యత్నం, పూర్తిగా విఫలమైనట్టు భావించవచ్చు. అయితే శ్రీ ఎస్. జి. రంగా ఎన్నిక అనంతరం, స్వతంత్ర పార్టీవారు ఇతరులతో కలిసి ప్రధాన ప్రతిపక్షంగా రూపొందడానికి తగిన ప్రయత్నాలు ఇప్పుడు జరుపుతున్నారు.

అన్ని ప్రతిపక్షాలతో కూడిన సమైక్య ప్రతిపక్షం ఏర్పడాలన్న సూచనను ఒక్క సంయుక్త సోషలిస్టు విడిపోయి మిగిలిన అన్ని పార్టీలు తమ విముఖత్వాన్ని పరోక్షంగా వ్యక్తం చేశాయి. విభిన్న పార్టీల భావధోరణులు కల పార్టీలు స్థానిక సమస్యలపై కనీసమైన ఉమ్మడి కార్యక్రమంతో ఏకంగా వ్యవహరించడం సుసాధ్యం. కాని అనేక జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్రీయ సమస్యలు పుట్టు కేంద్రంలో ఇలా వ్యవహరించడం సులభ సాధ్యం కాదు.

వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు పని చేస్తున్న తీరు కూడా ప్రతిపక్ష నాయకులలో నిరుత్సాహం కలిగించింది. కాంగ్రెసు పార్టీనుంచి తమదారి పట్టిన చిలి పార్టీ మినహా, ఇప్పటి దశలో జాతీయ స్థాయికలయిక వాంఛనీయం కాదన్న భావం కూడా వీరిలో కనబడుచుంది.

ఈ దృష్ట్యా ఇప్పుడు లోక్ సభలో తమది ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపు పొందడానికి స్వతంత్ర పార్టీవారు కొత్తగా చేస్తున్న ప్రయత్నాన్ని కూడా గమనించవలసి వుంటుంది.

స్వతంత్ర పార్టీ వారు జనసంఘం, ద్రవిడ మున్నేట్ర కజగం నాయకులతో తమ పార్టీలు సంయుక్త పార్లమెంటరీ పార్టీగా వ్యవహరించడానికి చేసిన సమాలోచనలు విఫలమైనవి. ఈ రెండు పార్టీలు తమ ప్రత్యేకత ప్రతిపత్తిని నిలుపుకోవడం గోరడం ఇందుకు కారణం. స్వతంత్ర పార్టీ నాయకులు చెబుతున్నదానిని బట్టి, కలయిక పరతులు సహేతుకమైనవిగా వున్నాయి. విశేష మయ్యే రెండు పార్టీలకు ఉమ్మడి పార్టీ ఉపనాయకత్వాలు ఇవ్వజూపారు. ఇతర పదవులు పంచిపెట్టడం కూడా సూచించారు. కాని ప్రయత్నాలు విఫలమైనాయి.

ఇప్పుడు కొందరు ఇండిపెండెంట్లతో, వారు స్వతంత్ర పార్టీలో చేరడానికి అవకాశాలను గురించి సమాలోచనలు చేస్తున్నారు. 15 మంది ఇండిపెండెంట్ల మద్దతునున్న శ్రీ ఎరాళి టిక్ శాస్త్రిలో స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. జి. రంగా సమాలోచనలు జరుపుతున్నారు. వీరు చేరినప్పుడు, లోక్‌సభలో స్వతంత్ర పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపు పొందుతుంది. ఇదిలో ఇతర పార్టీలకు సూచించినట్లు గానే ఉమ్మడి పార్టీ ఉపనాయకత్వం ఇవ్వవలసి వస్తుంది. ఈ ఇండిపెండెంట్ల సర్దాన్ని ఇస్తామంటున్నారు.

అయితే శ్రీ ఎరాళి టిక్ శాస్త్రికి భావసమస్య, పాస్పోర్ట్ ఎత్తివేయడం, సైఖ్ గోధ విషయంలో అంతరాలున్నాయి. ఇవి స్వతంత్ర పార్టీ భావాలతో నికీలవించుచుండటమే లోక్ సభలో వాటి వ్యక్తీకరణకు తమ స్వేచ్ఛను శ్రీ శాస్త్రికి ఇవ్వవలసి వస్తున్నది.

స్వతంత్ర పార్టీ పార్లమెంటరీ నిర్మాణ యత్నాలన్నీ శ్రీ సదాశివరావే పర్యవేక్షిస్తున్నారు. శ్రీ రంగా స్వీకరించవలసి వస్తున్నారు. మే 21 న జరిగే సమావేశంలో కొత్త నిర్ణయాలు అమలులోకి వస్తుంది. శ్రీ రంగా పార్లమెంటరీ సమావేశంలో పార్టీ నాయకునిగా శ్రీ మసానీ ఎన్నికయ్యారు. శ్రీ రంగాను శ్రీకాకుళం ఉప ఎన్నికలో పోటీకి అనుమతించినప్పుడు, ఎన్నికైతే పార్టీ నాయకుడుగా వుండాలని, శ్రీ మసానీ ఉప నాయకుడుగా వుండాలని నిర్ణయం జరిగింది.

శ్రీ రంగా పట్ల జనసంఘ సభ్యులలో కొంత సహకారం వుంది. అంటువల్ల జనసంఘ—స్వతంత్ర పార్టీల కలయిక విషయమై కొన్ని ప్రయత్నాలు తిరిగి ప్రారంభం కావచ్చునని భావిస్తున్నారు. (యు. ఎన్. ఐ.)

—:o:—

రాష్ట్ర శాసన సభ బడ్జెటు సమావేశాలు

(''ఆంధ్రపత్రిక'' ప్రతినిధి)

హైదరాబాదు, మే 12— ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్టు సమావేశాలు జూన్ నెల మధ్యలో ప్రారంభం కావచ్చునని నేడిచ్చట తెలియవచ్చింది.

రాష్ట్ర మంత్రిమండలి చేసే సలహాలలో బడ్జెట్టు సమావేశాల ప్రారంభం తేదీని ఖచ్చితంగా నిర్ణయిస్తుంది.

మద్యనిషేధచట్టం సవరణ బిల్లులో పాటించిన అధికార బిల్లులు కూడా ఈ సమావేశాలలో చర్చకు రాగలవని తెలుస్తున్నది.

—:o:—

ఆంధ్ర స్వర్ణకార సమ్మేళన కార్యదర్శి ప్రకటన

విజయవాడ, మే 11: స్వర్ణ నియంత్రణ చట్టాన్ని ఎత్తివేయడం కోసం స్వర్ణకారుల పిల్లలకు ప్రభుత్వము వారు కల్పించిన ఉచిత విద్యా సదుపాయాలను ఈ సంవత్సరమునకు కూడా పొడిగిస్తూ విద్యా శాఖ వారు 67 జి.ఓ. 11వ తేదీన జి. వో. ప్రకటించినట్లు శాఖ కేంద్రమునకు తెలియ జేశారు. దీనివలన పరిధిలోనున్న విద్యాలయములలో చదువుకొనే స్వర్ణకారుల పిల్లలు, తండ్రి స్వర్ణకార వృత్తిలోవుండి చనిపోయి ఇతర రాష్ట్రాలకు సంబంధించిన పోషణలోనున్న వారికి గూడ ఈ ఉచిత విద్యాసౌకర్యములన్నీ పొందే అవకాశం కల్పించబడింది. అని ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సమ్మేళన కార్యదర్శి— శ్రీ సాతల్లి చంద్రశేఖర రావు స్వర్ణకారులకు ఒక ప్రకటన ద్వారా తెలియ చేస్తున్నారు.

—:o:—

గుంటూరు, మే 11 : టీహోర్‌లో కనీ వినీ ఎరుగని క్షామం సంభవించింది. పరిస్థితి హృదయ విదారకంగా ఉంటుంది టీహోర్ ప్రజల సహాయార్థం బియ్యం విరాళంగా ఇవ్వవలసిందిగా రాష్ట్రంలోని విద్యార్థులకు ఆంధ్ర ప్రదేశ్ బియ్యం విద్యార్థుల సంఘం కార్యదర్శి శ్రీ అమృతవిల్లి సుబ్బారావు విజ్ఞప్తి చేశారు.

చిత్రహింసలుపెట్టే బడిపంతులుకు 5 ఏళ్లు శిక్ష

విగ్టన్ (ఇంగ్లాండ్) మే 12— విద్యార్థులను రుబ్బులు బలిపి నెత్తురు కారే దాకా కొట్టిన నేరానికి ఇక్కడ ఒక బడి పంతులికి 5 సంవత్సరముల జైలు శిక్ష విధించబడ్డది.

38 సంవత్సరముల విలియం వైకేర్ లర్డ్ స్థానిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు. పిల్లలను చిత్రహింసలు పెడతాడని ప్రతీతి.

ఒకసారి అతను ఒక బాలుని నున్నంగా పట్టుకుని తన కొలనులో పడేసి, కాలికి చెప్పులు లేకుండా పరుగులు తీయించి ఆనందించినవే లెక్కలేనివి చేయడం జరిగాయి. న్యాయమూర్తి ఈ ఉపాధ్యాయుడు కేవలం తనలోని ''చిత్ర ప్రవృత్తిని'' తృప్తి పరచేటందుకు ఇట్లా చేస్తున్నాడని శిక్ష వేశారు.

శృంగేరీ పీఠాధిపతికి డెల్హీ హూస్సేన్ అభివాదం

నూతన రాష్ట్రపతికి స్వామివారి ఆశీస్సులు

న్యూఢిల్లీ, మే 12—రాష్ట్రపతి పదవిని స్వీకరించనున్న డాక్టర్ జాకీర్ హుస్సేన్, శృంగేరీ పీఠాధిపతి జగద్గురువు శ్రీ శంకరాచార్యులవారిని నేడు ఇక్కడ సందర్శించి, వారి ఆశీర్వాదం పొందారు.

డా. హుస్సేన్, స్వామివారి చరణ సన్నిధిన పుష్పాలు ఉంచి ''మీ ఆశీర్వాదబలమే ఇది. మీ ఆశీర్వాదం కోసం వచ్చాను'' అని అన్నారు. శ్రీ శంకరాచార్యులవారు, డా. హుస్సేన్ శిరస్సు పైకి తమ హస్తం ఎత్తి ఆశీర్వదించారు.

అనంతరం డా. హుస్సేన్, స్వామివారు ఎదిగిన సంస్కృతి పరిరక్షణకు, తమ పాత్ర ఎలా నిర్వహించాలనే అంశాలపై చర్చించుకున్నారు. తరువాత డా. హుస్సేన్ భక్తిభావంతో స్వామి వారి పాదాలు స్పృశించి సెలవు తీసుకున్నారు.

శంకరజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీ శంకరాచార్యుల వారు ఇక్కడకు వచ్చారు. వీరు భారతదేశపు నాలుగు పీఠాలలో ఒకటిగా ఉన్న శృంగేరీ పీఠాధిపతి. వారు 35 వ జగద్గురువులు.

స్వామి వారి సమక్షంలో ఈ ఉదయం 18 మంది బాలురకు ఉపనయనం జరిగింది. శృంగేరీ పీఠం ఈ కార్యక్రమాన్ని ఉచితంగా జరిపించింది.

అనంతరం శ్రీ శంకరాచార్యుల వారు సుమారు 40 మంది సంస్కృత పండితులు పాల్గొన్న ''విద్వత్ సదస్సు''కు అధ్యక్షత వహించారు.

మునిసుశీల్ కుమార్ ఆశీస్సులు

డా. హుస్సేన్, పార్లిమెంటు రోడ్డులోని జైన భవనాని వెళ్లి ముని సుశీల్ కుమార్ ఆశీస్సులు కూడా పొందారు.

జైనముని సాన్నిధ్యంలో డా. హుస్సేన్ 20 నిమిషాలు గడిపారు.

ముని సుశీల్‌కుమార్ డా. హుస్సేన్ శిరస్సుపై తమ హస్తాలను ఉంచి ఆశీర్వదించారు. కొన్ని జైనమత గ్రంథాలు, చందనపూసం ఇచ్చి సత్కరించారు.

''మీరు ఒకసారి పద్దకు రావలసి వస్తుంది. మీ ఆశీర్వాదం కావాలి. మీ ఆశీర్వాదం కోసం వచ్చాను'' అని డా. హుస్సేన్ అన్నారు.

మితవాద కమ్యూనిస్టు మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, మే 12 : రాష్ట్రాలలో కాంగ్రెసేతర మంత్రివర్గాలలోని మితవాద కమ్యూనిస్టు మంత్రుల సమావేశం మే 20 న ఢిల్లీలో జరుగుతుంది. రెండు రోజులు జరిగే ఈ చర్చలలో పార్టీ కేంద్ర నాయకులు కూడా పాల్గొని, మంత్రివర్గాలలో ఇంతవరకు జరిగిన పనిని సమీక్షించి కనీస లక్ష్యాల సాధనకు తీసుకొనదగు చర్యలను గురించి ఆలోచిస్తారు.

—:o:—

కాంగ్రెసేతర ప్రభుత్వాల కృషి

పి. ఎస్. పి. వైఖరి

బెంగుళూరు, మే 12 : రాష్ట్రాలలోని కాంగ్రెసేతర ప్రభుత్వాలను ప్రజాసోషలిస్టు పార్టీ బలపరచాలని చేయదని ఆ పార్టీ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ చెప్పారు.

స్వల్ప విషయాల పేద తగాదాల నివారణకు తమ పార్టీ ప్రయత్నిస్తుందని, ప్రభుత్వాలను బలపరుస్తుందని, కూడా ఆయన అన్నారు. ప్రజాసేవ చేస్తూ పార్టీ విధానాలు ప్రభుత్వం ద్వారా అమలు జరిగేటట్లు చూడడం తమ పార్టీ లక్ష్యం కాగలదని చెప్పారు.

బ్రిటిష్ కవి జాన్ మాసిఫీల్డ్ కాలధర్మం

లండన్, మే 12 : బ్రిటిష్ ఆస్థానకవి జాన్ మాసిఫీల్డ్ నేడు కాలధర్మంచెందారు. ఆయన వయస్సు 88. 1 30 నుంచి ఆయన బ్రిటిష్ ఆస్థాన కవిగా వున్నారు.

సంతానోత్పత్తిలో ముస్లింలతో పోటీ

హిందువులకు పూరీశంకరుల సూచన

బెంగుళూరు, మే 12 :

దేశంలో జనాభా పెరుగుదల అన్ని వర్గాలలో సమస్థాయిలో కొనసాగేందుకు ముస్లింలతో పోటీపడి ఎక్కువ మంది బిడ్డలను కనవలసిందని పూరీ శంకరులు హిందువులకు నేడు సూచించారు.

ఖురాన్‌ను అనుసరించి ముస్లింలకు నలుగురు భార్యలు ఉండవచ్చు. ప్రతి ముస్లిం ఒక్కొక్క భార్యవలన నలుగురు సంతానాన్ని బడయినా, పురో పది పదిహేనేళ్లలో యావద్భారతదేశం తమదేనని పాకిస్తాన్ వారిచే ముప్పు ఏర్పడుతుంది. హిందువులకు ఒకరు కంటే ఎక్కువమంది భార్యలు ఉండే వీలు లేదు కాబట్టి, వారి జనాభా పెరుగుదల అంతగా లేదు. అందువల్ల సంతానోత్పత్తి విషయమై ఈ దేశంలో హిందువులు ముస్లింలలో పోటీపడటం అత్యంతావశ్యకం'' అని కూడా ఆయన అన్నారు.

జగద్గురువు ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ఈ భావాలు వ్యక్తంచేశారు.

ఇలాంటి శిబిరాలు ఒక్కొక్కదానిలోనూ 500 మందికిపైగా భోజన వసతులు కల్పించి వేలాది ప్రాణాలు కాపాడవచ్చునని, వివిధ రాజకీయ పక్షాలు ఈ విషయంలో చొరవ తీసుకొని కృషిచేయట్లయితే, ప్రభుత్వంమీద భారం కొంతవరకు తగ్గుతుందని ఆయన అన్నారు. బీహార్ క్షామపీడితుల సహాయానికి ఉదారంగా విరాళాలు ఇచ్చి, ప్రభుత్వానికి తోడ్పడవలసిందని పర్యటకులకు విజ్ఞప్తి చేశారు.

జనాభా పెరుగుదలను నిరోధించడానికి కుటుంబనియంత్రణం, తదితర సాధనాలను వినియోగించుకున్నదానివల్ల ఆహార సమస్య పరిష్కారంకాదనిపూరీ శంకరులు అభిప్రాయపడ్డారు. ''తినేవారు ఎక్కువవుతే, వారికి ఆహారం సమకూర్చేమార్గాలను అన్వేషించాలి. నాన్న, పుట్టుకలు ఈశ్వరేచ్ఛను అనుసరించి సంభవిస్తాయి. వాటితో మానవునకు నిమిత్తం లేదనికూడా ఆయన అన్నారు.

ఒకే చట్టాన్ని ప్రభుత్వం అన్నివర్గాల, మతాలవారికి వర్తింపజేయలేకపోతే, అలాంటి చట్టాలను చేయకుండా ఉండటం మంచిదని స్వామివారు అన్నారు.

బీహారు క్షామ బాధితులకు తూర్పు గోదావరి సహాయం

కాకినాడ, మే 12 : బీహారు క్షామ పీడితుల సహాయానికి తగిన విధంగా పంచాయతీ సంస్థలు శ్రద్ధచూపాలని మంత్రులు శ్రీ తోట రాంస్వామి, శ్రీ రుద్రరాజు రామలింగరాజు నేడు ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

తూర్పు గోదావరి జిల్లా పరిషత్తు సమావేశంలో ఈ మంత్రులు ఇద్దరు ఉపన్యసించారు. పంచాయతీల మంత్రి శ్రీ రాజు స్వామి ప్రసంగిస్తూ క్షామపీడితులకు సహాయ చేయడంలో పంచాయతీ సంస్థలు వెనకపడరాదన్నారు. ధర్మాదాయ మంత్రి శ్రీ రామలింగరాజు ప్రసంగిస్తూ ప్రజాప్రతినిధులు క్షామ బాధితులకు ఎంతోనా సేవ చేయవచ్చునని అన్నారు. దేవస్థానాలు నాలుగువేల టన్నుల పప్పు సేకరించాయని, మరొక వెయ్యి బస్తాలు సేకరించగలమనే ఆశ కలదని, ల్యాకు నిల్వయించిన కోటా 2 00 బస్తాలు అయినప్పటికి పదివేల బస్తాలు పనులు చేయవచ్చునని అన్నారు.

—:o:—

దేశ భాషల అభ్యున్నతి

హిందీ సాహిత్య సమ్మేళన పథకం

బొంబాయి, మే 12 : అఖిల భారత హిందీ సాహిత్య సమ్మేళన్‌వారు, అన్ని దేశీయ భాషా సన్నిహిత్యాన్ని సాధించడానికిగాను ఢిల్లీ, కలకత్తా, బొంబాయి, హైదరాబాదులలో హిందీ భవన్‌లను త్వరలోనే తగిన సంస్థలను నెలకొల్పగలరని దాని అధ్యక్షుడు శ్రీ సేఠ్ గోవిందదాస్ నేడిచ్చట పత్రికా విలేకరులకు చెప్పారు.

బ్యాంకుల అజ్ఞాయితీకి కాంగ్రెస్‌పార్టీ యత్నం

వర్తక వాణిజ్య వర్గాల అసంతృప్తి

బొంబాయి, మే 12

బ్యాంకింగ్ సంస్థలను సాంఘిక యాజమాన్యం కిందకు తీసుకువచ్చే దర్యలు తీసుకోవాలని కాంగ్రెసు వర్కింగ్ కమిటీవారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ చేసిన తీర్మానం ''అవాస్తవికంగా వుందని పారిశ్రామిక వాణిజ్య వర్గాలు వ్యాఖ్యానించాయి

ఒక వైపున వ్యాపార రంగంపై కొన్ని ఆంక్షలు తొలగించడానికి, వ్యాపార స్వేచ్ఛను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం చేయగా ప్రయత్నిస్తూ, మరో వైపున ఇదో పని చేయడం ... ప్రయోజనకరంగా ప్రయోగించడం నిజంగా ... కూడా కర్తవ్యాలు వస్తున్నవి.

ప్రస్తుతం దేశంలో పెట్టుబడి అనేది లేదని, ఎందువల్ల పెట్టుబడులు అనేవి కూడా పుట్టవని, పెట్టుబడులు మార్కెట్ ప్రమాణం పుట్టని స్థితిలో బ్యాంకులను జాతీయం చేయడం వల్ల, స్వేచ్ఛగా పనిచేయడం ఉత్పన్నం కాగలదని కూడా వీరు అంటున్నారు. (యు. ఎన్. ఐ.)

బీహారు పి. సి. సి. కి ఆంధ్ర కాంగ్రెస్ వర్తమానం

పాట్నా, మే 12: ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు పి. సి. సి. వారు క్షామపీడితుల సహాయార్థం 10 వేల బస్తాల బియ్యం, రెండు వేల బస్తాల జొన్నలు త్వరలో పంపుతున్నట్టు బీహారు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘానికి తెలియజేశారు. బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రాజేంద్ర ప్రసాద్ మిశ్రా అఖిల ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలకు సహాయాన్ని కోరుతూ పంపిన విజ్ఞప్తి ఫలితంగా ఈ వర్తమానం అందింది.

బీహార్ క్షామ పీడితులకు సహాయం

బీహార్‌లోక్షామపీడితులకుభోజనం, వస్త్రాలు లభింపజేసేందుకు శిబిరాలు ఏర్పాటుచేయవలసిందిగా రాజకీయ పక్షాలకు, పారిశ్రామిక వేత్తలకు పూరీ పీఠాధిపతులు నేడు విజ్ఞప్తి చేశారు.

మీ కుటుంబ ఆరోగ్యముకోసం విటమినులు మరియు ఖనిజములు అవశ్యకం.

ఇవి చాలినన్ని వారికి లభించుచున్నవా?

క్రొత్త విమ్‌గ్రన్ మల్టిపుల్ విటమినులు-ఖనిజముల బిళ్లలు!

విటమినులు మరియు ఖనిజముల లోటు మీ కుటుంబ ఆరోగ్యమును పాడుచేయును. అంటువ్యాధులు మరియు పళ్ల జబ్బులు...ఇవి ముఖ్యాపక్యకమైన విటమినులు మరియు ఖనిజముల లోటు వల్ల సామాన్యంగా సంభవించుచుండును. బహు జాగ్రత్తయైన శ్రద్ధతో యోచించి తయారుచేయబడు ఆహారములందు సహితము ఇంకా ఈ విటమినులు, ఖనిజములను గురించి తరుచు లోపం కలుగును. ఘనమైన, పుష్టికర ఆహారమంతయు సంతులితమైన ఆహారము కానేరదు. అనేక విధాల ఆహారములందు విటమినులు ఖనిజముల లోటు వుండును, అట్టి సందర్భంలో మీ కుటుంబము ముఖ్యాపక్యకమైన విటమినులు, ఖనిజములు అవ్వియు—పరిపూర్ణమైన మోతాదులో పొందుచున్నారని మీరు ఎట్లు నిర్ధారణ చేసుకోగలరు ?

మీ కుటుంబములో ప్రతి ఒక్కరికిన్ని ఈ ముఖ్యాపక్యకమైన పుష్టికర పదార్థములను వారికి కావలసిన మోతాదులో రూపేణా లభించుచుండునట్లు వారికి విమ్‌గ్రన్-స్క్విబ్ మల్టిపుల్ విటమినులు-ఖనిజముల బిళ్లలను ఇవ్వండి. రోజుకి ఒక్కటి ఈ ఆరోగ్యకరమైన అలవాటును నేడే మంచిదే ఎందుకు ప్రారంభించగూడదు ?

విమ్‌గ్రన్‌లో పరకొందు ముఖ్యమైన విటమినులు, ఎనిమిది ఖనిజములు పరిపూర్ణ మోతాదులో వున్నవి. ఎఫ్టివి రక్తకణములను వృద్ధిపరచి, శక్తిని కలిగించుటకు బి12, ఎముకలను, పళ్లను దృఢముగా వుంచుటకు కాల్షియమ్, జబ్బులను నిరోధించే శక్తిని బలపరచుటకు విటమిను సి మరియు నేత్ర దృష్టికి మరియు ఆరోగ్యవంతమైన చర్మమునకు విటమిను ఎ, ఆకలిని పుట్టించి ఆంతర్యాళ శక్తిని పెంపొందించుటకు విటమిను బి12, అంతేగాక మీ కుటుంబ ఆరోగ్యము నిమిత్తం అవసరమైన ఇంకా యితర ముఖ్యమైన పుష్టికర పదార్థములు గలవు.

విమ్‌గ్రన్ ఒక్క బిళ్ల ఖరీదు సుమారు 13 పైసలు మాత్రమే, మీ కుటుంబ ఆరోగ్యము

ఆంధ్రపత్రిక సారస్వతానుబంధం

ఆంధ్రపత్రిక - ఆదివారం మే 14, 1967

భారతీయ సంగీతం

ఇటీవల బ్రిటన్‌లో భారతీయుల ప్రభావం, ముఖ్యంగా సంగీతం విషయంలో ఎక్కువగా కనబడుతున్నది.

పండిట్ రవిశంకర్ బీటిల్ జార్జిహారిసన్‌కు పాటాలు నేర్పిన విషయం అందరికీతెలిసినదే. టెలివిజన్ ప్రసారంలో సితార్‌ను ప్రక్కవాద్యంగా వినియోగించటంవల్ల, 'ఆటీన్ ఇన్ వండర్‌లాండ్' కొత్తఅందాలను ఎరువు తెచ్చుకున్నది. ప్రజాదరణ పొందిన అనేక పాటలలో సితార్ ధ్వనితరుచుగా వినిపిస్తున్నది. టెలివిజన్ నాటకాలలో సితార్‌ను అప్పుడప్పుడ నేపథ్యసంగీతంలో వినిపిస్తున్నారు.

ఇటీవల ప్రఖ్యాత ఈ. ఎం. ఐ. కంపెనీ అనేక ఎల్. పీ.రికార్డులను' విడుదలచేసింది ఈకంపెనీ బ్రిటన్‌పై భారతీయులు చూపిస్తున్న ప్రభావాన్ని మరొకమెట్టు పైకి తీసుకుని వెళ్తున్నది. ఈరికార్డులలో జోహరియట్.—జాన్‌పేయర్ డబుల్ క్వింటెట్ వాయించిన 'భారతీయసంగీతం, జాజుల సమ్మేళనాలు' (ఇండో—జాజ్ ఫ్యూషన్స్), 'భారతీయ సంగీతం' (మ్యూజిక్ ఫ్రమ్ ఇండియా') వరుసలో 'జంటవాద్యాలు' ('డ్యూయెట్సు') పేరిట రెండవ రికార్డు, 'ప్రాక్పశ్చిమాల కలయిక' ('వెస్ట్‌మీట్స్‌ఈస్ట్') వున్నాయి. 'జంట వాద్యాలలో' రవిశంకర్, అలీఅక్బర్‌ఖాన్‌లు పాల్గొన్నారు. 'ప్రాక్పశ్చిమాల కలయిక' రికార్డులో రవిశంకర్. ప్రఖ్యాతవైలెన్ విద్వాంసుడు యెహూదీమెనూహిన్‌లు వాయించారు.

ఈరికార్డులు 'పాప్' ధ్వనిద్వారా బ్రిటిష్ ప్రజలు భారతీయ సంగీతంలో అమితమైన ఆసక్తిని చూపిస్తున్నట్టు సూచిస్తున్నాయి. అంతేకాదు, శాస్త్రీయసంగీతాన్ని అభిమానించే వారు భారతదేశంయొక్క అపారమైన సంస్కృతిలో కొత్త అనుభూతులను చవిచూస్తున్నారు. భారతీయ సంగీతాన్ని ఈవిధంగా ప్రజలధ్యాసకి తేవటంతో బ్రిటిష్ సంగీతప్రియులు భారతీయ సంగీతంలో వున్న మాధుర్యాన్ని, లోతు పాతులను అర్థంచేసుకోగలుగుతున్నారు.ఇది పరలో బ్రిటిష్ ప్రజలకు భారతీయసంగీతం కొత్తగావుండేది. కాని ఇప్పుడు బ్రిటన్‌లో భారతీయ సంగీతం ఆదరణ దాటుకుని అభివృద్ధి చెందుతున్నది.

'భారతీయ సంగీతం' పరుసలో కేవ్‌రికార్డింగులు వున్నాయి. వీటిని రికార్డులుగా కూర్చటానికి బ్రిటన్‌కు పంపారు.

ఈ. ఎం. ఐ. ప్రతినిధి ఒకరు యిలా వివరించారు.

(11 వ పేజీ చూడుడు)

సుప్రసిద్ధసితార్ నిపుణుడు శ్రీ రవిశంకర్.

చేతబళ్ళు, తలనీలాలు

నాకైతే యేళ్లనాటి మాట. మాతోపాటు ఒక విద్యార్థి వుండేవాడు. మాకంటే రెండు మూడేళ్లు పెద్ద. చాల బుద్ధిమంతుడు.అతనికి ఏమయిందో, ఏమో! ఒకనాడు హఠాత్తుగా వెర్రివెర్రి చేష్టలు చేయడం ప్రారంభించాడు. పుస్తకాలు, గుడ్డలు చింపేసేవాడు. జుట్టు పీక్కునేవాడు. నామాలు తుడిచేసుకోనేవాడు. (వైష్ణవవిద్యార్థి. పేరు సీతారామాచార్యుడు.) ఈ అవలక్షణాలు చూచి మాకందరికీ ఏదో భయంభయంగా వుండేది. మాకన్నా పెద్ద పిల్లవాళ్లు, అతనికి ఎవరో ఏమో చేశారని, శాతబడో, శూన్యమో అయిపుంటుందని నిశ్చయించారు. మేమంతా ఒకరాత్రి ఆ విద్యార్థిని వెంటబెట్టుకుని గుట్టుగా ఒక భూతవైద్యుని ఇంటికి వెళ్లాం. ఆయన పేరు వెంకటయ్య. బుర్రమీసాలు, నూనలంతా నిండిన కుంకుమ బొట్టు—చూస్తేనే దయ్యం పట్టేట్టు, పట్టిన దయ్యం పారిపోయేట్టు వున్నాడు. పెద్ద పిల్లలను ముందుకు తోసి, మేమంతా వెనక్కు నక్కాము. వెంకటయ్య వెంటనే సంగతి గ్రహించాడు. "మీ స్నేహితునికి ఎవరో శాతబడి చేశారు. నేను తిప్పేస్తా, కాని మేకపిల్లను బలి యివ్వాలి" అన్నాడు. మా నాయకులు జంకారు. 'సంస్కృత విద్యార్థులం. బలీ గిలీ మాకు తెలీదు" అన్నారు. "మీరేమీ చేయనక్కరలా. నేను రేపు రాత్రి కపిలేశ్వరం కొండ పైన ఒకచోట ఇది తిప్పికొడతాను. మీరంతా రాండి. ఏమీ భయంలేదు. నేనున్నాను." అన్నాడు వెంకటయ్య మీసాలు మెలివేస్తూ. పేరు ఆయన మీసాలనన్నిమ్మ, మరుసటి రాత్రి వెళ్ళాము.

అర్ధరాత్రి అయింది. వెంకటయ్య అప్పుడు మరీ భయంకరంగా వున్నాడు. పసుపులో, కుంకుమలో, పేడలో ఏవేవో మండలాలు చేసి, వాటిలో రంగవల్లికలు తీర్చాడు. ఒక మండలంలో మా మిత్రుని కూర్చోబెట్టాడు. ఎదుట మరొక మండలంలో మేకపిల్లను కట్టాడు. అది ప్రాణభయంతో విలవిల లాడుతూ, అరుస్తూంది. వెంకటయ్య పెద్ద గొంతుతో దిక్కులు పిక్కటిల్లేట్టు ఉచ్చరించే మంత్రాలు, ప్రాణభయంతో అనకలాడే మేకపిల్ల రావు అరుపులు, కపిలేశ్వర నిర్జర నినాదం ఆ నిశ్శబ్దరాత్రిలో కొండచరియలకు తాకి ప్రతిధ్వనిస్తూ వాతావరణాన్ని అలభయానకంగా చేశాయి. మేమంతా రెక్కలు ముడుచుకుని కూర్చున్నాము.

వెంకటయ్య అసలే ఆజానుబాహువు. అప్పుడు ఆ వేషంలో మరీ పొడగరిగా కనిపించాడు. ఏవేవో మంత్రాలు పఠిస్తూ కత్తి చేత్తో పట్టుకున్నాడు. మాకంతా ఒళ్ళు జల్లుమంది. "ఓం విరుద్దేరూపిణిచండికే వైరిమముకం దేహి దేహి స్వాహా" అంటూ ఖడ్గాన్ని అభిమంత్రించాడు. ఘరేదో, ఖడ మంత్రం పఠించి ఖడ్గాన్ని పూజించాడు. మేకపిల్లను ముందుకు లాక్కున్నాడు. నివ్వెఱపోయి శత్రువు సుమా అంటూ అభిమంత్రించాడు. ఎర్రదారం తీసుకుని, ఆ కత్తితో చటుక్కున తెంపి, ఆ మేకపిల్ల మూతికి బిగించి కట్టాడు. అనామకుడైన వైరి పేరుతో దానికి ప్రాణ ప్రతిష్ఠ చేశాడు.

"ఓం అయంనవైరీ యోద్వేష్టి
తమిమం పశురూపిణం,
వినాశయ మహాదేవి
స్వేంస్వేన ఖాదయ ఖాదయ"

అంటూ బలి పశువు నెత్తి మీద పూవులు వేసి బలిమంత్రం పఠించాడు. "దుర్గాయై భగవత్యై తుభ్యమహం సంప్రదదే ఆంక్రూం ఫట్" అంటూ మేకపిల్ల తల నరికి "ఏతద్రుధిరం దుర్గాయైనమః" అని రక్తాన్ని ఒరవ్వును నివేదించాడు. తర్వాత ఆ రక్తంతో హోమం చేశాడు. ఆ దుర్వాసనను భరించలేక పోయాము. కాని, ఏమన్నా, ఏమనుకున్నా అపచారం. ఈతంతు అంతా ముగిసే వేళకు తెల్లవారింది.

తర్వాత మా మిత్రుడు సెలవుల్లో ఊరికి పోయినవాడు తిరిగి రలేదు. ఏమయ్యాడో, ఏమో జ్ఞాపకం లేదు.

* * *

ఇటీవల ఎన్నికల ప్రచారంలో వెలువడిన కరపత్రాలు, ప్రకటనలు చూస్తే అనాటి భయాలూ, నమ్మకాలూ, ఇంత నిజ్ఞాన శాస్త్రం అభివృద్ధి అయినా, ఇంత సంస్కారం ప్రచారం జరిగినా, గాంధి అంతటివాడు పుట్టినా, పోయినట్టుగాని, మారినట్టుగాని కనిపించదు. ఎన్నికలలో తమ ప్రత్యర్థులను మంత్రశక్తితో, అభిచారాది హోమాలతో జయించాలనే ప్రయత్నాలు కూడా కొందరు చేసినట్టు ఈ కరపత్రాలు తెలుపుతున్నాయి. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గారిని వోడగొట్టడానికి ఆయన ప్రత్యర్థులు మేడిసుంది మాంత్రికులను పిలిపించారని, వారు తమ పనితో కృతార్థులు కానందున పిలిపించిన వారు మాంత్రికులను కొట్టారని నరసరావుపేట నుంచి ఒక అనామక పత్రికలు తెలుపుతున్నాయి.

ఒక పెద్దమనిషి తిరుమల మీద తల నీలాలు సమర్పించాడు. "ఎందుకండీ? ఏమిటి మొక్కు?" అని ప్రశ్నించగా, "నా ప్రత్యర్థి వోడిపోతే తలనీలాలు ఇస్తానని ఏడుకొండల వాడిని వేడుకున్నాను." అన్నారు. "మీకు ప్రత్యర్థి ఏమిటి? మీరు నిలబడలేదుగా ఎన్నికలకు?" అని అడిగితే, "నాకు ప్రత్యర్థి అంటే నాకేనా? నా స్నేహితునికి ప్రత్యర్థి. అతని కోసం వేసు మొక్కుకున్నాను.'" అని సమాధాన మిచ్చాడు. ఈ ముండడం మొక్కుకుడి రాజకీయ నాయకులకు, ప్రజా ప్రతినిధులకూ లేకపోలేదు. మొన్న ఆంధ్ర శాసన సభ్యుల ప్రమాణస్వీకరణోత్సవం నాడు ముప్పై మందికి పైగా శాసనసభలో ముండిత మస్తకులు కనిపించారనే వార్త అందరూ పత్రికల్లో చదివిందే.

కోరికలులేని మానవుడంటూ వుండడు. నాటిని తీర్చుకోడానికి రకరకాల ప్రయత్నాలు, ప్రార్థనలు, జ్యోస్యాలు, శకునాలు, ప్రశ్నలు పరగడాలు మొదలయినవి అనాదిగా ప్రపంచమంతటా ప్రతి దేశంలోను, ప్రతి మతంలోను, ప్రతి తెగలోను వున్నవి. దురాచారాలు, మూఢవిశ్వాసాలు వద్దని సంస్కారమహోద్యమంగా బయలుదేరిన బవుద్ధంలోను, బుద్ధి అనే మాహాత్మ్యాలకు, పూజాపురస్కారాలకు, ప్రాధాన్యమిచ్చే మహాయానం. మూలసిద్ధాంతాలు మరుగై, తంత్రయంత్ర మంత్రాలకు వుట్టు అయిన వజ్రయానం బయలుదేరి తమను మతం దిగజారిపోవడం చరిత్ర. తనకు హితం కోరడం ఎలా సహజమో, శత్రువుకు అనిష్టం కోరడం కూడా సహజమే. కాని, ఈ అనిష్టాకాంక్ష అంతటిలో ఆగక క్రౌర్యంగా పరిణమించి మానవత్వాన్ని అధఃపాతాళానికి లాక్కెళ్తున్నది. ఈనీచమనస్తత్వమే చేతబడి, చిల్లంగి,చెడువు,అభిచారం, శూన్యం, ప్రయోగం మొదలయిన దుష్చర్యల మూలం.

ఈ దురాచారం వివిధ రూపాల్లో, వివిధ సిద్ధాంతాల పేరుతో ప్రపంచమంతటా అనాదిగా వుంది. పూర్వం సైబీరియాలో షామానోస్, కొరియాలో పాన్సస్—ముటాంగ్, చైనాలో పూ—పా, సెర్బియాలో లైకంత్రపీ, పూడోయిజం మొదలయినవన్నీ ఇలాటివే. అనాగరక ప్రజలలో దీని ప్రభావం చెప్పనక్కరలేదు. యూరోపియన్ దేశాలలో క్రి 1474 నుంచే సాహిత్యంలో కనిపిస్తుంది. షేక్స్పియర్ నాటకాలలో పిశాచాల, దయ్యాల ప్రసక్తి వుండడం అందరూ ఎరిగినదే.ఫ్రాన్సు, జర్మనీలలో 18వ శతాబ్ది నుంచే భూతప్రేత పిశాచావాహనవిసర్జనాదులు జరిపే సంస్థలు వుండేవట. మధ్యయుగాలలో, విజ్ఞాన శాస్త్ర రహస్యాలు కొన్ని మతగురువులకే తెలుస్తున్న రోజులలో, వారు కొన్ని రసాయన వస్తువుల ద్వారాను, శారీరక సాధనాలద్వారాను సాధించిన పనులను అద్భుతాలుగా చూపుతూ, సామాన్య ప్రజలను భ్రమింపజేసూ, వారివి తమ వశవర్తులుగా చేసుకునేవారట. దీనికి తోడు ప్రజలలో గల పిశాచ భీతి, తక్కిన భయాలు మతాచార్యులకు బాగా వినియోగపడేవి. కొన్నిశక్తుల వల్ల కామరూప ప్రాప్తి, కామగమనం మొదలయినవి సాధ్యమే "లైకంత్రపీ"లో కూడా జనానికి చాల నమ్మకం వుండేది. లైకంత్రపీ అంటే తోడేలు కావడం. మానవులు కొన్ని శక్తులవల్ల తోడేలు, పెద్ద పులిరూపాలుపొంది పనులుసాధించగలడని జరిపే మోసాలు, మాయలు ప్రబలి పోవడం వల్ల ఒక దశలో రోమన్ చర్చీలు వాటినేకాక, ఇంద్రజాలం గారడీ మొదలయిన విద్యలను కూడా నిషేధించాయని చరిత్ర చెబుతున్నది.

ఇక భారతదేశంలో ఇలాటి నమ్మకాలు ప్రతి రాష్ట్రంలోను వ్యాపించి వున్నట్టు పురానేతిహాస కావ్యచరిత్రలలో ఎన్నో కథలున్నాయి. ఈ నమ్మకాలకు మూలం అథర్వణవేదంలోను, తదంగాలయిన ఉపవేదాలలోను కనిపిస్తుంది. అథర్వణవేదంలో దీనిని అభిచారమని అన్నారు. అభిచార మంటే (అభిముఖ్యేన శత్రువధార్థం చారః హింసాకర్మ) శత్రువధ కోసం ఎదురుగా చేసే పని, హింసాకర్మ. ఈ అభిచారం ఆరు విధాలు. మారణం, మోహనం, స్తంభనం, విద్వేషణం, ఉచ్చాటన, వశీకరణం అని. శత్రువును ఈ విధంగా ఆరు రకాలుగా హింస చేయడానికి శ్యేనయాగం— డేగను చంపి తద్రక్తమాంసాలతో హోమాదులు చేయడం— మొదలయిన సవాలు, కృత్య, పిశాచ ప్రయోగం, యాతుధానులు, అసురులు మొదలయిన వారిని ప్రయోగించడం, మొదలయిన హింసాకర్మలను అథర్వణవేదం నిర్వచించింది. రాజపురోహితులకు రాజశ్రేయస్సు కోసం ఐహిక ఫలాలయిన శాంతిక పౌష్టిక కర్మలు, శత్రు హనన సమర్థాలయిన అభిచారాలు తెలిసి వుండాలని గోపథబ్రాహ్మణం తెలుపుతున్నది. గోపథబ్రాహ్మణంలో మరొక ఆసక్తికర కథ వుంది. బ్రహ్మ అథర్వణవేదం చెప్పిన తర్వాత పూర్వ దక్షిణ, పశ్చిమోత్తరాలను క్రమంగా చూచాడట. పైకి కూడా చూచాడట. దానితో సంద ఉపవేదాలు—సర్పవేదం, పిశాచవేదం, అసురవేదం, ఇతిహాసవేదం, పురాణవేదం పుట్టాయట. (1—10). అథర్వణ వేదానికి సంబంధించిన ఆంగీరస దార్వాగ కవిత్వాది సమస్యలలో ఈ సవాల, యాగాల వివరాలున్నాయి.

వేదం ఇలాటి అభిచారాదులను ప్రోత్సహిస్తుందా అన్నది సంశయమే. కాని ఇలాటి హింసాధర్మాలు, ఆచరణలు, నమ్మకాలు, మంత్రతంత్రాలు అనాదిగా వున్నాయని, వాటిని అథర్వణ వేదం సంస్కరించి క్రోడీకరించి బ్రాహ్మణీకరించిందని పండితులు అంటున్నారు.

శాంతిక పౌష్టిక ప్రక్రియలకు, అభిచారానికి సంబంధించి అథర్వణవేదం— అభిషేకం (నీళ్ళు), అక్షతలు, కర్మసమం (తెల్ల ఆవుదూడ), తనుపోషణం (వస్త్ర బలి), బుషభ యజనం, సమారం (నట్టిపోయిన ఆవు) మొదలయిన బలిచేసే యజ్ఞాలు, పీడన సమం, పక్షిత సమం (పక్షులు కిలియం అంటి), ఉర్వరాసమం (సంటదేలు దూనం) మొదలయిన

(11 వ పేజీ చూడుడు)

దేశోద్ధారకుని దివ్యసూక్తులు

కేంద్రాధికారము ప్రబలమగనున్నపుడంతఃకలహములను దీర్చుట కేంద్ర ప్రభుత్వమునకు సాధ్యమైనను సయ్యాది శిథిలమైనపుడు దేశ మంతఃకలహములకునిలయమై దుఃఖభూయిష్టము గాగలవిధమును జీర్ణసామ్రాజ్య చరిత్రములు సహస్ర ముఖములను ప్రత్యక్షము చేయుచున్నవి. జీర్ణ విజయనగర సామ్రాజ్య చరిత్ర మీ పరమార్థమును బోధించుచున్నను, పరిమాన రాజ్యాంగనిర్మాణ సమస్యకును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాధికార నిర్ణయము క్లిష్టమై దేశ ధర్మారాధనము దురారాధ్యముగనున్నది.

(తంజాపురాంధ్రనాయక చరిత్రము పీఠిక.)

* * *

బలపరాక్రమములు లక్ష్యములకు నిలయములైన రాజచరిత్రములును ధర్మలక్ష్యమునకు నధఃభూతమైన విధమును విశదముచేయుట చరిత్రకు పరమార్థము. ఈ పరమార్థమును చరిత్ర విషయములందు ప్రతిబింబింప జేయుట చరిత్రలకు ప్రయోజనము.

('తంజాపురాంధ్రనాయక చరిత్రము పీఠిక')

జీవయాత్రకు నీతిసాధనము; పురుషార్థము ఫలము.

('నీతినిధి' పీఠిక)

* * *

వివిధమతములకును మోక్ష విషయమున భేదాభిప్రాయములున్నను నీతివిషయము లందు భేదాభిప్రాయములు లేవు.

('నీతినిధి' పీఠిక)

* * *

సుఖప్రాప్తికిని, దుఃఖనివృత్తికిని నీతిధర్మములు మూలాంకురములు.

(నీతినిధి పీఠిక.)

* * *

మానవులు సకలావస్థలయందును స్వధర్మనిర్వహణమును జేసి తరించుటకు నీతిమార్గము శరణ్యము.

(నీతినిధి పీఠిక.)

* * *

స్వధర్మ నిర్వహణమునకు సకలధర్మములందును నాత్మధర్మము ప్రధానము.

(నీతినిధి పీఠిక.)

* * *

అనన్యమైన భక్తి ఇహపర లోకసౌఖ్యములకు పరమ సాధనము.

(శతకమంజరి సంపాదకీయము.)

* * *

ఆచారశృంఖలములు, ప్రపంచ పరిణామక్రమం దిగిరరంగిములలోపలె, కావ్యరంగమునందును ప్రతిబంధకములు.

('సౌందర్యమంజరి,—కావ్య పరిచయంలో.')

* * *

అంతయును బంగారమైయున్నపుడే కోరి కోరి మెఱుగులను నిరూపించు టసాధ్యము.

(నీతినిధి పీఠిక.)



టిబెట్‌లో తిరుగుబాట్లు

టిబెట్‌లో మూడవసారి పార్టీ కల్లోలం చెలరేగింది. 1950 అక్టోబర్ నెలలో చైనా బలవంతంగా టిబెట్‌ను ఆక్రమించు కొన్న తర్వాత, ఈ విధంగా తిరుగుబాటు జరగడం ఇది మూడవసారి. (1950 లోను చిన్న చిన్న ప్రతిఘటనలు జరిగాయి.) గడచిన ఫిబ్రవరి 12 వ తేదీన మావో ప్రతికూల సైన్యాలు టిబెట్ రాజధాని లాసాను కైవసం చేసుకున్నట్టు వార్తలు వచ్చాయి. ఈ తిరుగుబాటును అణచివేయడానికి చైనా ప్రభుత్వం ఫిబ్రవరి 19 న మూడు సైన్యం డివిజనులను పంపినట్టు వార్తలు వచ్చాయి. ఈ తిరుగుబాటు టిబెట్ ప్రజలు ఎనిమిదవ సంవత్సరాలుగా తెరవేలకుండా జరుపుతున్న తిరుగుబాటులో భాగం కావచ్చు. లేక చైనా "సాంస్కృతిక విప్లవం" వల్ల కలిగిన పరిణామాల పునరావృత్తి అనగా ప్రతిఘటనోద్యమం కావచ్చు. మావో ప్రతికూలవర్గం జరిపే ఈ ప్రతిఘటనోద్యమాన్ని టిబెట్‌లోని చైనా సేనాని జనరల్ చాంగ్‌కువా— మావో నాయకుడై నడిపిస్తున్నాడు. లేక ఈ తిరుగుబాటు సైన పేర్కొన్న ఉభయ సంఘటన సమ్మేళనం కావచ్చు. లాసానగరం "పిన్నలు పెద్ద చోటు" అని పూర్వం అనేవారు. టిబెట్ నుంచిగాని, లాసానగరం నుంచి కాని వార్తలు బయటి ప్రపంచానికి రావడం చాలా అరుదు. ఒక్క సంగతిమాత్రం స్పష్టంగా తెలుస్తున్నది. అదేమిటంటే 1951 లో చైనా ప్రభుత్వం బలవంతంగా తన అధికారాని స్థాపించిన తర్వాత, కల్లోలం చెలరేగింది. టిబెట్ ఈశాన్య ప్రాంతంలో వుండే ఖుద్రేక స్వభావులయిన ఖంపా, అమ్‌డో తెగవారు ప్రధానంగా ఎదురు తిరుగుతున్నారని వార్తలు వస్తున్నాయి. 1966 డిసెంబర్ ప్రారంభంలో 2000 మంది చైనా వారు నిహతులయ్యారని అంటున్నారు. నిషిద్ధ మూడు తరాలుగా టిబెట్ చైనా చక్రవర్తుల నుంచి కొనిదీ బూటా పైటలో లేదు.

నిరాడంబరత, దారిద్ర్యం బౌద్ధమతం

ఒక ప్రాచీన జాతీయగీతం టిబెట్‌లో ఉన్నట్లుగా పేదరికి శ్రేష్ఠి కేంద్రమని సూచనలిచ్చారు ఒక్కప్పుడు, అత్యున్నత దేశమని, పవిత్రదేశమని పిల్చేవారట. మిరాల్, యూంగ్‌చ్చు నదులు టిబెట్‌లో పుడు అక్కడి రాజకీయ, సాంఘిక వ్యవస్థ జోలికి పోలేదు. తమ మేక భాషలను బలవంతంగా రుద్దడానికి ప్రయత్నించింది. అయితే, చైనా తంపెట్టిన భూమి సంస్కరణలు, తక్కిన చర్యలు ప్రతిఘటన పాలయాయి. ఈ ప్రతిఘటన తీవ్రమై దలైలామా టిబెట్‌లో పుండ 1959 మార్చి నెలలో టిబెట్‌లో పరిస్థితి భారతదేశానికి పరిగెత్తి వచ్చారు. టిబెట్‌లో ఇంత కల్లోలం జరిగినా, చైనా దానిని పైకి పొక్కనివ్వలేదు. దలైలామా వెంట దాదాపు 9,000 మంది కాందిశీకులు తరలి వచ్చారు. (నేడు భారతదేశంలో దాదాపు లక్ష మంది టిబెట్ కాందిశీకులు భారతదేశంలో వున్నట్టు తెలుస్తున్నది.) 90 వేల మందికి పైగా టిబెట్‌లో మరణించారని, ఎన్నో ఘాతుక కృత్యాలు జరిగాయని అప్పుడు వార్తలు వచ్చాయి. దాదాపు రెండున్నర లక్ష మంది చైనా పైచికులు లాసాలో తమ వద్ద వున్న కొద్దిపాటి ఆహార పదార్థాలలో గడుపుతూ పిరాంపేళారు. టిబెట్ చైనా రిపబ్లిక్‌లో సర్వస్వతంత్రాధికార ప్రపత్తిగల రాజ్యంగా ప్రకటించబడినప్పటికీ, నిజానికి దానిపై సర్వాధికారాలా పెకింగ్‌లో. చైనా ప్రభుత్వం టిబెట్‌లోని మతాధికారుల సహకారంతో ప్రచురించింది. దలైలామా భారతదేశంలో తలదాచుకున్నప్పటికీ, ఈ సర్వతంత్ర ప్రతిపత్తిగల టిబెట్ రాజ్య వ్యవస్థకు అధ్యక్షుడు గాను, దలైలామా తర్వాతి మాతా రుద్రులు వంచన్‌లామా అధ్యక్షుడని ప్రకటించడం జరిగింది. 1964 డిసెంబరులో మరొకొంత కల్లోలం జరిగింది. అప్పుడు దలైలామాను దేశద్రోహి అని

(11 వ పేజీ చూడుడు)

మారుతున్న భారతస్వరూపం

గ్రామ పరిశ్రమల, లఘు పరిశ్రమల పరిధి పెద్దది. వీటిలో చేతివనులు, పీచుపరిశ్రమ, పట్టు పరిశ్రమ, ఖద్దరు, చేనేత పరిశ్రమ, వనస్పతి పరిశ్రమ, బెల్లంతయారీ, తాయితం పరిశ్రమ, చర్మ వస్తువులు మొదలు బైసికిళ్ల తయారీ, రేడియో విడిభాగాల తయారీ, కుట్టుయంత్రాల నిర్మాణం, పంట సామాగ్రి తయారీ, తాళాలు, బొత్తాముల తయారీ వరకు ఎన్నో వున్నాయి.

దేశంలో వెనుకబడివున్న గ్రామప్రాంతాలలో విశేషంగా ఉద్యోగాలు కల్పించే దృష్టితోను, గ్రామాలలోను పెట్టబడిని, నైపుణ్యాన్ని సమీకరించే తలంపుతోను, జాతీయాదాయాన్ని దేశంలో సమంగా పంపిణీ చేసే దృష్టితోను ప్రభుత్వం ఈ పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నది.

గ్రామ, లఘు పరిశ్రమలు రోజువారీ వాడకం కి సరియైనవి మాత్రమే కాక, పెద్ద ఎత్తు పరిశ్రమలు పల్లె తయారు చేయడం గిట్టుబాటు కాని కొనుగోలువస్తువులను తయారు చేయడం ద్వారా, దేశ ఆర్థికవ్యవస్థలో ప్రముఖ పాత్రను నిర్వహిస్తున్నాయి. ఈ పరిశ్రమలలో రోజుల్లో నైతే ఇరు, రోజులో కొంత కాలం పనిచేసేవి 80 శాతంమంది పని చేస్తున్నారు. 1960-65- ఈ ఐదు సంవత్సరాలలో చేనేత వస్త్రోత్పత్తి 201 కోట్ల 30 లక్షల మీటర్లనుంచి 305 కోట్ల 60 లక్షల మీటర్లకు పెరిగింది. ఖద్దరు వుత్పత్తి ఐదు కోట్ల 90 మీటర్ల నుంచి తొమ్మిది కోట్ల మీటర్లకు పెరిగింది. ముడిపట్టు వుత్పత్తి 15 లక్షల కిలోగ్రాములనుంచి 21 లక్షల 50 వేల కిలోగ్రాములకు పెరిగింది. చేతివనుల సరుకుల, పీచు వస్తువుల, చేనేత వస్త్రాల, పట్టు వస్తువుల ఎగుమతి 1960-61 లో 25 కోట్ల వేర జరుగగా, 1965 66 లో 34 కోట్లకు పెరిగింది.

పశ్చిమ ప్రాంతాలలో గ్రామ పరిశ్రమలను ఇతోధికంగా పెంచడానికి ప్రోత్సాహమివ్వవచ్చు. గ్రామసీమలలోను, పట్టణ ప్రాంతాలలోను విద్యుచ్ఛక్తి, వ్యవసాయపు ముడివస్తువులు, రవాణా సౌకర్యాలు వున్న వుత్పత్తి శిక్షణల కేంద్రాలను గుర్తించి, వాటికి ఋణ రూపంలోను, సాంకేతిక సలహా రూపంలోను, సబ్సిడీ సౌకర్యాలరూపంలోను అవసరమైన సహాయం ఇవ్వబడుతుంది.

గ్రామపరిశ్రమల అభివృద్ధి కార్యక్రమంలో ఖద్దరు ప్రధాన స్థానం ఆక్రమించుకుంది. దాని ఉత్పత్తి, అమ్మకం అత్యాచర్యకరంగా పెరిగాయి. 1952 53 లో ఖద్దరు మొత్తం అమ్మకం రెండు కోట్లు. 1964 65 లో 21 కోట్ల రూపాయలు.

హర్యానా రాష్ట్రంలోని గుర్గాంవ్ జిల్లా ఎల్‌సల్ గ్రామంలో ఒక అబ్బాయి చర్మాపై 8 గ్రామీణ మహిళలు దారం తీయడం పై ఫోటోలో చూడవచ్చు.

ఫోరం పరిశోధక వ్యాసాలు

తమ ధ్వంసం చేయాలని చైనా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. 1950 లో జరిగిన చైనా దండయాత్రకు ముందు టిబెట్‌లో చక్రాలున్న బళ్లనే వాడేవారుకాదు. రోడ్లు గతుకులు, గడుకులు. అసైనా కొండలోయల గుండా, కడుపులగుండా పోయేవి. ప్రయాణము, సరుకుల రవాణా యాక్ జడల బర్రెల మీద జరగాలి. నేడు పరిస్థితి మారింది. మోటార్లు వెళ్లడానికి అనువైన రోడ్లు ఏర్పడ కొలది వైళ్ళ మేర పడ్డాయి. లాసాను చైనాతో కలిపే రెండు రహదార్లు పడ్డాయి. ఒక్కటేమో భారత్ చైనాల మధ్య వివాదగ్రస్తమైన అక్సాయి— చిన్ ప్రాంతం మీదుగా చైనాకు చేరుతుంది. లాసా నేపాలంలో ఒక విమానాశ్రయం నిర్మించారు. దీన్ని చైనా ప్రభుత్వం ఉపయోగిస్తుంది.

చైనా ప్రభుత్వం 1950—51 లో టిబెట్‌లో ప్రవేశించిన పిదప, ప్రారంభంలో అక్కడి రాజకీయ, సాంఘిక వ్యవస్థ జోలికి పోలేదు. తమ మేక భాషలను బలవంతంగా రుద్దడానికి ప్రయత్నించింది. అయితే, చైనా తంపెట్టిన భూమి సంస్కరణలు, తక్కిన చర్యలు ప్రతిఘటన పాలయాయి. ఈ ప్రతిఘటన తీవ్రమై దలైలామా టిబెట్‌లోని పరిస్థితులను పరిశీలించడానికి యాత్రలు చేస్తుండే వ్యాసారస్థులానూ. పిరంతా 14 వ దలైలామా 1959 మార్చి నెలలో టిబెట్‌లో వుండ అస్సట్టు వర్షాలలో నిరాడంబరంగా, లేక సపరివారంగా భారతదేశానికి పరిగెత్తి వచ్చారు. టిబెట్‌లో ఇంత కల్లోలం జరిగినా, చైనా దానిని పైకి పొక్కనివ్వలేదు. దలైలామా వెంట దాదాపు 9,000 మంది కాందిశీకులు తరలి వచ్చారు. (నేడు భారతదేశంలో దాదాపు లక్ష మంది టిబెట్ కాందిశీకులు భారతదేశంలో వున్నట్టు తెలుస్తున్నది.) 90 వేల మందికి పైగా టిబెట్‌లో మరణించారని, ఎన్నో ఘాతుక కృత్యాలు జరిగాయని అప్పుడు వార్తలు వచ్చాయి. దాదాపు రెండున్నర లక్ష మంది చైనా పైచికులు లాసాలో తమ వద్ద వున్న కొద్దిపాటి ఆహార పదార్థాలతో గడుపుతూ పిరాంపేళారు. టిబెట్ చైనా రిపబ్లిక్‌లో సర్వస్వతంత్రాధికార ప్రపత్తిగల రాజ్యంగా ప్రకటించబడినప్పటికీ, నిజానికి దానిపై సర్వాధికారాలా పెకింగ్‌లో. చైనా ప్రభుత్వం టిబెట్‌లోని మతాధికారుల సహకారంతో ప్రచురించింది. దలైలామా భారతదేశంలో తలదాచుకున్నప్పటికీ, ఈ సర్వతంత్ర ప్రతిపత్తిగల టిబెట్ రాజ్య వ్యవస్థకు అధ్యక్షుడు గాను, దలైలామా తర్వాతి మాతా రుద్రులు వంచన్‌లామా అధ్యక్షుడని ప్రకటించడం జరిగింది. 1964 డిసెంబరులో మరొకొంత కల్లోలం జరిగింది. అప్పుడు దలైలామాను దేశద్రోహి అని

(11 వ పేజీ చూడుడు)

RAILWAY SERVICE COMMISSION
CALCUTTA

Employment Notice

No. 1/67-68

Applications are invited for the undermentioned posts. If suitable candidates belonging to Scheduled Caste and Scheduled Tribe communities are not forthcoming candidates belonging to other communities may be considered against such posts.

SOUTH EASTERN AND EASTERN RAILWAYS

CATEGORY No. 1: Three SENIOR LECTURERS (MECH)-(a) Two (1 Scheduled Tribe) for Eastern Railway and (b) One for South Eastern Railway. SCALE OF PAY: Rs. 450-25-575/- (AS). AGE: Between 25 and 40 years i. e., a candidate must have been born not earlier than 2nd June, 1927 and not later than 1st June. 1942. QUALIFICATIONS: (i) Degree in Mechanical Engineering or its equivalent (Honours preferred. (ii) At least one year's teaching experience after obtaining Degree. In addition, practical experience in Workshops and Shed Floor is desirable. Candidates should submit one application only for both the Railways indicating the order of preference.

EASTERN RAILWAY

CATEGORY No. 2: Ten TRAFFIC APPRENTICES (2 Scheduled Caste) in the Operating Department. TRAINING: 3 years on stipend Rs. 205-7-219/- and on successful completion SCALE OF PAY: Rs. 250-10-290-15-380/- (AS). AGE: Between 20 and 24 years i. e. a candidate must have been born not earlier than 2nd June, 1943 and not later than 1st, June 1947. (Upper age limit is relaxable upto 30 years in the case of candidates referred to in items 2 (c), (d), (e) of the instructions below). QUALIFICATION: University Degree.

CATEGORY No. 3: 81 TRAINEE ASSISTANT STATION MASTERS & 55 TRAINEE SIGNALLERS. Usual reservation for Scheduled Castes and Scheduled Tribes exist.

Division	Trainee A.S.Ms.	Trainee Signallers
Asansol	2	3
Danapur	8	6
Dhanbad	27	18
Howrah	34	21
Sealdah	10	7
Total:	81	55

TRAINING: 8½ months for Trainee A. S. Ms. on stipend Rs. 130/- p. m. and 6½ months for Trainee Signallers on stipend Rs. 110/- p. m. SCALE OF PAY: Rs. 130-4-150-5-175-6-205-EB-7-240/- (AS) for A.S. Ms. and Rs. 110-4-150-EB-4-170-5-180-EB-5-200/- (AS) for Signallers. AGE Between 18 and 25 years, i. e. a candidate must have been born not earlier than 2nd June, 1942 and not later than 1st June, 1949. QUALIFICATIONS Matriculation or its equivalent with a minimum of 40 percent marks in English. Those possessing higher qualifications or belonging to Scheduled Castes and Scheduled Tribes are not subjected to the minimum in English. Eligible candidates will have to appear for a written examination in English, Arithmetic and General Knowledge followed by interview, on being successful in the written examination. A candidate must apply in one Application Form for both the categories of posts and select only two Divisions in which he seeks employment. The order of preference for the posts and Divisions should be clearly indicated in the Application–it being clearly understood that he will not be eligible for employment in any other Division irrespective of his position in the examination, Two copies of his passport size recent photographs, duly signed by him, should be sent – one securely pasted on his Application Form and the other being properly stitched with the form.

SOUTH EASTERN RAILWAY

CATEGORY No. 4: EXTENSION EDUCATORS in the Medical Department. FEMALES TWO- Only Telugu speaking candidates are requited. MALES FOUR (One Scheduled Caste) — One each for Calcutta, Bilaspur, Khurda Road and Waltair should be Bengali speaking for Calcutta, Hindi speaking for Bilasapur, Oriya speaking for Khurda Road and Telugu speaking for Waltair. TRAINING: A candidate initially appointed may be given short special training in Family Planning Education. SCALE OF PAY: Rs. 210-10-290--15--320--EB--[illegible]--425 (AS) AGE: Between 30 and 45 years i. e., a candidate must have been born not earlier than 2nd June, 1922 and not later than 1st June, 1937. QUALIFICATIONS: A Degree from a recognised University with Diploma in Social Science.

A male candidate who is eligible for all the Divisions need not submit separate applications for each Division, but submit one application indicating the order of preference for the Division.

CATEGORY No. 5: EIGHT FAMILY PLANNING FIELD WORKERS (FEMALE)—One each for Calcutta, Khargpur, Adra, Chakradharpur, Bilaspur, Khurda Road, Waltair and Nagpur. AGE: Between 30 and 45 years i. e. a candidate must have been born not earlier than 2nd June, 1922 and not later than 1st June, 1937. SCALE OF PAY: Rs. 110-3-131-4-135-4-155 (AS). QUALIFICATIONS: (i) Matriculation or its equivalent; (ii) Should have knowledge of the Physiology of conception and the methods of contraceptive procedures and their effectiveness; (iii) Should be Bengali speaking for Calcutta, Khargpur and Adra; Hindi speaking for Chakradharpur and Bilaspur; Oriya speaking for Khurda Road, Telugu speaking for Waltair and Maharashtrian speaking for Nagpur. A candidate who is eligible for all the posts need not submit separate applications, but submit one application for all the Divisions indicating the order of preference for the Divisions.

CHITTARANJAN LOCOMOTIVE WORKS

CATEGORY No. 6: Three STAFF NURSES (1 Scheduled Tribe). SCALE OF PAY: Rs. 150--5--175-6-205-EB-7--240--8-256-EB-8-280/— (AS). AGE: Between 20 and 35 years, i. e. a candidate must have been born not earlier than 2nd June, 1932 and not later than 1st June, 1947. QUALIFICATIONS: (i) Matriculation or its equivalent, and (ii) Junior Nursing 'B' Certificate from a recognised Medical Institution registrable under the State Government Act for Nurses, Midwives or Health Visitors or an equivalent qualification. Experience in rural area will be considered as an additional qualification. Those possessing B. Sc. (Nursing) Degree may be given two advance increments.

CATEGORY No. 7: Two LABORATORY ASSISTANTS (1 Scheduled Tribe) in the School. SCALE OF PAY: Rs. 110-4-150-EB-4-170--5-180--EB-5-200/— (AS). AGE: Between 18 and 25 years, i. e. a candidate must have been born not earlier than 2nd June, 1942 and not later than 1st June, 1949. QUALIFICATION: Intermediate in Science (or its equivalent). Experience preferred.

Applications should be submitted on the prescribed form of any of the Railway Service Commissions or of the N. F. Railway Recruitment Committee obtainable from important Railway stations on payment of Rs. 2 — each (50 P. each for Scheduled Caste, Scheduled Tribe candidates, bonafide displaced persons and migrants from Burma and Ceylon as indicated in item (2) (a) (i) & (c) below) and should reach the Secretary, Railway Service Commission, Calcutta-14 or the Assistant Secretary, Railway Service Commission, Branch Office, Danapur, before 5-30 P. M. on 3-6-1967. The form can also be had by Registered Pos only on remittance of Rs. 2-90 P (Rs. 1-40P for 50 P. forms) by Money Order to the Secretary, Railway Service Commission, Calcutta-14, or to the Assistant Secretary, Railway Service Commission, Branch Office, Danapur, Bihar, provided remitter's full address is clearly indicated on the Money Order coupon. WARNING: Applications submitted in wrong application forms are liable to rejection.

(2) Upper age-limit is relaxable—(a) by 5 years for (i) Scheduled caste/Scheduled Tribe candidates, (ii) residents of union Territory of Pon ichery in India, educated through the medium of French. (b) by 3 years for (i) Indian Citizens Repatriated from Ceylon (If supported by certificates form High commissioner for India in ceylon); (ii) Persons of Indian origin migrated form East African countries of Kenya, Tanganyika Uganda and Zanzibar as a result of Constitutional chan es there (if supported by Certificates form the District Magistrates of the areas in which the candidates reside) (iii) residents of former Portuguese Territories of Goa, Daman and Diu in India. (c) Up to 45 years of age further by 5years to Scheduled castes, Scheduled tribes), in the case of (i) Displaced persons migrated from East Pakistan to India on or after 1st January, 1964, (if supported by Certificates from the Camp Commandant of the Transit centre of the Dandakaranya Projects or the Camp Commandant of the Relief Camps in various States or the District Magistrates of the area in which the candidates reside); (ii) migrants from Burma migrated on or after 1st June, 1963. (if supported by (a) Identity Certificates issued by the Embassy of India, Rangoon, or (b) Certificates from the District Magistrates of the areas in which the candidates reside); (iii) migrants from Ceylon Migrated to India on or after 1st November, 1964 (if supported by Certificates form the High Commissioner for India in Ceylon). (d) to the extent of War service and subsequent Military Service for the War Service candidates (up to 40 years of age for the defence Service personnel transferred as 'Reservists' and (f) to the extent as per rules for serving Railway Employees. (excluding Casual Labourers).

(3) In the case of Scheduled Castes/Scheduled Tribes, qualifications are relaxable at Commission's discretion.

(4) Free passes will be issued to candidates in categories No.1 and 6 for attending Selection.

(5) In addition to pay Stipend, allowances as admissible will be paid

(6) Women are not required for Categories 2 and 3.

వారఫలాలు

1967 మే నెల 14 తేదీ
మొదలు 20 తేదీ వరకు

గ్రహస్థితి

బుధుడూ 11 నుండి రవి (వృషభం) శుక్రుడు(కన్య),గురువు(కర్కాటకం)శుక్రుడు (మిథునం), శని (మీనం), రాహువు (తులం) చంద్రుడు (మకరం— కన్య— పిదప కుంభం) కేతువు (ధనుస్సు)

గ్రహాన్తర యోగములు

14 రవి—చంద్రుడు (వృషభం) 15 రవి—శని (కేంద్రస్థం), చంద్ర—శుక్ర (వృషభం), బుధ—గురు, శుక్ర—రాహు (కర్కాటకం) 18 శుక్ర—శని (కేంద్రం) 20 చంద్ర—కేతు (వృశ్చి.)

వ్యాపార భవిష్యం

వ్యాపార— వ్రతి—వ్యాపారా వస్త్రులు విశేషంగా వుండును. బంగారు కొ[illegible] మంచి దినములు, లాభాలు బాగా పెరుగును.

సుముహూర్తములు

20 వ తేది ఏప్రిల్— శనివారం ఉదయం 9 గం. లకు సరియగు పాస్త్ర దుర్గు మిథునం లగ్నమున వివాహ శేషబంధిని—లక్షర స్వీకారములకు శుభం. శుభం.

మీలగ్న (రాశి) ఫలం

మేషం:

(అశ్విని, భరణి, కృత్తిక 1 వ పాదం)

ఈవారంలో కుజ, శుక్రులు అనుకూలురు. మీన గ్రహస్థితి అనుకూలంగాలేదు ప్రయత్నాలలో శ్రమ ఎక్కువగా వుంటుంది. ధనార్థం మీ ప్రణాళి సందర్భంలో సంకోచం కలుగుతుంది. ఉద్యోగ వృత్తులు మామూలుగా జరిగిపోతవి. వ్యవహారాలలో అనుకూలత ఎక్కువ. పెట్టుబడులు లభించవు. ఖర్చు సాగదు. 14— 20 తేదీలలో చేయు ప్రయత్నాలు అనుకూలం అవుతవి.

వృషభం:

(కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి మృగశిర 1, 2 పాదాలు)

ఈవారంలో శని— శుక్రులు అనుకూలురు. ప్రయత్నాలలో శ్రమ ఎక్కువగా వుంటుంది. కార్యభారం కూడా ఎక్కువే. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త చూపవలసి వుంటుంది. కుటుంబ ఆర్థిక విషయాలలో అసంతృప్తి తోన్నూ వుంటుంది. చదువులు సాగవు. పెట్టుబడులు లభించవు. సంస్థితి ప్రోత్సాహకరంగ వుంటుంది. 17, 18, 19 మధ్యాహ్నాంవరకు చేయు ప్రయత్నాలలో అనుకూలత ఎక్కువ.

మిథునం:

మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో గురు శుక్రులు అనుకూలురు. మీన గ్రహస్థితి చాల బాగావుంది. దైవభక్తి, విశ్వాసమూ, పండితులలో సహవాసము, ఉద్యోగస్థులలో ఉత్సాహమూ— విజ్ఞాన సంపాదనమునందు శ్రద్ధ, మంచి పెద్దల విమర్శన, మిత్రులతో గోష్ఠి మొదలైన శుభఫలితములు లభించగలవు. 17, 18, 19 మధ్యాహ్నం వరకు చేయు ప్రయత్నాలలో అనుకూలత ఎక్కువ.

కర్కాటకం:

(పునర్వసు4 పాదం పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో రవి, కుజ, బుధ, శుక్రులు అనుకూలురు. అన్ని విధాల శుభఫలితం యీవారంలో జరుగుతుంది. విద్య, విజ్ఞానాభివృద్ధి కలదు. సంతోషకరమైన వార్తలు వస్తవి. వ్యాపారస్థులకు లాభకరమగు సమయం. 1967 లో [illegible] 310 టన్నుల మాత్రమే సంపాదించి. ఉన్నత పదవులు లభించవు. కుటుంబ వృద్ధిగా ఆరోగ్యంగా వుండదు. 16, 17, 18 తేదీలలో చేయు ప్రయత్నాలు నిష్ఫలంగా పరిణమిస్తవి.

సింహం:

(మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం.)

ఈ నెలలో రవి, బుధ, శుక్రులు అనుకూలురు. మీన గ్రహస్థితి అంత అనుకూలంగా లేదు. పనివారితో విధిగా, గౌరవంగా జరుపుకోగలరా? అనే సందేహాలు ఏర్పడుతవి. ప్రతి ప్రయత్నమూ ముందు వెనుకలు చక్కగా ఆలోచించడం మంచిది. మిత్రుల సహకారం కలుగుతుంది. దూర ప్రయాణాలూ, పెట్టుబడులూ అనుకూలం అవుతవి. 14, 17, 18, 19 మధ్యాహ్నం వరకు చేయు ప్రయత్నాలు అనుకూలమగును.

కన్య:

(ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త చిత్త 1, 2 పాదాలు.)

ఈ నెలలో గురువు వక్రం అనుకూలుడు. కుజచలనం వక్రస్థితిలో శారీరక మానసికతనికి అవకాశం యిస్తుంది. కాని ఉత్సాహంతో కార్యకలాపాలు జరుపుతారు. విష జంతు బాధలూ— అగ్నిభయమూ మొదలైనవాటికి పనుంటుంది. పెట్టుబడులు లభించును. బంధువుల తాకిడి ఎక్కువగా వుండును. చదువులలో శ్రద్ధ ఉండదు. 17, 18, 19 మధ్యాహ్నంవరకు పరిస్థితులను గమనించియుండడం మంచిది.

తుల:

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు.)

ఈవారంలో బుధ, శని, శుక్రులు అనుకూలురు. మిశ్రమ ఫలితమే యీవారంలో జరుగుతుంది. మిత్రులలో అభిప్రాయభేదములు ఎక్కువగా వుంటవి. ఆరోగ్యంకూడా తక్కువగా వుండదు. వ్యయపు తొందరలు కూడా ఎక్కువగా వుంటవి. పెట్టుబడులు లభించును. దూర ప్రయాణ తొందరలు ఎక్కువ. కుటుంబ వృద్ధిగా ఆరోగ్యంగా వుండదు. 16, 17, 18 తేదీలలో చేయు ప్రయత్నాలు నిష్ఫలంగా పరిణమిస్తవి.

వృశ్చికం:

(విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారంలో కుజ, గురు—శుక్రులు అనుకూలురు. శుభాధిక మిశ్రమ ఫలితం యీవారంలో జరుగుతుంది. మిత్రులు రకరకాల చిక్కుల్లోపడ్డట్లు వార్తలువింతురు. బ్యామిత్రులను కలుస్తారు. మీ అవసరాలన్నీ గురించి యీసడవడేవారికి తగిన అవాబ ఇవ్వకలుగుతారు. అతి తొందరలవల్ల కొన్ని బాధలు కలుగుతవి. ప్రయాణ తొందరలు ఎక్కువవుతవి. విద్యార్థులకు కలసివస్తుంది. వారాంతంలో పరిస్థితులు ఎక్కువ ప్రత్యేకరంగా వుంటవి.

ధనుస్సు:

(మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ) 1 పాదం

ఈవారంలో కుజ, బుధ, శుక్రులు అనుకూలురు. గ్రహస్థితి కొంత ఎబ్బందిగానుండి. ఒకటి అనుకొంటే వేరొకటి జరుగుతూ వుంటుంది. ప్రయత్నాలలో ప్రతిబంధకాలు ఏర్పడుతూ వుంటవి. ఆదాయానికి తగ్గట్టు ఖర్చు. కుటుంబ విషయాలు సరిగా సాగవు తవి. పెట్టుబడులూ—వ్యవసాయరీత్యా లాభిస్తవి. 19, 20 తేదీలలో పరిస్థితులు వేరుగా వుంటవి.

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈవారంలో గురు, శుక్రులు అనుకూలురు. దుర్భల కార్యాలు ప్రభావంలో క్రమంగా అగవడుతవి. మిత్రుల సహకారంతో అన్నీ ముగించి కలుగజేతారు. కుటుంబంలో పెద్దల ఆరోగ్యం అంత బాగా వుండదు. పెట్టుబడులు తగినవి. ఆదాయం బాగా వుండదు. ఖర్చు అంతగా వుండదు. 14 కార్యసిద్ధి. 20 ఆరోగ్యభంగం.

కుంభం:

(ధనిష్ఠ, 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో బుధ, శుక్రులు అనుకూలురు. మీన గ్రహస్థితి కొంత మెలుగవుంది. మనస్సు అతి చంచలముగవుంది. దుర్భల కార్యాలకు విఘ్నాలు కనిగే సమయం. ఆరోగ్యం కూడా తెబ్బతింటుంది. ఆర్థిక కుటుంబ పరిస్థితులు క్రితంకన్నా కొంత మెలుగుగా వుంటవి. శుభకార్యాలు జరుగుతవి. తొందర పడడం తగ్గించండి. 15, 16, 17 తేదీలలో చేయు ప్రయత్నాలు అనుకూలమగును.

మీనం:

(పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర రేవతి)

ఈవారంలో రవి, గురు, శుక్రులు అనుకూలురు. సామాన్య మిశ్రమ ఫలితం యీవారంలో జరుగుతుంది. ఆటంకాలు ఎదుర్కొంటూ కొన్ని ఫలకార్యాలు సాధించకలుగుతారు. మొదటి రెండు రోజులు చిక్కులతో కూడియుంటవి. 17 నుండి చేయు ప్రయత్నాలు నిర్విఘ్నంగా పరిణమిస్తవి. మీరాకరికి సహకారం చేయదలచుకొన్నారు. ఆ సహకారం జరగితీరుతుంది. 16 ఆకస్మికంగా. 17, 18 కార్యసిద్ధి. 19 మిత్రులతో విరోధం.

టిబెట్ లో...

(1 వ పేజీ తరువాయి)

ప్రకటించడం, పంచన్‌లామాను బర్తరఫ్ చేయడం జరిగాయి.

తర్వాత బవుద్ధ రామాల శుద్ధి కార్యక్రమం ఆరంభమయింది. విహారాల నుంచి వేలకొంది సన్యాసులను, లామాలను తరిమివేసి, నిర్బంధ కార్మిక శిబిరాలకు తరిమివేశారు. విహారాలను కూల్చివేశారు. దేశంలోని వయోజనులందరినీ నిర్బంధంగా రోడ్లు వేసే పనికి నియమించారని కూడా వార్తలు వచ్చాయి. రాజధానిని లాసా నుంచి బ్రహ్మపుత్రానదీ తీరాన వున్న టో టాంగూలో పట్టణానికి తరలించే నిమిత్తం ఈ రోడ్లు వేయడం జరిగిందట. టిబెట్ నుంచి భారతదేశానికి కాందిశీకుల సంఖ్య మాత్రం పెరగలేదు. టిబెట్‌లో సంవత్సరానికి పండు కురవని రోజులు 4.5 మాత్రమే. గనుక, ధాన్యం—(గోధుమ, బార్లీ, వెన్న) పంట చాల తక్కువ. 1966 లో 310 టన్నుల మాత్రమే సంపాదించి. ఉన్నత పదవులు బౌద్ధేతర, దాదాపు రెండున్నర లక్షల స్థానిక సంపేర దినమతి చేయకుండుగ్నారు. భారతదేశం నుంచి బియ్యం, పండ్లు, [illegible] మరి, బఠాణీ, చైనా నుంచి తేయాకు, పింగాణి, పట్టు దిగుమతి చేసుకుంటున్నారు.

బలంలేని దలైలామా వాదం

దలైలామా వయస్సు 33 సంవత్సరాలు. "నేను నా ప్రభుత్వంతో ఏర్పాటు పన్నా టిబెట్ ప్రజలు నన్ను టిబెట్ ప్రభుత్వంగా గుర్తిస్తారు." అని ఆయన అన్నారు. ఎదురు లేనిది టిబెట్ ప్రజలు ఇవివరలే ఉద్రిక్తం వున్న చైనా— భారత్ విషయాలలో ప్రకటన విడుదల చేయకుండా, కనీ, దలైలామా వాదాన్ని [illegible] తిరిగే అవకాశం లేదు.

1950 లో చిన్నలామా చైనా దురాక్రమణకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడి ఓడిపోయి, చివరకు చైనా ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత్ వచ్చి, విషం మింగింది. భారతదేశంలో చైనా ప్రాపకంకోసం అర్రులాడుతోంది. 1954 లో పరిణామ ప్రభుత్వం టిబెట్ చైనాలో అభిన్న భాగంగా పరిగణించింది. నేటి ప్రతిపాదన ప్రభుత్వం టిబెట్‌లో తమ వాణ్ణి మరొక ప్రతినిధులను నియమించుకునే అవకాశం కలిగించుకుంటుంది. 1957 లో చైనా ప్రధాని చౌ-ఎన్-లై టిబెట్‌కి వచ్చి, అక్కడి భారత ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి అక్కడి ప్రజలతో మాట్లాడి, టిబెట్‌లో సంస్కరణలు తీసుకువస్తామని ప్రకటించి వెళ్లారు. తర్వాత 1959 లో తిరుగుబాటు జరిగి మరో సంవత్సరంలో బలరంతంగా అణచివేయబడింది. నేడు, భారతదేశం దలైలామా విషయంలో ఎంతో గౌరవాభిమానాలు చూపుతున్నప్పటికీ, చైనాను ఇక్కడ ఆగ్రహానికి గురిచేసే పనులు ఆయనకు అనుమతించడం లేదు.

బాలీయ సంగీతం

(1 వ పేజీ తరువాయి)

రాయి: "ఈంకార్మలను కొంటున్నవి ఒక్క బ్రిటన్‌కు పంపబడినవారు మాత్రమేనాడని మేమిలేనుకున్నాం. ఈంకార్మలంటే చాలా పడుతున్న పాశ్చాత్యుల సంఖ్యనానాటికీ పెరిగిపోతున్నది.

"భారతీయ సంస్కృతి అంటే వున్న ఈ ఆసక్తి, (బీటిల్స్‌వి, ముఖ్యంగా గడచినరెండేళ్లలో అప్పుడప్పుడు ప్రభావాన్ని చూపించింది. సితార్ నేర్చుకోవటం ప్రారంభించిన మొట్టమొదటి పాప్‌వాద్యగాడు జార్జి హారిసన్. బీటిల్స్ గ్రూప్. పి. 'రివాల్వర్'లో నూటికి నుపూరు యాభై నిముషములూ వున్న ప్రాచ్యసంగీతం పాక్షరు కనబడ్డాయి. అప్పుడు ఇతరబృందాలు కూడా భారతీయసంగీతాన్ని వేర్వేరు స్థాయిలలో ప్రయోగించుకుంటున్నాయి. యూరప్‌లో అంతటా భారతీయ సంగీతం (బీటిల్స్‌కన్నా ఎక్కువ ప్రభావాన్ని చూపుతుంది, అమెరికా వారికి పెరిగిపోతుందని నేను చెప్పగలను."

అమెరికాలో ఒకపాప్ బృందం "గురు ఫుల్" ("గురూవాస్") అని పేరుకూడా పెట్టుకున్నది.

భారతీయుల ప్రభావం పంతొమ్మిదవ శతాబ్దపు చివరిదాకా ఒకప్రచారం లభ్యమైనదో చెప్పటానికి ఒకప్రచారం లభ్యమైనదో చెప్పటానికి ఒకప్రచారం లభ్యమైనదో చెప్పటానికి

ప్రకరణము—34

ఆయాత్రిక తండములోనివా రందరు అనాడు ఏదో అపూర్వమధురానుభూతి పొందిన వారల వలె స్వప్నస్థితులలో విహరించుచు ప్రయాణము సాగించుచుండిరి.

అన్నిటికంటె సుందరిగా సత్యాశ్చర్యకరమైన కరిణాను మొకటి మోహినిలో కలిగినది. ఇంతకాలముగా నది యొకచంటిలో శివుడున్నాడని దానికే పిచ్చిదానివలె హాటిహాటికి ప్రమొక్కుచుండెడిది. ఇప్పుడా నెఱి పూర్తిగా నయమై పోయినది. దాని కిప్పుడు దేహమంతయు శివమయమగా కనుబడు చున్నది.

మాణిక్యవల్లి కీనూర్పువల్ల కలిగిన యానందమునకు మేరలేదు. ఆబ్రాహ్మణుడు ఏదో శివ మెక్కించి పిచ్చిదానిని చేసినాడే కాని తాలికి తేలేక పోయినాడు. భగవంతుని వలె తనకులవృద్ధుడు ప్రత్యక్షమై దీని మనోవికృతి ఘట్టికి మాన్పగలి నాడు. ఇత డెంతదివ్యాద్భుత పురుషుడో! ఎదుట నున్నప్పుడు తాను ఇతనికి తగినంత భక్తితో ప్రమొక్కియుండ లేదని యిప్పుడనిపించసాగినది. దాని తలపులు ఒకవంక మోహిని మనోవికాశము మాడుచైన్నవందులకు సంతోషముతో నుప్పొంగుచుండ, మరొక వంక నాకు వృద్ధుని వాత్సల్యాను గ్రహముల మీదికి ప్రసరించుచుండెను.

మరనికకు ఆరాత్రి యనుభవమంతయు సుఖస్వప్న దృశ్యముగానే యుండెను. వారు తమకులము వారల మనియే చెప్పిరి. తమ కులమువారా వారు, కేవల కామమోహితులను మోహింప జేయుకులమా వారిది? ఎట్టెట్టే! అనలు వారి కులమేదియో గోత్రమేదియో యూహింప రాకుండెను. వారి యాకారములు కూడ నేదో విచిత్రముగానున్నవి. వారిరూపము లిట్టివని మనస్సులో నిల్పుకొని స్మృతికి తెచ్చుకొనుటకు ఎంత ప్రయత్నించినను ఆకారము లెట్టివో స్ఫురింప లేదు. ఆశ్చర్యమై తల్లిని ప్రశ్నించినది.

"అమ్మా, మనకు ఆతిథ్యమిచ్చిన ఆవృద్ధదంపతుల ఆకారాలు ఎట్లాఉన్నవో గుర్తు ఉన్నదా? వర్ణములేవి? ఎత్తు— ఎంత? లావులెంత? ముఖాలెట్టివి? నూపురెట్టివి? కను నుక్కు తీరు లేవిధమైనవి? పాదాలు చేతులు ఎట్లాఉన్నవి?— ఎంత యత్నించినా నాకు జ్ఞప్తికి రావడములేదే! నీ కెట్లా కనిపించారు.?'

మాణిక్యవల్లి మందనకు మందలింపుతో మొదలు పెట్టినది. "అదేమిటోయ్, నిన్నసాయం కాలం నుండి ఈనాడు తెల్పవారు జాము వరకు అక్కడే ఉండి, వాళ్ళను అంతోసేపుచూస్తివి కదా, గుర్తుకు రాలేదా? అట్లా అడుగుతావేమి, నీకేమైనా మతి పోయినదా ఏమి? నేనెలా తాను ఉండు! ఆవృద్ధుని రంగు— తెల్లని తెలుపు—కాదు. బంగారువర్ణమదియు— కాదే జాగా జ్ఞాపకము వేసుకోనీ, శ్యామల వర్ణము కాదులే!—నీ వట్లాపిచ్చి ప్రశ్నవేసి నామతి కూడా పోగొట్టిన ట్టున్నావే! నలుపా, ఎరుపా, చెబులానుండు జ్ఞాపకము చేసుకొని! ఉండు! —ఆఁ—''ఆలోచించుచు మాణిక్యవల్లి వగైనము వహించినది.

మందనికి నవ్వినది. "అమ్మా, నే నన్నదినిజమమ్మా! —ఏమిటో వాళ్ళిద్దరూకళ్ళకు కన బడినా, వాళ్ల రూప మిటువంటి దని స్మృతికి రాకున్నది. వాళ్ళిద్దరూ ఆంతలోసేపు మాట్లాడినా, వాళ్ల కంటన్వర మెట్లా ఉన్నదో జ్ఞప్తి లేకున్నది. వాళ్ల పేరు లైనా ఏమా అడిగి తెలుసుకున్నావా జమ్మా!"

"నిజమే. అడగబుద్ధి పుట్టలేదు— వాళ్ల పేర్లేమిటే?—మన మోహినికిలెలుసు వేమో!— మోహినీ, వాళ్లపేర్లేమిటో జ్ఞాపక మున్నవిటే?"

వారల ప్రశ్నకు మోహిని ఆశ్చర్య పడెను. "మీకింకా ఎందుకేనే ఎదేహము! ఆయన పేరు శ్రీ కాలహస్తీశ్వరుడు, ఆమెపేరు జ్ఞానప్రసూనాంబ!"

మోహిని మాటలు వారిద్దరికి బోధపడలేదు. వారి పేరులు ఎవరును అడిగినట్లు కాని వారు చెప్పినట్లుగాని లేదు. మరి ఈ మోహినికి ఎట్లు తెలిసినట్లు? ఆ బ్రాహ్మణుడుపెట్టిన దయ్యములపిగొట్టి దీనికా వృద్ధ దంపతులు క్రొత్తదయ్యము పెట్టలేదుగదా!

వారియాలోచనలు గ్రహించుకొని మోహిని సరళ నందుకొనెను. "అక్కా,నీకుకూడా ఇంత మతి మరుపా? పోనీ, అమ్మ పెద్దది గనుక మరుపు సహజమే!— నీవే కాదులే ఆయన ఎదుట శ్రీ కాలహస్తీశ్వర గీతము పాడుచూ నృత్యాభినయాలు చేసినది! వారి మాటలలోని మాన్నిమము గ్రహిస్తే తెలుస్తుంది. మనలను మధ్యపెట్టడానికి ఏవేవో పైపై మాటలు చెప్పినారే. కాని వారి మొదటి మాటనే సాభావము కన్యమని రుజువు చేస్తవి!"

మందనికి: "ఏమిటే, ఆమాటలు?"

మోహిని:"ఏమిటా? అయితే వినండి! 'భక్తులకూ స్వామికి భేదము లేదంటేమరేమో చెప్పలేము కాని, మేమెక్కడ, భువన ప్రభువైన ఆ శ్రీకాలహస్తీశ్వరు డెక్కడనే?'— అని అనలేదుటే! ఆ మొదటివాక్యాలలోనే ఉన్నది వారికీ స్వామికీ అభేదమనే అర్థము!—అతర్వాత మనలను మధ్య పెట్టడానికి ఎన్నెన్ని మాయమాటలల్లి మాట్లాడినారే, అస్యామా, ఆతల్లి కూడానూ! అస్యామి నన్నంత గట్టిగా కౌగిలించుకుంటే, ఆ అమ్మ కింత కోపము వచ్చినదా? ఆమె స్వామికి ప్రథమ భక్తురాలు! 'ఎన్నేళ్లు వచ్చినా నీకు పడుచుతనమల నీగాడ మోహము పోనట్లే. ఉన్న దేమయ్యా' అని అన్నదికాదూ? కొత్త భక్తులనీగాడ స్వామికి వ్యామోహము కదూ! అస్యామి కౌగిలిలో క్షణకాలము ఒదిగే భాగ్యము నాకాయన అనుగ్రహించాడు!— వెనుక గురుదేవులు ధూర్జటి కవీశ్వరులు కలిగించినది ఈ ఆనందకరావేశము, కొండ ఎక్కే మొదటి మెట్టు! నన్నిప్పుడు సర్వాత్మవా శ్రీ కాలహస్తీశ్వరస్వామి ఆవహించాడు!— ఏమీ ఆశ్చర్యపడతారేమి?— పాలెవురుగు జన్మకంటే మనజన్మ హీనమే నదా? మధగడ్డు జన్మకంటే మనజన్మ మత్తమా? విషనాగవు జన్మకంటే మన జన్మ విషపూరితమా?— లోకంలో దైవాలు చాలామంది ఉన్నారు. భక్తులను ఉద్ధరించేవాళ్ళు—కాని శ్రీ కాలహస్తీశ్వరునివలె పిపీలికాది బ్రహ్మపర్యంతమూ ఉద్ధరించే స్వామి వంకోకశుంఠాన్నాడుటే— ఈ దేహాలను పరుల కామోద్రేకాలకు అమ్ముకొన్న మనను మాత్రము కిరాతుణ్ణి కూడా అనుగ్రహించిన స్వామి, అనుగ్రహించడా? మనకు దారిలో ఆస్యామి దర్శనమిచ్చి అనుగ్రహించాడు! ఆయన మాయకుకు లోనయిన నన్నాని స్వానిధ్యనవే చేస్తూ, పాగి పోదాం, పదండి!" ఇట్లని గీత మారంభించి తన గుడ్రపు ఆమగుంలయతో కలిపింది.

"తిన్నని చెప్పుల
తన్నులు తల్లపై
మన్నన పొమ్మగ
గొన్న మహేశా— నీవరి
ఎన్నగ నేలుపు కలదే?—మనుమ నీ
సన్నిధి చేర్పర స్వామీ!

మందనికయు నెత్యమాతయు మౌనము వహించి మోహినిని శిలావిగ్రహమునుండిరి. వారి కిప్పుడు దానియందు మహాభక్తురాలను గౌరవ ముదయించు నగినది.

అప్పటికి చాల సేపటినుండి పురువు దానులో బందూకు తెచ్చుచున్న ఎఱ్ఱదాను ఏదో చిత్రముగా దిక్కులు పరికించును, వారితో మాటాడుటకు ప్రయత్నించుచు, వారి సంభాషణకు అడ్డుపడుట కిష్టములేక గౌరవముతో నవకాశమునకై నిరీక్షించుచుండెను. ఇన్ను డాతడు, అకస్మాత్తుగా తన నిర్ధారణ మాటక్య వల్లికి తెలిసినాడు.

అమ్మా, మనము రాత్రి బసచేసినది సంతోషములేకుండా పాడుపడిన శివాలయమే నమ్మా! ఆ ప్రదేశములో రాత్రులందు నింతమాటలు పాటలు వినవచ్చుచుండునని ఎందరో నెప్పు చుండిరి. రాత్రివేళల అటుపోవుటకు ఎంత ధైర్యశాలులకును సాహసముం డదు. మనము నిదిసినది ఆ బేర్పశివాలయమే! కా పోతే, ఈదారిలో ఈప్రాంతములో ఉండవలసిన ఆ ఆలయ మింకొకటి కానరాలేదే! ఎంతో పరీక్షగా చూస్తూ వచ్చాను!"

"ఏమో, ఏమైనా కావచ్చు!" అ మాణిక్యవల్లి ప్రత్యుత్తరి మిచ్చినది.

ప్రకరణము 35

కవి ధూర్జటిని రాయలవారు వాయువేగి హనుమంతయ్య ద్వారా పిలిపించినవాడ సిరిలాత ధూర్జటిలో నెలకొని బయలుదేరిన కారణముగుండి ధూర్జటి యువదేశమునకే మనసు చేరు సాగెను. కవి ధూర్జటి యుపదేశము దివ్యముగా నున్నది. ఒక్క అక్షరము మార్పులో స్వామి స్వరూపమంతయు మారిపోగలదు. స్వామికున్నులో తా సరుద్రస్వరూపము గండరించినవని ధూర్జటి చెప్పినమాట సత్యమే. కాని రుద్రస్వరూపము ప్రేలి దుచున్నట్లున్న ఆకన్నులలో హాస్యలేశ కాదు, తాను ప్రదర్శించినది! ఉమార్తిలోని ప్రతిరేఖ యాంతను ప్రత్యంగమందును ప్రతిన్న శాణవు దెబ్బలోను తనా రుద్రస్వరూపమే భావించి గండరించియుండెను. ఆరుద్ర స్వరూపమును భద్రస్వరూపముగా ఎలచుటెట్లు? ధూర్జటి కోపించునని ప్రశ్న, కాని అన్నధూర్జటి మనస్సు ఎంతమృదువైనది! పైకి రుద్రస్వరూపము, హృదయములో భద్రమూర్తి! స్వామి భాహ్యస్వరూపమును రుద్రమూర్తిగా నుండనిచ్చి, నిజస్వరూపమును భద్రముగా చేయుటపాటు పెమైనా మున్నదా?— ఈనిమిషముగా సిరిలాతలాను గండరించినఉగ్రనృసింహమూర్తి సన్నిధానమున గూర్చుండియు, మూర్తికి ప్రదక్షిణము చేయుచును రూపములోని ప్రతిచిహ్నభాగమును సాక్షాత్కారముగా పరీక్షించుచు ప్రదేశము గింటలు జాములు గడుపుచుండెను. ఎంతఆలోచించినను తనకాపాయము స్ఫురింపకుండుటచే నాతనికి ఆవేశన యెక్కువయ్యెను. ఆతడు మన్మాదము ఆవేశించునంతగా సిరలు ఉద్విగ్నుడగుచుండెను. ఒక యుర్ధరాత్రివేళ ధూర్జటిని దర్శించి తారిమారునుని ప్రార్థించు నిచ్చలో నాతడు వారి యింటికి ఉద్విగ్నుడై వెళ్లెను. వెళ్లిచూడగా ఇల్లు ఆలుబాలాకులు బిగించబడి యుండెను. ఇంటికావ్యారు కాపురముగ్గ చిహ్నాలు కనబడలేదు. ఇరుగు పొరుగు వారిని విచారింతమన్నవంతరు గాడనిద్రలో నుండిరి. మరునాటి యుదయమున నాలవు సిరల సక్కడికి వెళ్లి విచారింపగా చూచాయగా రాయుల వారికి ఆగ్రహము కలిగి ధూర్జటిని సకుటుంబముగా కట్టుపుట్టములతో నగరము నుండి వెడల నడిపివినియు, అగ్రహరంబిడియు రాయులవారి దోషాన్నాట పడిపోయిండిన దనియు, ఇప్పుడిప్పుడే కొంచెము మాట ఎచ్చుగల్గుచున్నదనియు నతనికి తెలుపవచ్చినది. సిరిలాత నిర్ఘాంతపోయెను.

కాని అంతలో కొకచిత్ర సుభవము సంప్రాప్తమైనది. సిరిలాతకు ధూర్జటి కుటుంబమునకు వచ్చిన ఆపదకంటెను, రాయులవారికి తటస్థించిన అస్వస్థతకంటెను, ఆతని నిన్నుడు బాధించుచున్నది ఒక్కటే వ్యథ, తానుగుండరించిన ఉగ్రనృసింహమూర్తి రూపములో భద్రత్వము సంప్రాప్తించునుటెట్లు? అదకు ఉపాయము చేపగలవారెవరు? చిన్నాడేని మహాపాతకియు సంపాదినది. అయ్యో! సిరిలాత యిట్లు అంతర్వ్యథ పడుచుండగా రాయులవారు చాలభాగము స్వస్థులైనారనా వార్త యాలనికి తెలియవచ్చినది. ఆయనపాకుము ఉపదేశించగల సమర్థుడు ప్రపంచ యాలనుదే. వారి దర్శనముచేయవలెనని యాతడు యోచించుచుండగనే, అకస్మాత్తుగా ఉగ్రనృసింహ రూపమును తన్నునాని రమ్మని రాయులవారు పంపినారని విన్నాడు [illegible]

సిరిలాతచేతు నేతనను [illegible]

కుండ వి షేధించి తెంతోసాచ్చాదించి యుండెను. అనిలంకను దానిని పూర్తిచేయులేదు. ఉమార్తి స్వరూపమునే విపరీతముగా మార్చుచేయుటకాతడు తీవ్రవేదనలో మండనపడు చుండెను. మూర్తి క్రీణింపక మాత్రపట కలదినిష్టములేదు. కాని వచ్చినది తమ శిల్పిగ్రేణి పతి. ఆతడు తెచ్చినది రాయలమహారాజుల యాజ్ఞ! కాదనుటయెట్లు? వినయముతో సిరిలాత యిట్లనెను.

"మూర్తిని గండరించుట పూర్తికాలేదు, ఇంకా! తమబోటి పెద్దలకు అసంపూర్ణ మూర్తిని చూపుటకు జంకుచున్నాను!"

"సిరిలాతా! నందేహింపకు! శిల్పుల కష్టసుఖాలు నేను మాత్రము ఎరిగినవాణ్ణిగన కనా?"

"విట్ఠప్పస్వామీ, మీరు పెద్దలు, అనుభవజ్ఞులు. లోపాలుచేసిన సమర్థించుకోగలరు, సర్దుకోగలరు— నేనో, యువకుణ్ణి!—"

విట్ఠప్ప ముఖము చిరునవ్వు తాండవించుట నిమనించి సిరిలాత పాగిరినాడు.

"— అవును నేను యువకుణ్ణే, ఈలోపలే [illegible] నేను నూరు సిరిగా యువకుణ్ణే! దీని ఎలువలా నాకేతోచుండా ఉన్నది. రెండవ యూహన [illegible]"

"సిరిలాతా మానవజీవితంలో రెండు యవ్వనాలు ఉంటవని శాస్త్రములగాని అనుభవంగాని చెప్పడము ఎరగినే— నీవింత ఉద్విగ్నుడవై నావేమి?"

విట్ఠప్ప ఆమాట ఎంతో వాత్సల్యముతోనినిండిన సిరిలాతకు మనస్సు చప్పిచెప్పవలె వనిపించినది.

"విట్ఠప్పస్వామీ! నేను బాల్యకృష్ణ విగ్రహానికి ఆలయ నిర్మాణము చేసినప్పుడు మీ రంతా సమ్మతితో అన్నంలో అనుగ్రహించారు. అప్పుడు ఈ హృదయము నిండు యవ్వనములోనున్నా మనస్సు బాల్యస్థితిలోనే ఉన్నది. అప్పుడు మాతాతగారి భావాలా ఇదర్యలా ఆయన యందు నాకున్న ప్రేమవల్లనేమి, భక్తివల్లనేమి, నాలోప్రతిధ్వనించి ప్రతిబింబించినవి. దాని నిర్మాణంతో నాశిల్పకౌశల మినిదాణ్ణి జనానందాన్నిచ్చినవి. మరల రాయులవారి వి యోగోన్ముఖులవల్ల నేనీ, రాయులవారి పోత్సాహపనివల్లనేమి, నాలో పూర్వజన్మసంస్కారాలు ప్రబుద్ధమై ప్రకోపించడం వల్లనేమి, పిల్లాణ్ణాల్లకు ఈ ఉగ్రనృసింహ మూర్తిని జీవితలోనుండి గండరించవలెననే ఉత్సాహం నాలో అణువణువునా నిండింపచేసినది. ఇది నా రెండవ యవ్వనము, నా నిజమైన యవ్వనము!—"

సిరిలాత మా డుచుండగా నాతనిముఖమంతయు మనోహరమైన దీప్తిజనక వెలుగుచున్నట్లు కనిపించగా, విట్ఠప్ప ముగ్ధుడై చూచుచు మౌనముగా నుండి ఉత్కంఠతో నాలకించి నిగెను. ఉత్సాహోత్కరముతో సిరిలాత చెప్పుచుండెను.

"మాతాతగారి అనుభవాన్నిబట్టి, మనోహరమైన ఈమానవదేహంకు దివ్యత్వ మాలోచిస్తూ గండరించడమే శిల్పసరహావది, అని నా రంతా ఉండేవారు. నాస్వంత ఆలోచనలు లేని నామొదటి యవ్వనములో మాతాతగారి ఆదర్శమే ప్రమాణబుద్ధితో [illegible] వారు గండరించిన ఉభయశిల్ప విగ్రహము చూస్తూ మురిసి పోయేవాణ్ణి. దాని నన్నిధాన మునలో ఉండడమే మహాభాగ్యమనుకొని ఇక్కడనే నాకు నివాసస్థానమిండని రాయలవారి నర్థించి అనుమతి పొందినాను—"

విట్ఠప్ప: "నిష్కల్మష కృతజ్ఞుడవే! ఆవిగ్రహము అద్వితీయ సౌందర్యము కలది!"

సిరిలాత: "నిజమే, నేను నిత్యసహవాసిని నాడగానాడగా ప్రతిరు యము లోనూ ప్రతిమలువులోనూ, రేఖలోనూ, ప్రతిఅణువునా, మాతండ్రి సుందరాకారమే నాకు భాసించినది. అదిబాలకృష్ణస్వామి దివ్యరూపముగా కాక, అందులో మాతండ్రిమానవ కాకనే మాతాతగారి ప్రేమవల్ల ఆవిగ్రహంలో ప్రత్యక్షము కానినది. మాతండ్రి వితికేళ్ల వయస్సులో ఆకాలమరణంపొంది మాతాతగారికి దీనపుత్రమరణశోకము ఆపాదించినాడు. తన బిడ్డలనే రాత్రింబగలు ఆయనప్పుడిస్తూ వియోగానికి కన్నీరు కారుస్తూ, ఒక్కొక్క రూపుదేలా అవిగ్రహములో ఆవిర్భవించగానే తృప్తితో నవ్వుకుంటూ "మానాయన, తండ్రీ!" అని [illegible] ఆవిగ్రహము గండరించేవారు!— విట్ఠప్పయ్యగారూ, అది మానాన్న మూర్తే!, నేను కృతకృత్యుడను!" అనెను.

వారిద్దరికి భావావేశములు తగ్గినతర్వాత విట్ఠప్పతాను వచ్చిన కార్యమును ప్రస్తావించవలని, "సరే, మంచిదికాని, నీఉగ్రనృసింహమూర్తిని నాకు చూపించవా,ఎలా? రాయలవారే నన్నుమీవాని రమ్మని పంపినారు!" అనెను.

సిరిలాత యీ మాటలు విని విస్మయచేసినవాడువలె దోషి ముడ్డాటించుటకు సిగ్గులో బాధపడుచున్నవానివలె విట్ఠప్పతో: "అయ్యా, ఎ ట్లనిపోతే! అటులో పెద్ద దోషము వచ్చినది! పెద్దలకు ఎ ట్లా చూపేను!"

విట్ఠప్ప ఆతనియందు బుజ్జగించుచు, "సరే నా, సిరిలాతా, ఏమిటో ఆలోచనము నేనుకూడ వినగూడదా?" అని అడిగెను.

"అయ్యా, నేనీమూర్తిని రుద్రమూర్తిగా గండరించాను. భద్రమూర్తిగా గండరించవలసినదని కవి ధూర్జటులవారు సూచించారు. వారే ఉపదేశము నాకున్నారు ఎక్కడనే— — ఆతప్పు సరిదిద్దడము నాచేతకాకున్నది— ఎన్నివారాలనుండో ఆప్రయత్నంలో నిద్రాహారాలు సరిగాలేకుండా మథనపడుచున్నాను. ఉపాయము స్ఫురింపడములేదు!"

[illegible] కవి రాజాగ్రహమునకు గురిఅయ్యె నని యాతతెలుగును. రాయలదేవులవారు అకవిని చివరిసారి పిలిపించినపుడు ఆయనతో అప్పుడే సిరిలాత ఉగ్రనృసింహమూర్తి నిగూర్చి సంప్రదించుచుండెననియు, రాయలవారికి రాసిన అవిషయు ఏగాఢార్థకవితో నాలోచించుచుండుట తమకు సమ్మతముగా లేదనియు స్వయముగా నిట్ఠప్పకు చెప్పియుండిరి. అందువల్ల రాయలవారి యెడ భయమొకటైనను, సిరిలాతమీద ఇప్పుడతిశయించిన వాత్సల్యమొకటంకను, విట్ఠప్పకు కలతపెట్టుచుండగా నాతడు, "సిరిలాతా, నీవలేనాకూ రెండవయవ్వన మిప్పుడావిర్భవించినది కతా!—నేను కూడా నీవాని ఉపాయ మాలోచిస్తాను, చూడాయువడ!" అని సిరిలాతను ప్రోత్సహించెను. ఇంకుతోడనే, తడబడుచున్న యడుగులతో నలనిని తెరలోనికి సిరిలాత ఠీకొనిపోవు రయంచుకి ని యొక ప్రక్కగా నిలుచుండెను.

ఆఉగ్రనృసింహమూర్తి గాంభీర్యాత్మకారమును, స్థూలోన్నత రూపమును, అంధ్రవ్యక్త మవుచున్న దివ్య తేజస్సును తిలకించి నంతనే విట్ఠప్ప ముగ్ధుడై పులకించెను. ఆనిమ్మట నాతడు తన శిల్పదృష్టితో సూక్ష్మాతిసూక్ష్మముగా నమూర్తిని శ్రద్ధతో, కొంతదోషాన్వేషణతోగూడ, పరిశీలనచేసెను. మాటిమాటి యూవృద్ధుడుడిస్తున్నదై ఈమాటు సిరిలాతను కౌగిలించుకొనక వినీతుడ్ ప్రాంజలుడ్నై ఆతనికి నమస్కరించుచు విట్ఠప్పను: "సిరిలాతా, నీవు నిజముగా కారణజన్ముడవే! నీవిందులో వైకుంఠములోనుండి నృసింహరూపమునే ఆవరించజేసినావు! స్వామిది స్పష్టముగా రుద్రమూర్తియే! భద్రరూపమునూహించుటేమి నెట్టి యాలోచన!—అధూర్జటిది ఏనిక్క పంథా అని ఎరుగవా?— సిరిలాత నీవు ధన్యుడవు!"

సిరిలాత ఆమాటలకడ్డమువచ్చి "అయ్యా, మాఅన్న ధూర్జటి శివావతారమేనుమా! ఆయన బాహ్యస్వరూపమే రుద్రప్రకృతి కలది. ఆయనహృదయమంతా భద్రస్వరూపము, అమృతమయమైనది. అందుకే వారునాకు చివరిసారి దర్శనమిచ్చినప్పుడు నృసింహాలాస్యిను వదిశ త్తులో నుండి మంత్రోద్ధారమునవదిశెంచి రుద్రశబ్దస్థానములో భద్రశబ్దమున్నదని ఉపదేశించినారు. రుద్రధ్యానములో గండరించిన దీనికిభద్రరూపమూహించుటు ఏ ట్లనిని మథనపడుచున్నాను, విట్ఠయ్య విట్ల! పెద్దవాడివి నాకు నమస్కరింపకు, నాకు ఆయుఃక్షీణము దానికి అనుగ్రహించు!" అని వేడుకొనెను.

విట్ఠయ్యకు మనస్సులో ఎంతోవిచారము కలిగినది. "సిరిలాతా, రాయలదేవులు నృసింహమూర్తిలో వారి ఏత్తదేవుల రూపమువచ్చునట్లు చూడుమని విన్నువేడికొనినారట నిజా!"

"అవును, అట్లుచేసినచో నన్ను స్థపతిశ్రేణికి అగ్రణిని చేయుదుమని కూడ అంటెట్టినారు!—"

"అ ?"

"అవును, నాకిష్టములేక ఆలోచింతునని సెలవు తీసికొంటిని. విట్ఠప్పయ్య నీనెచ్చెలు! ఈస్వయము రి లో మ నమాకారము చూపించడము దేశద్రోహముకాదా? రాయల ప్రభువులవారు యాగ్రహము నాపేరోకములోనే, ఈజన్మకే అవతరించిగలవాణ్ణి!— కాని, స్థపతివై, శిల్పివై, దేశద్రోహము చేసినచో— అంటంలో నృసింహము రిక్తి చేయుట. ద్రోహము చేసినచో?—"

విట్ఠప్పనుముఖ తి పూర్వకాదరముతో తలవంకించుచు నవెను. "నాయనా,సిరిలాతా నీవనుచే ది అంతా సత్యమే. ప్రభువేవరో నావయస్సు పండింది. ఎన్నో విషయాలలో ప్రభువువారి ఆజ్ఞలకు బద్ధుడనే, నాకిష్టములేని ఎన్నో నా స్థితత్వములో చేసినాను, నేనుకుడ ననే భావముతో!— నావంటి వారు సేనుకులు లుకారు, ప్రభువులు లు! నీవోట్లుకే అది చెల్లుబాటవుతుంది. నీకి కము ట రహస్యంగా చెబుతున్నాను. మనస్సులో పెట్టుకో!— — రాయలదేవులు ఇందులో నరసానాయకుల స్ఫూర్తి ఉన్నదోలేదో మా చి వచ్చుటకే నన్ను పంపినారు. లేదని చెప్పకతప్పుగదా! వారికి ఉగ్రమూర్తకము తప్పదు. ఏదోవిధముగావారి ఆగ్రహమునుతప్పించడానికి యత్నిస్తాను. ఈస్వామి దివ్యమూర్తిని నాకు ఎచ్చిన వాక్కులతో గొప్పగా పొగిడి వారికి ఆగ్రహము తగ్గించి అనుగ్రహము కలిగించడానికి ప్రయత్నిస్తాను, ఈ నృసింహము రి సాక్షిగా! నా ప్రయత్నము విఫలమయితే మరోకవిధంగా భావించకునుమ !— ఒకటిమా త్రము నాకు వాగ్దానము చేయు! భద్రమూర్తినిగా మలచడానికి ప్రయత్నిస్తే, ప్రయత్నించుగాని. రాయలదేవులవారిపట్ల ధూర్జటి పేరుమాత్రము ఎత్తకు!— వాగ్దానము చేయు!"

సిరిలాత ప్రయత్నించుదునని వాగ్దానమొనర్చెను.

ఇట్లనిచెప్పి విట్ఠప్ప మాటప్రకారము రాయలమహాదేవుల దర్శనము తీసుకొని మాటలతో ఉగ్రనృసింహమూర్తిలో నవసానాయకుల పోకలులేకున్నను, ఆదివ్యాద్భుత విగ్రహమును పరపరివిధముల సగ్గించెను. రాయలవారికి చిందుట కొంచెము కోపమును, తర్వాత కొంత ఆశాభంగముతో కూడిన చింతయు కలిగెను. ఐనను ఆయన నవ్వుతయ చక్రవర్తి యగుటచే తుదకు సిరిలాతపై అనుగ్రహశీలయనే కలిగి ఆసీదుంకాలమే సిరిలాతను తీసికొనిరమ్మని విట్ఠప్పనే యాదేశించెను.

సిరిలాత రాగానే రాయలవారు పొదయపూర్వకముగా నాదరించి ఉచిత నమర్చి విట్ఠప్పతోపాటు గౌరవించి సంభావించిరి.

"సిరిలాతా, శిల్పశేటి కగణి మనవిట్ఠప్ప నీవు గుండరించిన నృసింహమూర్తిని బహుధా ప్రస్తుతించినాడు, మాకానందమైనది. స్వామిమూర్తిని దివ్యలోకమునుండి నీయనాహ్వానించరనే, నిజముగానే అవతరింపజేశావని శ్లాఘించినాడు. మాకానందమైనది— దానికి సంస్కారము చేయించి ప్రతిష్ఠచేయుదుము. నీకెప్పుడు సమ్మతమో ఆలోచించి చెప్పు! నీకోరిక మన్నిస్తాము!"

ఆమాటలతో సిరిలాత ముగ్ధుడై కృతజ్ఞతాభావముతో సునఃప్రణామము లాచరించి యిట్లు పేలుకొనెను. "ప్రభూ, తమతోపనని చేసెదను. నాకింకను ఉమూర్తిలో కొని మార్పులు చేయవలెనని యున్నది. అది పూర్తికావించిన తర్వాత తమ దర్శనమునకు వచ్చి విన్నవింతును! అంతవరకు వ్యవధి అనుగ్రహింపుడు!"

"అట్లేకాని, ఆమార్పులెట్టివో మీమనలెనికి నవచ్చునా? విట్ఠప్ప పూర్తిచేసిన దన్నాడే!"

"ఒకవిధముగా పూర్తియనట్లే! కాని ఇంకోకవిధముగా తీర్చవలసినది మిగిలియే యున్నది!"

రాయలవారు విట్ఠప్పవంకను సిరిలాత వంకను దృష్టి పర్యాయముగా సారించుచు విట్లనిరి: "ఉమగనిపోయునకేదో మేము నినవచ్చునా?— కాకశిల్పరహస్యమా, మేమెరుగరానిదా"

సిరిలాత నెమ్మదిగ, "గర్భగుడ్లంగు తను రెరుగరాని శిల్పరహస్యమున్నదా?" అనెను.

"అయితే వివరించు. మేముకూడా కొంచెము ఆలోచిస్తాము!"

"ప్రభూ, నృసింహమూర్తిని రుద్రరూపంగా భావించి గండరించాను. స్వామి హీరణ్యకశిపునికి రుద్రరూపుడే. కాని ప్రహ్లాదునికి భక్తులకు భద్రస్వరూపుడుగదా! అస్వరూపమునకు అనుగుణ మింగళ స్వరూపమే భావ్యముకదా! రుద్రత్వమును భద్రత్వముగా మార్చునిశి నని నమ్మకముపుట్టుచున్నాను!"

"మాకు గురుదేవులుపదేశించిన నృసింహమంత్రతాత్పర్యములో రుద్రశబ్దముగ్నదేకాని భద్రశబ్దములేదే? రుద్రశబ్దములో మాత్రము తారకతత్వములేదా? — ఈతత్వము నీకెవరు చెప్పినారు?"

"సైత్యమనాడు, ప్రభూ!"

"సైత్యమేకే! ఎవరు చూపించారు?—" గట్టిగా రాయలవారు ప్రశ్నించిరి.

విట్ఠప్ప తలవంచుకొనెను. సిరిలాత విట్ఠప్పకిచ్చిన వాగ్దానమునుకలిగిని ధూర్జటి నామధేయమును పలుకకుండుటకు ప్రయత్నించెను. కాని నిజము దాగలేదు. అప్రయత్నముగా నామము వచ్చివేసినది. కంపించుచున్నస్వరములో తడబడుచు, "కవి— ధూర్జటులవారు!"

అంతే! రాయలవారు గెలుకుచున్న ముఖము ఆకస్మాత్తరిపోయినది. "విట్ఠప్పా! ఎధూర్జటి పేరు మనస్సున్నదాకములో ఎవరును ఉచ్చరింపరాదని చేసిన కట్టడి నీకైనా వారుంచా?— వాడు కవి! వేదాంతియుడు! కాబట్టి వాడు! దొంగిలుతుడు! దుర్మార్గాంధుడు!— వాడా?— ఈరని ముఖము నెమికి మాడ్డగుండమని చెప్పి తీసికొనా పో! ఎ వెంటనే!"

తలవంచుకొని విట్ఠప్ప సిరిలాత చేయిపట్టుకొని వెళ్ళిపోయెను. దానిపోయినపిమ్మట విట్ఠప్ప సిరిలాతతో, "అయ్యా,నాయనా, సిరిలాతా!— ఎంతపొరపాటు చేసినావోయా!

విన్నుపాగిడి దేవరవారి సన్నిధికిపోవుటో నీ ఆదా కంటలరినిదే చేసినా!—నాయనా, నీకొ ధూర్జటి కుటుంబానికి పట్టినదే [illegible] అని భయపడుచున్నాను. జాగ్రత్తవడు నాయనా, నామాటవిను! నారేయిదాటలేకపోయినది!" అని ఉపదేశించి సిరిలాతను ఇంటివద్ద దిగవిడచి వెళ్లెను.

విట్ఠప్ప ఉపదేశము గ్రహించుకొని సిరిలాత విలువయున్న కొంచెము ధనము తన టంకములు, సర్రాలు మొదలగు వనిమిట్లు మూటకట్టుకుని భార్యకుమారులను వెంటబెట్టుకొని తల్లివారు జామునే ప్రయాణమైనాడు. పెళ్ళనాడు నృసింహమూర్తికి నమస్కరించి నెలవు తీసుకొనుటకు పోగా స్వామి నిగ్రహమునుచుట్టూ తాను పెట్టిన తెరవన్నియు రాజ భటులు తీసివేసి తుక్కుడ లాపుండుట కానవచ్చెను.

శ్రీ బాలాంజనేయ ప్రశ్న
12 నెలలకు జాతకము రు.2/- ప్రశ్నలు 3 రు. 2/- పూర్తిపేర జాతకములు పిడుము తులసీనవాజ్ఞ, వాడుకగా వ్యక్తిగతీయము, 10వ లైను, అరుండల్‌పేట, గుంటూరు-2.

జ్యోతిష్యము
ముఖ్యము సంతతి తెలుసుకొనుటకు జాతకము పనికి. 3 రూపాయలు మాత్రమే.
సి. యస్. శేఖర్,
61, R. T. C., Hydorabad-20.

హోమియోపతి
తెలుగులోకూడ హోమియోపతి వైద్యము పై పోస్టల్ ట్యూషన్‌ను ఇవ్వగలము. వైద్యంచేయుటకును, ఎభుత్వమువారి 'B' రిజిస్ట్రేషన్‌ను సంపాదింప సంసిద్ధులగుటకును యిది మిక్కిలి ఉపయోగమైనది. వివరములకొరకు తెలుగు ప్రాస్పెక్టస్‌కొఱకు ఈ దిగువ యడ్రసుకు వ్రాయండి.
ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీస్
6, స్ట్రీటర్కర్పవీధి, మద్రాసు-1.

సూరేదుకాయలు మొటిమలు
NEKO
THE ORIGINAL Germicidal Soap
PARKE, DAVIS
నికోనమ్ము మీ చర్మమును మొటిమలు, సూరేదుకాయలు రాకుండ రక్షణ కలిగిస్తుంది. నికో నమ్ము తుడ్డు కొని స్నానమాడితే అది కడిన అక్షరము శక్తుంగాచేస్తుంది.
నికో
క్రిమినంహారక సబ్బు
పార్క్-డేవిస్ ఉత్పత్తి
NAS b5156

ప్రధానమంత్రి కరువు సహాయక నిధిక



ఇంజనీరింగ్‌లో నిపుణులైన ఇజ్రాయిల్ మహిళలుకట్టిన వంతెన.

ఇజ్రాయిల్ స్త్రీల పురోగతి

మానవానీకం యొక్క తొలిగాథతో సంబంధంవున్న ఈప్రాచీన భూమిలో సంఘంలో మార్పులను, అభివృద్ధిని ఎంతతొందరగా ప్రవేశపెడుతున్నారో చూస్తే ఆనందంతో కూడిన ఆశ్చర్యాన్ని పొందుతారు. ఇంతజరుగుతూ వుండగా ఇజ్రాయిల్ స్త్రీలు ఎలాస్వాతంత్ర్యాన్నిసంపాదించుకున్నారో, ఎటువంటి విప్లవాన్ని తెచ్చి పెట్టారో ఆలోచించే తీరికవరికీ వుండకపోవచ్చును.

మధ్య ప్రాచ్యదేశాలలో స్త్రీలకు చాలాకాలం వరకు ఎటువంటి హక్కులులేవు. ఈనాడు ఇజ్రాయిల్ మహిళలు వున్నతస్థానాలను అలంకరిస్తున్నారు. చాలామంది న్యాయమూర్తులుగా, పురపాలకసంఘాధికారులుగా పని చేస్తున్నారు. ప్రొఫెసర్లుగా, గ్రాఫిక్‌పోలీసులుగా పారాచ్యూట్ సైనికులను దించారు. తమ సైన్యాలకు కావలసిన సామాన్ని సంపాదించటానికి ఆక్రమిత ప్రాంతంలో యూదులమధ్య ఆత్మరక్షణ, పరాభిప్రాయాలను ఏర్పాటు చేయటానికి (టిటన్ తీసుకున్నది. ఈ 32 మందిలో ముగ్గురు స్త్రీలు. వారిలో ఇద్దరు హాన్నాడిసెస్, హవిల రెయిల్‌లు వారి స్వదేశాలైన హంగేరి యుగోస్లావియాల్లో జర్మన్ రహస్య పోలీసులకు (గెస్టాపో)దొరకిపోయారు. శత్రువులు వారిని హింసించి చివరకు వురితీశారు.

వైద్యులుగా, రైతులుగా, ఇంజనీర్లుగా వారు పనిచేస్తున్నారు. కాని వీరిలో ఎన్నరూకూడా తాము ప్రబ్రమ్మండమైన పదవులను నిర్వహిస్తున్నట్టు గొప్పలు చెప్పుకోరు.

యూదులకు సుదీర్ఘమైన చరిత్ర వున్నది. అందులో యూదుస్త్రీలు ఆదినుండి ముఖ్యమైన భూమికను నిర్వహిస్తువచ్చారు. యూదులుఇజ్రాయిల్‌కు తిరిగి రావటానికి ముందు రెండుచేలసంవత్సరాలపాటు తలా ఒకచోటికి చెల్లాచెదురై పోయారు. ఆసమయంలోయూదులు ఎన్నోకష్టాలను అనుభవించారు. ఎన్నో ఆపదలకు లోనయ్యారు. మాతగా, సతిగా, సహోదరిగా యూదు మహిళలు యూదు జాతి పురుషులకు అండగా నిలబడ్డారు. యూదుల భవితవ్యంలో వారికి చెక్కుచెదరనివిశ్వాసం వున్నది. వారి సహాయం, వారి విశ్వాసం యుగయుగాలుగా యూదు పురుషులకుచేయూతను యిస్తూనాపి, త్రోవచూపటానికి సాయపడ్డాయి.

ఐరోపాలో సుఖంగా జీవితాన్ని గడుపుతున్న యూదు మహిళలు తమ సుఖాలను విడిచిపెట్టారు. ఇళ్ళలో గడిపే ఏకాంతవాసానికి స్వస్తిచెప్పారు. వారు స్వాతంత్ర్య సమరంలో శూరులైన పాత్రను నిర్వహించారు. ఇదిఎరిగి యూరోపియన్ సంవత్సరాలు దాటింది. స్వాతంత్ర్య సమరాన్ని ప్రారంభించినవారు ఇజ్రాయిల్‌కు స్వాతంత్ర్యాన్ని తెచ్చిపెట్టి, దానిని ఒకదేశంగా ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఒకబృహత్కార్యాన్ని నిర్వహించారు. వారు ఇజ్రాయిల్‌కు వచ్చి అక్కడ స్థిరనివాసం ప్రారంభించారు.

1882లోనే ఇజ్రాయిల్‌లో స్థిరపడటానికి రష్యన్ విశ్వవిద్యాలయాలనుండి వచ్చిన అరవై మందిలో ముగ్గురుయువతులువున్నారు. యూదులను తిరిగి మాతృభూమికి రప్పించాలనే దీక్షతోవారు పాలస్తీనాలో కష్టపడి పనిచేశారు. ఈపనివారికి కొత్త. అందుతో కష్టం చాలా వున్నది. ఆయినావారు అకుంఠితదీక్షతో కృషిసేసి యూదులు తిరిగి స్వదేశానికి వచ్చి రైతులుగా జీవించటానికి ప్రోత్సాహం యిచ్చారు. ఆటుపిమ్మట తూర్పు యూరోపియన్ రాజ్యాలలో వుంటూవచ్చిన సంస్కృతి, విద్య వున్న కుటుంబాలనుండి స్త్రీలు తమతో పాటు అప్పటి పాలస్తీనాకు నానాటికి అధిక సంఖ్యలో తరలివస్తుండేవారు. వారు ఇజ్రాయిల్‌లోని మొట్టమొదటి యూదు వ్యవసాయిక గ్రామాలను స్థాపించారు. యూదులనుస్వదేశానికి రప్పించటానికి వారు ఎంతో శ్రమించారు. ఇజ్రాయిల్ రప్పించటానికి వారు ఇజ్రాయిల్ లోనికొల్పబడిన సామాజిక వ్యవసాయ కేంద్రాలలో మొట్టమొదటిది'డెగానియా'. దీనినిస్థాపించిన డజనుమంది యువజనులలో ఇద్దరు స్త్రీలు. 1901లో దీనిని ఏర్పాటు చేశారు. ప్రారంభదశలో ఎదుర్కోవలసిన కష్టాలను వారు పురుషులతోపాటుపంచుకున్నారు. తాము కష్టపడి సంపాదించుకున్న భూములను పొరుగువున్న శత్రువులకు జేయుకుండా రక్షించుకోవటంలో స్త్రీలు తమ వంతు పాత్రను నిర్వహించారు. యూదుల చరిత్రలో వారు స్త్రీలకు ఒక అద్వితీయమైన స్థానాన్ని కల్పించి పెట్టారు.

వారి అనుయాయులు ఈపోరాటాన్ని కొనసాగించారు. అంతవరకు ఒక్క పురుషులు మాత్రమే చేస్తూ వచ్చినటువంటి పనులను మహిళలు నిర్వహించారు. యూదు మహిళలు వ్యవసాయం, పరిశ్రమలు, సైన్యం, తదితర శాఖలలో పనిచేయటం ప్రారంభించారు. శాంతులకు వారుతమ శక్తిసామర్థ్యాలను పని యోగించటానికి పిలుగా, ఎదిరికివారే ఇంటి పనులు చూసుకునే అవసరం లేకుండా ఈనమిష్టికేంద్రాలలో మొట్టమొదటినుండి తగు ఏర్పాటులువుంటూ వచ్చాయి. కార్మికోద్యమాన్ని పైకితీసుకురావటంలో స్త్రీలు ముఖ్యమైన భూమికను నిర్వహించారు. ఈనాడు ఇజ్రాయిల్‌లో కార్మికసమస్య'హిస్టాడ్రట్'లోస్త్రీలకు పురుషులతోపాటు సరిసమానమైన సభ్యత్వాన్ని పొందేవూర్తిహక్కులు వున్నాయి. సభ్యుల భార్యర్యలలో ఉద్యోగాలు చేయకుండా, స్వంతశ్రమలలోనే పనిచేసుకునే వారికి కూడా సభ్యత్వ హోదా లభిస్తుంది.

యుద్ధం చేయవలసిన అవసరం వచ్చినప్పుడుపురుషులతో సరిసమానంగా సిలువగలమని ఇజ్రాయిల్ స్త్రీలు నిరూపించుకున్నారు.ఇజ్రాయిల్‌కు స్వాతంత్ర్యం రాకముందు యూదులు పాలస్తీనాలో ఆత్మరక్షణశాఖగా కావాలని ఏర్పాటు చేసుకున్నారు. అందులో స్త్రీలు పురుషులతో కలసి శిక్షణపొందారు. ద్వితీయ ప్రపంచయుద్ధం మండుచున్నప్పుడు సుమారు మూడువేలమంది మిత్రరాజ్యాల సైన్యాలతోచేరి సర్వులు, నంటవాళ్ళు, స్త్రీపురుషులు, పిల్లలు, వెనకనుక్కు లుగా ముఖ్యపాత్ర దేశాలలో పని చేశారు.

ఎలోయిత్స్ వారు ఎయిరం ధైర్యసాహసాలను చూపించటంలో అత్యుత్సాహంతో పున్నారు. ఒకసారి శత్రువులు ఎలోపాతో శత్రువులు వెనకనుక్కున్న 32 మందిపాలస్తీనా లోకి వురికారు. ఇజ్రాయిల్ స్వాతంత్ర్య సమరంలో వారు ప్రాణాలు ఎదిలిపెట్టారు. రెజాస్పిపునర్నిర్మించబడ్డ కాలంలో స్త్రీలకు పురుషులతో సరిసమానమైన సభ్యత్వముండేటటు ఈనియమాలు చూశారు. ఈనాడు ప్రపంచంలో స్త్రీలు నిర్భయంగా సైనిక శిక్షణపొందుతున్న దేశం ఏదైనావుంటే అది ఇజ్రాయిల్ ఒక్కటే. అవివాహితస్త్రీలలో వయస్సు 18 సంవత్సరాల మొదలు కుని26 సంవత్సరాలవరకు వున్నవారు రెండేళ్ళపాటు సైన్యంలో పని చేయాలి. వివాహితస్త్రీలలో పిల్లలులేనివారిని, వయస్సు34 సంవత్సరాల వరకు వున్నవారిని రిజర్వు దళాలలో వుంచుతారు.

1948లో మొట్టమొదటి ఇజ్రాయిల్ పార్లమెంట్ ప్రారంభింపబడినప్పుడు ప్రధాని డేవిడ్ బెన్—గ్రూయిన్ఇజ్రాయిల్ పౌరులుగా, ఉద్యోగులుగా, హక్కులను అనుభవించటానికి, విధులను నిర్వర్తించటానికి, స్త్రీలు, యూదులు, క్రైస్తవులు, ముస్లిమ్‌లకు పూర్తి అర్హతలు వున్నట్టు ప్రకటించారు. అతర్వాత గడచిన పదహారు సంవత్సరాలలో స్త్రీలుఈఆదర్శాన్ని నిలబెట్టుకున్నారు. అధ్యక్షహీనులైన ఇతరులకు వుత్తేజాన్ని కలిగించారు. ప్రపంచంలో మొట్టమొదట వోటు చేసిన ఆరబ్ మహిళలు ఇజ్రాయిల్ స్త్రీలు.

ఇజ్రాయిల్ తొలి నెస్సెట్ (పార్లమెంటు)కు పదకొండుమంది స్త్రీలు ఎన్నికైనారు. తదుపరి ఎన్నికలలోకూడా స్త్రీలు ఇదేసంఖ్యలో ఎన్నికలవుతూ వస్తున్నారు. ప్రపంచంలోని పార్లమెంటులలో స్త్రీ సభ్యుల శాతం ఎక్కువగావున్న దేశాలలో ఇజ్రాయిల్ మూడవది. వారిసంఖ్య తక్కువేకాని స్త్రీ పార్లమెంటు సభ్యులు ఎంతో ప్రభావాన్ని చూపిస్తున్నారు. వారి మాటకు ఎంతో విలువ వున్నది. ఇజ్రాయిల్ విదేశాంగమంత్రిగా శ్రీమతి గోల్డా మెయిర్ పనిచేశారు. కమ్యూనిస్టు దేశాలలో మినహా ఇంకెక్కడా కూడా విదేశాంగమంత్రిగా స్త్రీ పనిచేయలేదు. ఈ పదవిలో ఆమె అంతర్జాతీయరంగం ఎంతో కల్లోలంగావున్న సమయంలో ఎంతో ధైర్య సాహసాలను, మంచి దక్షతను రాజనీతిని చూపించింది.

మీగతా స్త్రీ రాజకీయవేత్తలలో శ్రీమతి జెబా ఇరెల్‌సన్ వున్నారు. ఆమె అనేక సంవత్సరాలపాటు నెస్సెట్ ఉపసభాపతిగా పని చేశారు. శ్రీమతి షోషాన్న పెర్లట్స్ విద్యా సంఘం అధ్యక్షురాలు. కుమారి లేదల్ జబారి బ్రెట్ అనేక అంతర్జాతీయ సమావేశాలలో ఇజ్రాయిల్‌కు ప్రాతినిధ్యం వహించారు. శ్రీమతి యెహూదిత్‌ఏమ్‌హెూనా హిస్టాడ్రట్ రాజకీయ విభాగానికి అధిపతి.

ఇజ్రాయిల్ మొట్టమొదటి ఇద్దరు అధ్యక్షుల భార్యలు చేసిన సేవను గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. వారు దేశంయొక్క భవితవ్యాన్ని తీర్చిదిద్దటానికి ఎంతో కృషి చేశారు. మొదటి అధ్యక్షుని భార్య శ్రీమతి సిరాకైజమాన్ ఇజ్రాయిల్‌లో రెడ్‌క్రాసుకు సమానమైన సంస్థకు పెద్ద. శ్రీమతి రాహెల్ బెన్‌జ్వీ దేశంలోని అతి ముఖ్యమైన వ్యావసాయిక పాఠశాలల్లో ఒకదానిని స్థాపించారు.

కుమారి హెన్రియెట్టా జోల్డ్ నిర్వహించిన పాత్రకుకూడా విస్మరించలేం. అమెరికన్ మిస్సెస్ (అమెరికాలోని స్త్రీల యూదు సంస్థ)కు ఆమె స్థాపించింది. ఆమె ఎంతో ప్రతిభావంతంగా దానిని నడిపించింది. ఇజ్రాయిల్ స్వతంత్రదేశంగా ఆవిర్భవించేలో తనకు నివిసిన రోజును ఆమె కనులారా చూడలేక పోయింది. ఆమె 1945 లో మరణించింది. అంతవరకు ఈ ఉద్యాన్ని సాధించేనిమిత్తం పాతిక సంవత్సరాలు నిర్విరామ కృషిసిట్టింది. ప్రపంచ యూదు సంస్థ అలాకు పాలస్తీనా రాష్ట్రవర్గంలో సభ్యురాలిగా ఆమె పని చేసింది. చివరకు ఆమె యూదు యువతీ యువకులను స్వదేశానికి రప్పించటానికి కృషి చేసిన 'యూత్ ఆలియా' నిర్వాహకురాలిగా పని చేసింది. స్త్రీలు ముఖ్యమైన ప్రభుత్వోద్యోగాలలో పని చేయటానికి ఆమె మార్గం చూపించింది. ఈనాడు ప్రభుత్వోద్యోగాలలో ప్రతిశాఖలో స్త్రీలు ఉన్నతోద్యోగాలలో పని చేస్తున్నారు. ప్రధాని కార్యాలయంలో, ఇదివరలో ఇజ్రాయిల్ ప్రతినిధివర్గం సభ్యురాలుగా నమితి సమావేశాలకు హాజరైన ఒక స్త్రీ ఈనాడు ఇజ్రాయిల్‌లో పని చేస్తున్న విదేశ నిపుణులమధ్య సహకారాన్ని, సంబంధాలను నెలకొల్పేకార్యాన్ని చూస్తున్నది. నలుగురు స్త్రీలు ఇజ్రాయిల్ సైన్యంలో కల్నల్ హోదాను సంపాదించుకున్నారు. అమెరికాలోని ఇజ్రాయిల్ రాయబారి భార్య శ్రీమతి జీనా హారమ్ 1964 లో యునిసెఫ్ కార్య నిర్వాహకమండలి అధ్యక్షురాలిగా ఎన్నికైనారు.

సరిగ్గా చెల్ అవివ్ అవతల యార్కన్ నదిపై కట్టబడిన కొత్త వంతెనను ఒకస్త్రీ నిర్మించింది. దానికి రూపకల్పన ఆమే కావించింది. వినియోగ వస్తువుల నాణ్యత సరిగా వున్నదో, లేదో చూసే ప్రమాణాలసంస్థ ప్రధాన రసాయనిక శాస్త్రవేత్త ఒక స్త్రీ. ఆవిధంగానే ప్రభుత్వ పరిశోధనామండలి ప్రచురిస్తున్న ప్రమరణలకు ఒక స్త్రీ సంపాదకురాలిగావున్నది. ప్రముఖ శాస్త్రవేత్తలు, వైద్యులు, రచయితలు, సంగీత విద్వాంసులు, కళాకారులలో స్త్రీలు అనేకమంది వుంటున్నారు.

ప్రజాజీవితంలో ముఖ్యమైనపాత్రను నిర్వహిస్తున్న ఇజ్రాయిల్ స్త్రీలు ఇంటిని, పిల్లలను నిర్లక్ష్యం చేయటంలేదు. వారు తమ పిల్లల చదువు విషయంలో ఎంతో శ్రద్ధ వహిస్తుంటారు. వంట, తదితర వైన ఇంటిపనులను వారే చూసుకుంటారు.

స్త్రీల చురుకుగా పనిచేస్తున్న మరొక క్షేత్రం వున్నది. అది స్వచ్ఛంద సహాయం, సంక్షేమ సంస్థలకు సంబంధించినక్షేత్రం. స్వాతంత్ర్యం లభించిన తర్వాత పదహారు సంవత్సరాలు గడిచాయి. ఈ పదహారేళ్ళలో సుమారు నూరు దేశాలనుండి కొత్త కాందిశీకులు అలలు అలలుగా ఇజ్రాయిల్‌కు వచ్చి చేరుకున్నారు. వీరిలో ఆరబ్ రాజ్యాలనుండి వచ్చినవారు అయిదు లక్షల మంది వున్నారు. వీరు తమతోపాటు అటి అలవాట్లు,సంప్రదాయాలు, భాషలు, వృత్తులు, సమస్యలను తెచ్చారు.

వారికి పునరావాసం కల్పించి ఇజ్రాయిల్ స్వరూపంలో చేర్చుకోవాల్సివున్నది. వారు సరికొత్త జీవితాన్ని ప్రారంభించాల్సివున్నది. వారు బహుశా తమకు పరిచయంలేని కొత్తపనిని చేయాల్సివుంటుంది. ఉమ్మడి భాషహీబ్రూను మాట్లాడటం వారు నేర్చుకోవాల్సివుంటుంది. వీరిలో ఏబువురు నిరక్షరాస్యులు. వీరి జీవన ప్రమాణాలు తక్కువగా వున్నాయి. కొత్త వారితో స్త్రీలు ఇంటిపనులు, పిల్లలను పెంచటంలో సుశిక్షితులుకారు.

కొత్తవారు, పాతవారిమధ్య సామాజికమైన, సాంస్కృతికమైన వ్యత్యాసాలుఉన్నాయి వీరిపిల్లలు నీటిని తొలగించగలరు. వారికి 14 సంవత్సరాల వయస్సువరకునిర్బంధ ఉచిత విద్య లభిస్తుంది. అయితే వయోజనులకుకూడా విద్య గిరటానికి చురుకైన ఉద్యమం నడుస్తున్నది. కొత్తగా వచ్చిన స్వాస్థితులకు చదువు నేర్పటానికి, వృత్తులు నేర్పటానికి ప్రభుత్వం, స్వచ్ఛంధసంస్థల పట్టణాలలో, గ్రామాలలో కోర్సులను నిర్వహిస్తున్నాయి. కొత్తగా వచ్చిన స్త్రీలకు పాతవారు మెల్లిగా తమ జీవిత విధానంలో ప్రవేశపెడుతున్నారు. ఇందులో వారు ఎంతో పట్టుదలతో పని చేస్తున్నారు. విజయాన్ని సాధిస్తున్నారు. పొరుగులా వారు నిర్వర్తించాల్సిన విధులేవో, బాధ్యతలేవో వారికి శిక్షణయిస్తున్నారు. సామాజిక, సాంస్కృతిక క్లబ్‌లను ఏర్పాటు చేశారు. వంట నందే ఆధునిక పద్ధతులు, డబ్బాల్లోపెట్టే ఆహారాన్ని తయారు చేసే పద్ధతులను కొత్తగా వచ్చిన స్త్రీలకు నేర్పుతున్నారు. వారికి కుట్టుపని ఇల్లు చక్కదిద్దుకోవటం నేర్పుతున్నారు.

ఈ సామాజిక, సాంస్కృతిక విప్లవాన్ని తీసుకురావటం తేలికకాదు. పరిష్కరించాల్సిన సమస్యలు అనేకం వున్నాయి. నెగేవా ఇసుకల్లోనుండి పుట్టనిస్తున్న ఒక అభ్యుదయ నగరంలో ఇంకా పూర్తిగా తయారుకాని ఏరిలో ప్రక్క ప్రక్క. ఇళ్ళల్లో మధ్య యూరోపునుండి వచ్చిన నవ నాగరికురాలు, ఉత్తర ఆఫ్రికానుండి వచ్చిన చదువుకోని స్త్రీ వుంటారు. వారు ఒకరితో ఒకరు మాట్లాడుకోవటానికికాని సహాయం చేసుకోవటానికికాని ఏం ఉండదు. కాని భవిష్యత్తులో విశ్వాసం ఉభయులకూవున్నది. తమ పిల్లలు ఇజ్రాయిలీలుగా పెరుగుతారనే విషయం ఇద్దరికీ తెలుసు.

ఇజ్రాయిల్ దక్షిణప్రాంతంలోవున్న యాస్ కెంన్‌లో నేను ఒక కొత్త ఆస్పత్రిని సందర్శించినప్పుడు మొరాకోనుండి వచ్చిన ఒక యూదు స్త్రీ 18 వ సంతానాన్ని ప్రసవించింది. ప్రాచ్య దేశాలనుండి వచ్చిన తండ్రులు సంతానం ఎక్కువగావుంటే సంతోషిస్తారు. కొత్తవారిలో ఒక్కొక్కరికి డజనుకు తక్కువమంది పిల్లలులేరు.

ఆ తల్లికి బహుశా చదవటం, వ్రాయటం రాకపోయి వుండవచ్చును. ఆడపిల్లలకుహక్కులు లేని కుటుంబంలో ఆమె జన్మించి వుండవచ్చును. ఆమె పూర్వావార పరాయణురాలు కావచ్చును. ఇజ్రాయిల్‌లో వస్తున్నమార్పులు ఆమెకు విస్మయాన్ని, ఆందోళనను కలిగించవచ్చును. కాని తన కుమార్తె విషయం వేరేగా వుంటుందని ఆమెకు తెలుసు.

ఆమె కుమార్తెకు పద్నాలు సంవత్సరాల వయస్సువచ్చేదాకా నిర్బంధంగా వుచితవిద్య గురుకులముంటుంది. 18 సంవత్సరాల వయస్సు వచ్చినప్పుడు ఆమె రెండేళ్ళపాటు సైన్యంలో పనిచేస్తుంది. ఆమె హిలబూను మాత్రమే మాట్లాడుతుంది. వివిధ వృత్తులలోవున్న స్త్రీలతో సరిసమానంగా ఆమె వారితో కలిసి తిరుగుతుంది. ఆమెకు స్కాలర్‌షిప్ రావచ్చును. విశ్వ విద్యాలయ డిగ్రీని సంపాదించుకోవచ్చును. ఆతర్వాత ఆమె ఫ్యాషన్‌మోడల్‌గా కాని, ఒక్కగా లేక ప్రభుత్వంలో వున్నతోద్యోగిగాకాని పని చేయవచ్చును. ఆమె పెద్దలు ఎంపికనాడిని కాకుండా తాను ప్రేమించిన వాడిని పెళ్ళి చేసుకుంటుంది. ఆమె ఇజ్రాయిల్‌లో సర్వ హక్కులను అనుభవించే పరిపూర్ణ స్త్రీగా ఉంటుంది.

పరోక్షగీత జ్ఞానమంటే?

నాకు పరోక్షగీత జ్ఞానంవుందని, ఇతరుల మనసులలోవున్న భావాలను నేను గ్రహించి చెప్పగల నని చాలమంది అనుకునేది నిజమేనా? కొన్నిపరిస్థితులలో నేను ఇతరులమనస్సులలోని భావాలను గ్రహించగల్గుతున్న మాట నిజమే.

అది నేను ఏవా చేయగల్గుతున్నానో నాకే తెలియదు. అయితే, నాలోవున్న యీ శక్తి సామర్థ్యాలు అర్థరాత్రనగాని, మానవతీతమైనవనిగాని నేను చెప్పుకోడంలేదు. నేను చేసే వాటిలో ఇతరులు చేయ జాలనివి ఏమీలేవు. నాకున్న ప్రత్యేక ప్రయోగ్యతలలో ఒకటి శరీరానికి కీయ్యబారే స్థితిని సాధించడం. భారతీయ యోగులు ప్రాణికరాలంటుంటే దానిని సాధించడంలో ఆరితేరారు. ఆశక్తి నాకు బాల్యం నుంచీకూడ వుంది.

ఆస్థితిలో శరీరానికి ఏవిధమైన చలనం వుండదు. ఆవయవాలు, కండరాలు బిగుసుకుపోతాయి. నేను ఆస్థితిలో వున్నప్పుడు నాతల ఒకకుర్చీమీద, కాళ్ళుమడుములు మరొకకుర్చీమీద ఆన్చి, ఆ రెండుకుర్చీలకు మధ్య ఎంతెలేగా వుండగలను. అప్పుడు ఎంతబరువైన మనిషిఅయినా నాపై నామీద ఎక్కి కూర్చోవచ్చు. నాశరీరం ఎంతమాత్రం వంగదు. అతడు ఎంతసేపు కావాలంటే అంతసేపు నామీద కూర్చోవచ్చు. మామూలు స్థితిలో నేను ఆ మనిషిని మోయలేను. ఆపరిస్థితిలో నాకు బరువేమీ తెలియదు. నానాడి, ఉచ్ఛ్వాసనిశ్వాసాలు, హృదయస్పందనకూడ దాదాపు స్పర్శకు అందవు.

సరాసరిమనిషితనగల వారికి ఆకస్మికంగా తీవ్రమైన ఉద్రేకం కలిగినప్పుడో, మూర్ఛ వచ్చినప్పుడో, సమోహన ప్రభావం క్రింద వున్నప్పుడో ఈ స్థితి ఏర్పడుతుంది. చలనవాడు లకు సంబంధంలేకుండా వెనుకకు పైపైకి తేరు పడిపోవడమూ అంగానే ఈ శరీర స్థంభన స్థితి ఏర్పడుతుందని ప్రఖ్యాత రష్యన్ శరీర శాస్త్రజ్ఞుడైన ఇవాన్‌పెట్రోవ్ అన్నాడు. ఇతర ప్రభావాల సహాయం ఏమీ లేకుండా ఎప్పుడు కావాలంటే అప్పుడు నేనాస్థితిని పొందగలను. అయితే దానికొంతవ్యవధి కావాలి. కొన్ని గింటల సేపు నామనసుశక్తిసంతపీ కూడగట్టుకోవాలి.

నిజంగా ఇతరుల మనస్సులలోవున్న భావాలను గ్రహించగలశక్తిగలవారికీ, అలాచేయగల మని కనుటనాటకమా దేవారికి సమస్య లేదనుంది. ఇప్పటి వివాదించుచున్నవి ఏ ఎవరేమంటే కొంతమందిలో కనబడే ఆశక్తిసామర్థ్యాలను గురించి తగినంతపరిశోధన జరగడంలేదు. దీనికి రెండు కారణాలున్నాయి. మొదటిది నిజమైన పరోక్షగీత జ్ఞానులకంటే కపట పరోక్షగీత జ్ఞానులే ఎక్కువగా వుండటం. భావ ప్రేషణ(టెలిపతి)ని గురించి తెలుసుకోవాలని ప్రయత్నించిన కొద్దిమంది శాస్త్రజ్ఞులకూ మోసగాళ్ళనెక్కువగా తటస్థపడటం మీరాలంగా వారిదృష్టివట్టి దనే నిర్ణయానికి వచ్చారు. రెండవది ఈ పరోక్షగీత జ్ఞానులలోవున్న ఒకలోపం.నిజంగా భావప్రేషణశక్తిగల కొందరు దాన్ని అతిశయోక్తిగా ప్రదర్శించడం, మోసానికి పూనుకోడం. మరికొందరు తమకున్నదానికే గీతజ్ఞానాన్నిఇతరులకు తెలియనీయకుండా కప్పిపుచ్చుకోడం. కొందరు తమకు శక్తివున్నదనే విషయాన్నే గుర్తించకపోడం.

నిజంగా పరోక్షగీతజ్ఞానం కలిగి ఆ శక్తిని తెలివిగలవారు ఇతరులను మోసగించడానికి వినియోగించిన వారిలో చక్కని ఉదాహరణ 18వ శతబ్దానికి చెందిన కౌంట్ ఫెలిక్స్ కాగ్లియాస్ట్రో. అతనికి నిజంగా దైవ్యం రాయుపోయి నా,తశక్తినిజమో గించిన నాకగొప్పసైద్యుడనని, రసవాదినని, భవిష్యత్తులో ఏమిజరుగుతుందో చెప్పగలనని చాలమందిని మోసం చేశాడు. అంతేగాక తాను అమరుడనని, తన ఎదుస్సులప్పటికే దాదాపు వెయ్యి సంవత్సరాలుందని చెప్పుకునేవాడు. అతడు ఎంత మోసగాడైనా అతనిలో కొంతపరోక్షగీతజ్ఞానం వుండడంలో సందేహంలేదు.

ఆలోచనలను లేక భావాలను ఒకమనిషి మెదడునుంచి మరొకమనిషిమెదడుకు పనిలేకుండా ఒకరకమైన విద్యుత్తి అయస్కాంత తరంగాలద్వారా అది జరగవలసి వుంటుందని, ఈభావప్రేషణభోసే వారిమధ్యకలాంటి విద్యుత్ అయస్కాంత తరంగాలేవి సమస్తున్నట్టు కనుకొనబడలేదు. గనుక, భావప్రేషణ మంత పట్టిపని ఆచార్య కీతాయ్‌గొరోడ్స్కి "ఆటలెన్నయా నెత్తో"పత్రికలోఒకవ్యాసం రాశాడు. నికోలటీప్ దానిపేరిది "ఐరిడి—పిల"అనే పత్రికలో, తనకు భావప్రేషణశక్తి వున్నదని, కావాలంటేచార్య కీతాయ్‌రోడ్స్కి ఎదిక్కుకువచ్చి తాను ప్రదర్శిస్తానని సవాలు చేశాడు. దానిపై ఇరువురూ కలుసుకోడం తటస్థపడింది.

నికోలటీప్ ఇచ్చిన ప్రదర్శన ఆశాస్త్రజ్ఞుడికి విస్మయం కలిగించింది. సిజాయిత్రికుడైనందువల్ల ఆచార్యకీతాయ్‌రోడ్స్కి తన పాపాటు అభిప్రాయమని అంగీకరించాడు. ఆతరువాత భావప్రేషణను సమర్థిస్తూ సిద్ధాంత వ్యాసాలు రాయడంమొదలు పెట్టాడు.

అయితే దీనిపై కొత్తసిద్ధాంతాన్ని రూపొందించడం కోసం పరిశోధన జరపడం ఎలా? అనేవే సమస్య.

ఒకమనిషి ఆలోచిస్తున్నప్పుడు అతనిమెదడు నుండి వెలువడే విద్యుత్ తరంగాలను "ఎలెక్ట్రో—ఎన్‌సిఫలో—గ్రామ్" యంత్రం సమోదుచేయగలదు. ప్రతిఒక్కతరంగంలోనూ అత్యంత సూక్ష్మమైన వోల్టేజిగల విద్యుచ్ఛక్తి వుంటుంది. దాని మోతంగా ఒకవిద్యుత్ అయస్కాంతమండలం ఏర్పడుతుంది. భావప్రసారానికి అయస్కాంత మండలమే ప్రాతిపదిక. ఈ భావాతరంగ సంకేతాలను స్వీకరించే అవతలమనిషి మెదడువద్ద, వాటిని సమోదు చేసే యంత్ర అత్యంత సున్నిత సాధనాన్ని మనవుడింకా రూపొందించలేదు.

మెదడుప్రసరించేసే యీ భావతరంగాలలోని విద్యుచ్ఛక్తిని కొంతదూరంలో వున్న మనసంకేతసాధనాలు ఎందుకని సమోదుచేయలేకపోతున్నాయి? కొన్నియందు, లేక కొన్నివేల మైళ్ళదూరంలోవున్న మరొకమనిషి మెదడు ఆతరంగాలను ఎలా స్వీకరించగల్గుతోంది? మానవులు జాతీంద్రియాలను గురించి జరిపే పరిశోధనలలో యీప్రశ్నలకు సమాధానం లభించవచ్చు. చోరులేరు పరోక్షగీత జ్ఞానులు, ఏపరిస్థితులలో యీ భావతరంగాలను చక్కగా స్వీకరించగల్గుతున్నారో పోల్చి చూడటంలో దా ఆప్రశ్నలకు కొంత సమాధానం దొరకవచ్చు.

ఆంధ్రప్రదేశ్
అన్ని ముఖ్య
ప్రాజెక్టులలోను
అధికంగా
వాడబడుతున్న
కె.సి.పి KCP బాండు
పోర్ట్‌లాండు సిమెంటు
దుర్గా బాండు
పోర్ట్‌లాండు సిమెంటు
నాణ్యతకు, మన్నికకు,
గట్టితనానికి ప్రసిద్ధి
గాంచినవి. ఇప్పుడు
అందరికీ సులభంగా
దొరుకుచున్నవి



తయారు చేయువారు:
ది కె. సి. పి. లిమిటెడ్
[రామకృష్ణ సిమెంట్సు]
మాచెర్ల
ది ఆంధ్ర సిమెంటు కంపెనీ లిమిటెడ్
విజయవాడ

జనం ప్రాణరక్షణకోసం పశుచర ప్రాణుల సంహారం

ఆఫ్రికాలోని ఒక పారుకుమూలలో వన్య మృగసంరక్షణకోసం ప్రత్యేకించిన ఒక అరణ్యాంలోని 12 వేల ఏనుగులను, 3000 మంది ప్రజల ప్రాణాలు కాపాడడంకోసం చంపివేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వన్య మృగాలను చంపివేయడానికి ఇంతపెద్దఎత్తున ఆలోచించడం ఇదే తొలిసారి.

ఈవిపరీతమైన సంహారకాండ జరుగనున్న అరణ్యం జాంబియా దేశంలోని నూరుమూల ప్రాంతమైన లాంగ్వాసదీరోయలోని వన్యమృగ సంరక్షణకు ప్రత్యేకించిన అరణ్యం. దీనివిస్తీర్ణం 3,200చదురపు మైళ్లు. ఇది ఆఫ్రికాలోని వన్యమృగరక్షణ కేంద్రాలలో పెద్దది. రకరకాల వన్యమృగాలు పురుటుంటాయి. ఈఅరణ్యం ఇంతవరకు మానవమాత్రులుచుతాకోలేదు, ప్రవేశించేట్టదీరాదు.

ఇక్కడ ఏనుగులు తండోపతండాలుగాతిరుగుతుంటాయి. కారెనుబోతులు, చారలగుర్రాలు (జీబ్రాలు), కణుజులు, జింకలు మందలు మందలుగా కనిపిస్తాయి. అయితే, ఈమృగాల సంఖ్య మితిమీరడంవల్ల అవి అక్కడ మనుగడ సాగిస్తున్నాయి. ఇతర అరణ్యాలకు పారిపోయి బయటికి కదిలితే, పేటగాళ్ళు పట్టుకుపోయే వాళ్ళు ఎక్కడ దాపురిస్తారో అని వని రక్షితారణ్యంలోనే చెల్లలేకపోతున్నాయి.

ప్రతిరాత్రి సందలకొలది ఏనుగులు తిండికోసం లాంగ్వాసదీ దాటిపస్తాయి. సదిదాటి వస్తే, ప్రాణాపాయమని, ఏమేటగాడైనా నంపివేయవచ్చునని వాటికితెలుసు. కాని, గత్యంతరం లేదు. రక్షితారణ్యంలో తగినంత మేత దొరుకుటం లేదు. లంబువల్ల ఏమైనా కానీ అని, దిరుదాటి వస్తాయి. మేతకోసం. కాని, తెలతెలవారుతూండగా, ఏమేటగాడు వచ్చి తుపాకి పేలుస్తూవున్న భయానకవాతావరణాలతో ఏనుగులు నుంచలుమంచలుగా తమ రక్షితారణ్యానికి తొందరతొందరగా పరిగెత్తుతుండడం డైనిం దిన సుందరదృశ్యం.

జాంబియాలోని ఒక పనిరుప్పిలో ఒక ఏనుగుపుండగల స్థానంలేవుంది. కాని, వాస్తవ పరిస్థితి ఏమిటంటే ఈఅక్కడిఅడవి అదుపులోనే ఒకవందరువు స్థిలకు సమసిపోవుగలు, తక్కిన అడవిమృగాలు అసంఖ్యాకంగా వుండడమూచు.

ఈవన్యమృగరక్షణ కేంద్రాలున్న అడవులలో ఏనుగులు తగినమేతలేకపోవడంవల్ల నూరేండ్ల పాటు పెరిగి పెద్దవయిన పెద్దపెద్దమానుల పట్టలను లాగి తింటాయి. దానివల్ల, ఈచెట్లు ఎండిపోతున్నాయి. చిన్నచెట్లుకొమ్మలు విరిచి తినడంవల్ల, అవి ఎదగనేఎదగవు